సత్యం, సమర్థత, విశ్వసనీయత
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
Telangana
హైదరాబాద్
గురువారం 07 ఆగస్టు 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.
సంపుటి: 16 | సంచిక: 220
పేజీలు: 08 | వెల: రూ.2:00
WWW.SAKSHYAM.COM



## ఓటర్ల లిస్టుపై వివరణ ఇవ్వండి
### ఈసీకి సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ, ఆగస్టు6(సాక్ష్యం): బిహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ జరిపిన ఎన్నికల కమిషన్ ఈనెల 1న ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసింది. 65 లక్షల మందిని ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి తొలగించినట్లు ప్రకటించింది. దీనిపై సుప్రీంకోర్టు బుధవారంనాడు ఈసీకి ఆదేశాలు జారీ చేసింది. తొలగించిన 65 లక్షల ఓటర్ల వివరాలను ఆగస్టు 9వ తేదీలోగా మిగతా 2 లో..



## కాంగ్రెస్ ఢిల్లీ ధర్నా అట్టర్ ఫ్లాప్
### రాహుల్, ఖర్గేలు డుమ్మా కొట్టడమే నిదర్శనం
### మాజీమంత్రి హరీష్‌రావు విమర్శలు

హైదరాబాద్,ఆగస్ట్6(సాక్ష్యం): బీసీలకు 42శాతం కోటా పేరిట సీఎం రేవంత్ రెడ్డి అండ్ బ్యాచ్ ఢిల్లీ వెళ్లిన చేసిన డ్రామా అట్టర్ ఫ్లాప్ అయ్యిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. ఢిల్లీ వేదికగా నిర్వహించిన దొంగ దీక్షకు.. కూతవేటు దూరంలో ఉండి రాహుల్ గాంధీ రాలేదని.. మాకు బీసీల మిగతా 2 లో..

# మాపై మీ పెత్తనమా!?

## తెలంగాణపై గుజరాతీల పెత్తనం ఏంది?

- బీసీ రిజర్వేషన్లపై మీకెందుకు కక్ష
- 42శాతం రిజర్వేషన్లు ఇస్తారా.. గద్దె దింపాలా?
- మోడీపై నేరుగా విమర్శలు గుప్పించిన రేవంత్
- జంతర్‌మంతర్ ధర్నాలో ఉద్వేగ పూరిత ప్రసంగం
- బీజేపీ, బీఆర్ఎస్ తీరును తూర్పారాపట్టిన సీఎం
- పార్లమెంట్‌లో బీసీ బిల్లుపై చర్చ జరగాలి
- మోడీని గద్దె దించితేనే బీసీ బిల్లు సాధ్యం
- ఢిల్లీలో మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి



న్యూఢిల్లీ,ఆగస్ట్6(సాక్ష్యం): బీసీ రిజర్వేషన్ల బిల్లులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపకపోతే.. ప్రధాని మోడీని గద్దెదించి, రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుని బీసీ రిజర్వేషన్లు సాధించుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రధాని మోడీ మెడలు వంచేందుకే ఢిల్లీలో మహాధర్నా చేపట్టామని.. కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లులకు ఆమోదం తెలకపపోతే ప్రధాని మోడీని గద్దె దింపుతామని హెచ్చరించారు. బీజేపీ మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ చెప్పినా మోడీ ప్రధాని పదవి వదులుకోవడం లేదని.. 75 ఏళ్ల నిబంధన ఆయనకి వర్తించదా అని ప్రశ్నించారు. మోడీ గద్దె దిగినా.. దిగకపోయినా.. 2029లో మేమే ఆయనను గద్దె దింపి.. రాహల్ గాంధీని ప్రధానిని చేసుకుంటామని..ఇదే మా శపథమని ఘాటు వ్యాఖ్యలు చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని 150 సీట్లకే పరిమితం చేస్తామని సవాల్ విసిరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను మిగతా 2 లో..

## జాతీయ ప్రయోజనాల విషయంలో రాజీపడేది లేదు

- మా ప్రజల బాగోగులే మాకు ముఖ్యం
- విదేశాంగశాఖ ప్రతినిధి స్పష్టీకరణ
- ట్రంప్ అదనపు సంకాలపై మండిపడ్డ భారత్

న్యూఢిల్లీ,ఆగస్ట్ 6(సాక్ష్యం): భారత్ ఉత్పత్తులపై అదనపు సుంకాలు విధిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయాన్ని భారత్ తీవ్రంగా ఖండించింది. దీన్ని దురదృష్టకరమైన చర్యగా పేర్కొంది.అదనపు సుంకాల విధింపును అన్యాయం, అసమంజసమైనవిగా భారత విదేశాంగశాఖ తన ప్రకటనలో పేర్కొంది. జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. రష్యా నుంచి భారత్ మిగతా 3 లో..

## భారత్‌పై మరోమారు ట్రంప్ బాంబు

- అదనంగా మరో 25శాతం సుంకాల విధింపు
- ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై అధ్యక్షుడి సంతకం



వాషింగ్టన్,ఆగస్ట్ 6(సాక్ష్యం): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో బాంబు పేల్చారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు జరుపుతున్న భారత్‌పై మరో 25 శాతం సుంకం విధిస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే భారత్‌పై 25 శాతం ప్రతీకార సుంకం విధించారు. దీంతో భారత్ నుంచి దిగుమతయ్యే ఉత్పత్తులపై 50 శాతం సుంకం వర్తించనుంది. ఈ మేరకు బుధవారం ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ట్రంప్ సంతకం చేశారు. రష్యా చమురు కొనుగోళ్ల విషయంలో అక్కసు వెళ్లగక్కుతున్న ట్రంప్.. 24 గంటల్లో భారత్‌పై భారీ టారిఫ్ వేస్తానని మంగళవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా అన్నంత పనీ చేశారు. రష్యా నుంచి ప్రత్యక్షంగా, పరోక్షంగా చమురు కొనుగోళ్ల మిగతా 3 లో..




## కర్తవ్యభవన్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ

ఢిల్లీ, ఆగస్టు 6(సాక్ష్యం): దేశ రాజధాని ఢిల్లీలో ఉమ్మడి కేంద్ర సచివాలయ ప్రాజెక్టు కింద మొత్తం 10 కార్యాలయ భవనాల నిర్మాణాన్ని 22 నెలల్లో పూర్తిచేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. మిగతా 2 లో..

## ప్రధాని మోడీ చైనా పర్యటన
### ఆగస్టు 31నుంచి రెండ్రోజుల పర్యటన

న్యూఢిల్లీ,ఆగస్ట్6(సాక్ష్యం): ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చైనా పర్యటన ఖరారైంది. ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకూ.. రెండు రోజుల పాటూ చైనాలో ప్రధాని పర్యటించనున్నారు. అక్కడ టియాంజిన్‌లో జరగనున్న షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. ఇక చైనా పర్యటన అనంతరం ప్రధాని మోదీ జపాన్ పర్యటనకు వెళ్లనున్నారు. 2019 గాల్వాన్ ఘటన తర్వాత ప్రధాని మోదీ చైనా పర్యటకు వెళ్తుండటం ఇదే తొలిసారి. మరోవైపు భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అదనపు సుంకాల వేళ మోదీ చైనా పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది.

## పార్టీ ఆదేశాల మేరకు పనిచేశా

- ఫామ్‌హౌజ్‌లో వందకోట్లకు అమ్ముడుపోలే
- ప్రజలను మరచి విన్యాసాలు చేస్తున్న పార్టీలు
- మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సంచలన వ్యాఖ్యలు



నాగర్ కర్నూలు,ఆగస్ట్ 6(సాక్ష్యం): గతంలో బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఏం ఆదేశిస్తే అదే తాను చేశానని బీఆర్ఎస్‌ను వీడిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు.. ఆ పార్టీపై సంచలన వ్యాఖలు చేశారు. పేదరిక నిర్మూలన.. ప్రజల పక్షమే తన పంతమని పేర్కొన్నారు. తనకు.. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల అది నాయకత్వం నుంచి పిలుపు వచ్చిందన్నారు. కానీ తన వాయిస్ ప్రజల పక్షాన బతికి ఉండాలంటే.. స్వేచ్ఛ ఉన్న పార్టీ మిగతా 3 లో..

## సంధ్యథియేటర్ తొక్కిసలాట ఘటన
### తెలంగాణ సీఎస్‌కు ఎన్‌హెచ్‌ఆర్‌సీ నోటీసు

హైదరాబాద్,ఆగస్ట్6(సాక్ష్యం): అల్లు అర్జున్ పుష్ప-2' సినిమా విడుదల సందర్భంగా హీరో అల్లు అర్జున్ అతిథిగా వచ్చారు. దీంతో తమ అభిమాన హీరోను చూస్తేందుకు వేల సంఖ్యలో ఫ్యాన్స్ మిగతా 3 లో..

## ఉత్తరాది రాష్ట్రాలను ముంచెత్తుతున్న వరదలు

- చిక్కుకుపోయిన యాత్రికులు
- వరదల్లో 28మంది కేరళ పర్యాటకుల గల్లంతు
- ధరాలీలో కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్

ఢిల్లీ, ఆగస్టు 6(సాక్ష్యం): హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలను ఆకస్మిక వరదలు చుట్టుముడుతున్నాయి. ఉత్తరకాశీ జిల్లాలో జలవిలయం బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. తాజాగా హిమాచల్ ప్రదేశ్‌లో మెరుపు వరదలు బీభత్సం సృష్టించాయి. హిమాచల్ రాష్ట్ర వ్యాప్తంగా గతకొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. టాంగ్లింగ్ ప్రాంతంలో కురిసిన వర్షం కారణంగా కిన్నెర్ కైలాష్ యాత్ర మార్గంలో ఆకస్మిక వరదలు సంభవించాయి. ఈ వరదల్లో వందలాది మంది యాత్రికులు పర్వత మార్గంలో మిగతా 2 లో..





# సంపాదకీయం

## ట్రంప్ విపరీత ధోరణులకు సవాల్ విసరాలి !

ట్రంప్ విపరీత ధోరణి ప్రపంచానికి పెను సవాల్ కానుంది. ట్రంప్ అనుసరిస్తున్న విధానాలు చూస్తుంటే అమెరికాకు గులాంగిరీ చేయాలన్న ధోరణి కనిపిస్తోంది. వివిధ దేశాలపై అక్కసు వెళ్లగక్కడం, విపరీతంగా సుంకాలు విధించడం, మేం చెప్పినట్లుగానే నడచుకోవాలనడం, ఫలానాదేశంతో వాణిజ్యం చేయవద్దు, అమెరికా వచ్చే విద్యార్థులపై ఆంక్షలు పెట్టడం వంటివన్నీ పిచ్చోడి చేతిలో రాయిలా ఉన్నాయి. ఇంత దారుణంగా గతంలో ఏ రాజ్యాధినేతా వ్యవహరించలేదు. ఎవరు ఎవరితో వ్యాపార్యం చేయాలో నిర్ణయించ డానికి ట్రంప్ ఎవరు. మార్కెట్లో సరుకులు ఎక్కడ కొనాలన్నది ట్రంప్ ఆదేశిస్తే ఎలా? ఏ దేశమైనా తాను ఉత్పత్తి చేసే సరుకులను ఇతర దేశాలకు ఎగుమతి చేస్తుంది. తనకు అవసరమైన వస్తువులను అనువైన ధరలకు ఇచ్చే దేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది. వ్యాపారా, వాణిజ్య పరంగా ఆయా దేశాలకు ఉన్న స్వేచ్ఛ ఇది. ఎక్కడి నుంచి ఎంతకు కొనాలో, సుంకాలు ఎంతెంత ఉండాలో ఏ దేశమూ ఏకపక్షంగా నిర్ణయించజాలదు. అమెరికా ఆధిపత్య ధోరణి ఈ ప్రాథమిక నియమానికి భిన్నంగా ఉంది. ఇతర దేశాలతో పోలిస్తే రష్యా అత్యంత చౌకగా ముడి చమురు, సహజ వాయువును సరఫరా చేస్తోంది. భారత్, చైనా తమ అవసరాలకు రష్యా నుంచి కొనుగోలు చేస్తున్నాయి. అమెరికా అనుంగు ఆయిల్ కంపెనీలకు ఇది నష్టదాయకంగా పరిణమించి ఉండవచ్చు. దీంతో, రష్యాతో ఎలాంటి వాణిజ్య లావాదేవీలు జరిపినా ఊరుకునేది లేదని నెలరోజుల క్రితం అమెరికా హూంకరించింది. అమెరికా బెదిరింపులకు అనుకూలంగా తలూపితే మన వ్యవసాయ, పాడి పరిశ్రమ రంగాలకు తీవ్రమైన నష్టం జరుగుతుంది. పెట్రో ధరలు పెచ్చు పెరిగి, నిత్యావసరాలపైనా ఆ భారం పడుతుంది. ఇప్పటికే నిరుద్యోగం, అల్పాదాయాలు, అధిక ధరలతో సతమతమవుతున్న దేశ ప్రజానీకానికి ఇది మరింత దుర్భర స్థితిని కలిగిస్తుంది. కాబట్టి మోదీ ప్రభుత్వం దేశ సార్వభౌమత్వాన్ని నిలబెట్టేలా అమెరికాకు గట్టి సమాధానం చెప్పాలి. దేశ ప్రగతికి, ప్రజలకు నష్టం కలిగించే వాణిజ్య ఒప్పందాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించకూడదు. నష్టదాయక ఒప్పందాలకు లొంగకుండా గొంతెత్తాలి! అమెరికాను బ్యాన్ చేసే దాకా పోరాడాలి. ఇదే సందర్భంలో నాటో కూటమి సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే కూడా తీవ్రమైన పరిభాషతో మన దేశాన్ని హెచ్చరించాడు. రష్యాతో వాణిజ్య వ్యాపారాలను వెంటనే నిలిపేయాలని, లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవల్సి వస్తుందని బెదిరింపులకు తెగించాడు. ఒక సర్వ సత్తాక స్వతంత్ర దేశాన్ని ఇలా బెదిరించటానికి అతడికున్న హక్కు ఏమిటి. ఇలాంటి పెడ ధోరణులను సహించడం సరికాదు. ఆదిలోనే తుంచేయాలి. అంతేనా అంటే మనతో శత్రుత్వం పెంచుకున్న పాక్‌ను చేరదీయడం, దానికి ఆయుధ సంపత్తిని, ఆయిల్‌ను పంపడం, ఆర్థిక సాయం చేయడం పాముకు పాలు పోసి పెంచడం తప్ప మరోటి కాదు. అమెరికాలో ట్విన్ టవ్స్ కూల్చివేతను ట్రంప్ మరచినట్టు ఉన్నాడు. పాక్‌ను పెంచి పోషిస్తున్న ట్రంప్‌కు గుణపాటం తప్పదు. ఒకపక్క మోడీ తానే ట్రంప్‌కు ప్రియమైన మిత్రుడైనట్టు పోజులిస్తుంటే– అమెరికా నుంచి ఈ తరహా పరోక్ష, ప్రత్యక్ష అదిలిం పులూ, ఒత్తిళ్లలో అర్థమేమిటన్నది విశ్లేషించాలి. ఇలాంటి ధోరణులపై భారత్ తక్షణం స్పందించాలి. ఆధిపత్య ధోరణికి అహంకారమూ, అరాచకమూ తోడైతే ఎలా ఉంటుందో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీరుతెన్నులను పరికిస్తే అర్థమవుతుంది. ట్రంప్‌ను మోసిన ఎలాన్ మస్క్‌నే మోసం చేసిన ఘనుడు ట్రంప్. ఎన్నికల ముందు మస్క్‌తో దోస్తానా కట్టి డబ్బులు ఖర్చు పెట్టించి ఇప్పుడు మస్క్‌కే మస్కా కొట్టాడంటే ట్రంప్ ఎంతటి ద్రోహియో అర్థం చేసుకోవాలి. తాను అనుకుంటున్నట్టుగా ప్రపంచాన్ని నడిపించాలని అనుకుంటున్నాడు. అందుకే సుంకాలతో బెదరిస్తూ.. కర్రపెత్తనం చెలాయించాలని చూస్తున్నట్లుగా ఉంది. దీనికి ప్రపంచ దేశాలు ఏకమై ఎదురుదాడికి దిగాలి. నిజానికి భారత్ గట్టిగా పిలుపునిస్తే ఎక్కడో పడిపోతాడు. రెండోసారి అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచీ పేట్రేగుతున్న తీరును మొగ్గలోనే తుంచేయాలి. అధిక సుంకాలు విధిస్తానని గత ఏప్రిల్‌లోనే ఇండియా, చైనా, బ్రెజిల్, మెక్సికో, కెనడా సహా 30 దేశాలను బెదిరించిన ట్రంప్ చైనా తదితర దేశాల నుంచి ఎదురు సుంకాలు గొంతెత్తటంతో– అమలుకు 90 రోజులు గడువంటూ మిన్నకున్నాడు. ఒకపక్క ఇండియా – అమెరికా మధ్య చర్చలు జరుగుతుండగానే– మన ఎగుమతులపై 25 శాతం సుంకాలను విధించటం, ఇది ఆగస్టు 1 నుంచే అమల్లోకి వస్తుందంటూ ఏకపక్షంగా ప్రకటించటం అమెరికా ఆధిపత్య ధోరణికి, ట్రంప్ అహంకార వైఖరికి నిదర్శనంగా చూడాలి. ఏదోవిధంగా మనదేశంపై తీవ్ర ఒత్తిడి తెచ్చి, తమ వాణిజ్య ప్రయోజనాలను సాధించాలన్నది అమెరికా వ్యూహంగా ఉన్నట్లుగా ఉంది. అయితే ట్రంప్ పెడధోరణిని అక్కడి ప్రజలే సహించడం లేదు. దీనికి భారత్ నుంచి సరైన, దీటైన సమాధానం ఇవ్వటం చాలా అవసరం. అవసరమైతే అన్నదేశాలను కూడగట్టాలి. ట్రంప్ తెంపరితనాన్ని ఎండగట్టాలి. అమెరికా ఫస్ట్ అన్న నినాదం తలకెత్తుకున్న ట్రంప్... ముంచుకొస్తున్న ఆర్థికమాంద్యం నుంచి తప్పించుకోవటానికి అధిక సుంకాలు విధించటం, యుద్ధ భయాలను పెంచటం ఓ గొప్ప పరిష్కారంగా ఎంచుకొని ఆ దిశగా పావులు కదుపుతున్నాడు. ఇది సహించాల్సిన అవసరం లేదు. విస్తారమైన వ్యాపార అవకాశాలు ఉండడంతో మనదేశంలోకి తమ వ్యవసాయ, డైరీ ఉత్పత్తులతో ముంచెత్తాలని అమెరికా తీవ్ర ఒత్తిడి తెస్తోంది. మోడీ ప్రభుత్వం ఆ ఒత్తిళ్లకు తలొగ్గి, ఇప్పటికే లక్షల కోట్ల విలువైన ఆయుధాల కొను గోలుకు, చమురు దిగుమతికి అంగీకరించింది. మరింత వాణిజ్య చొరబాటుకు ట్రంప్ పరివారం మంత్రాంగం నడుపుతోంది. వ్యవసాయ, పాల ఉత్పత్తులు, ఔషధ రంగాల్లోకి తన కార్పొరేట్ తాబేదార్లను దించాలని ప్రయత్నిస్తోంది. ఈ పన్నాగంతోనే తీవ్ర ఒత్తిళ్లకు, పెత్తందారీ పోకడలకు దిగుతోందని అర్థం చేసుకోవచ్చు. వీటికి తలొగ్గకుండా మేకిన్ ఇండియా అంటున్న మోడీ గట్టిగా స్వదేశీ నినాదంతో ముందుకు సాగాలి.నిలబడి కొట్లాడాలి. మనదేశంలో మన వస్తువులే వాడితే ప్రపంచ దేశాల పెత్తనం ఉ ండదు. ట్రంప్ తలనొప్పి ఉండదు. భారత టెక్కీలు అమెరికా వీడితే మన పవర్ ఏమిటో తెలుస్తుంది.



# మాపై మీ పెత్తనమా!?

మొదటిపేజీ తరువాయి..

కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని డిమాండ్ చేస్తూ టీ–పీసీసీ ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర మహాధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రిజర్వేషన్ల 42 శాతం ఇవ్వాలని రెండు బిల్లులను ఆమోదించాం. ఆనాటి సీఎం కేసీఆర్ బీసీలపై కక్ష్య గట్టి తెలంగాణలో 50 శాతం మించకుండా చట్టం చేశారు. బలహీన వర్గాలకు అన్యాయం చేసే చట్టాన్ని తొలగించేందుకు ఆర్డినెన్స్ తీసుకొచ్చాం. విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును చట్టం చేసి గవర్నర్ రాష్ట్రపతికి పంపించారు. 50 శాతం క్యాప్‌ను తొలగించే ఆర్డినెన్స్ కూడా రాష్ట్రపతి దగ్గరకు వచ్చింది. నాలుగు నెలలు గడిచినా ఆమోదం లేదు. బీసీలకు అన్యాయం చేస్తుంటే గల్లీ నుంచి ఢిల్లీకి వచ్చి ధర్నా చేపట్టాం అని అన్నారు. హైదరాబాద్‌లో, తెలంగాణలో చేస్తే తెలంగాణ వ్యాప్తంగా ఉన్న పార్టీల మద్దతు మాత్రమే ఉంటుంది. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద చేస్తే దేశ వ్యాప్తంగా ఉ న్న పార్టీల మద్దతు ఇస్తున్నారు. అదే విధంగా ఇండియా కూటమి పార్టీలు, నేతలు కూడా మద్ధతు ఇస్తున్నారు. తెలంగాణ కోసం పార్లమెంటులో మోదీ సర్కార్?తో కొట్లాడుతామని ధర్నాకు వచ్చి అండగా నిలిచారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జోడో యాత్ర చేసి దేశానికి రాహుల్ హామీ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో కులగణన చేస్తామని తెలంగాణ ప్రజలకు హామీ ఇచ్చారని అంటూ, ఆ హామీ మేరకు 42శాతం చట్టం చేశామని అన్నారు. కామారెడ్డిలో 42 శాతం బీసీ డిక్లరేషన్ ఇచ్చాం. రాహుల్ గాంధీ, సిద్ధరామయ్య కామారెడ్డిలో హామీ ఇచ్చారు. ఉ మ్మడి రాష్ట్రంలో కూడా ఏ ఒక్క ముఖ్యమంత్రి చేయని సాహసం మేము చేశాం. కేబినెట్ మంత్రులు నాకు అండగా నిలిచి 300 మంది సీఎంలు చేయలేని పనిని చేసే అవకాశం నాకు కల్పించారు. దేశానికే ఆదర్శంగా నిలబడటానికి తెలంగాణ సీఎంగా నాకు అవకాశం వచ్చింది. రాహుల్ గాంధీ సందేశాన్ని అందిపుచ్చుకుని..

జనగణనలో కులగణన చేయాలని నిర్ణయించాం అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లులకు ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. మోడీ సర్కార్ బిల్లులకు ఆమోదం తెలిపే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ, భాజపా నేతలు బీసీ రిజర్వేషన్ బిల్లులను అడ్డుకొని బలహీనవర్గాలకు అన్యాయం చేస్తున్నారని రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు ఇస్తామంటే గుజరాత్ వారికి



కడుపుమంట ఎందుకని ఆగ్రహం వ్యక్తం చేశారు. గల్లీలో ఉండలేక ఢిల్లీలోనే తేల్చుకుందామని 'చలో ఢిల్లీ' చేపట్టామని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎలాగైనా సాధిస్తామన్నారు. ఢిల్లీలో ధర్నాకు వంద మంది ఎంపీలు, ఇండియా కూటమి పార్టీలు మద్దతు ఇచ్చాయన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం 4 కోట్ల మంది ముక్త కంఠంతో విజ్ఞప్తి చేశారు. జంతర్ మంతర్ వేదికగా మోదీ, ఎన్డీయేకు సవాల్ విసురుతున్నా. మా డిమాండ్‌ను ఆమోదిస్తారా?మిమ్మల్ని గద్దె దించాలా? మా ఆలోచనలు, బిల్లులను తుంగలో తొక్కే అధికారం మీకు ఎవరిచ్చారు? మోదీ మన బద్ధశత్రువు.. బలహీనవర్గాలకు న్యాయం చేసే ఆలోచన ఆయనకు

లేదు. ఆయన మోచేతి నీళ్లు తాగే కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రామచంద్రరావుకు ఏమైంది?తెలంగాణలో మీరు బలహీనవర్గాలను ఓట్లు అడగలేదా?ప్రజలతో మీ అవసరం తీరిపోయిందా?పేరు బంధం తెగిన తెరాస పేగు బంధం కూడా తెలంగాణతో తెగిందా అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఈసందర్భంగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై మరోసారి విరుచుపడ్డారు సీఎం రేవంత్ రెడ్డి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం సంకల్పిస్తే.. ఆ రెండు పార్టీలు మోకాలడ్డేస్తున్నాయని ఫైర్ అయ్యారు. బలహీన వర్గాలకు రిజర్వేషన్లు ఇవ్వాలని అసెంబ్లీలో మేం బిల్లులు ఆమోదిస్తే.. మా బిల్లును తుంగలో తొక్కే హక్కు మీకు ఎవరిచ్చారని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బీసీ పేరుతో కాంగ్రెస్ డ్రామాలేస్తుందని డ్రామారావు అంటుండు. కానీ డ్రామాలు ఆడేదే కల్వకుంట్ల ఫ్యామిలీ అని తెలంగాణ రాష్ట్రమంతా తెలుసని రేవంత్ కౌంటర్ ఇచ్చారు. డ్రామా మీ కుటుంబంలో ఉంటే.. బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలనే చిత్తశుద్ధి మాకుందన్నారు. మీ ఇంట్లనే పరిస్థితి సక్కగ లేదు. ఒకరు బీసీలకు మద్ధతు అంటారు..

ఇంకొకాయన అసలు మాట్లాడరు.. మరొకరు మధ్యరకం అంటారు.. అటు– ఇటు– గానీ వాళ్లు నా గురించి మాట్లాతారా అని ఫైర్ అయ్యారు.వంద మీటర్ల గోతి తొవ్వి పాతిపెట్టినా మీకు బుద్ధి రాలేదని బీఆర్ఎస్‌ను కడిగిపారేశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లులకు అసెంబ్లీలో మద్దతు తెలిపిన బీఆర్ఎస్.. ఆ బిల్లులకు కేంద్రం ఆమోదం తెలపాలని ఢిల్లీలో కాంగ్రెస్ చేపట్టిన మహాధర్నాకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు.బీసీల ఓట్లు– మీకు అవసరం లేదా.. బలహీనవర్గాల పట్ల ఇదేనా మీ చిత్తశుద్ధి అని నిలదీశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదించాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎందుకు నిలదీయట్లేదని ప్రశ్నించారు. బలహీన వర్గాలకు అన్యాయం చేసే ఆ చట్టాన్ని తొలగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొచ్చిందని.. ఆ ఆర్డినెన్స్‌ను కూడా కేంద్ర ప్రభుత్వం తొక్కిపెట్టిందన్నారు. ఈ ధర్నాలు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యలే తదితరులు పాల్గొన్నారు. బీసీ బిల్లును కేంద్రం ఆమోదించకపోతే మోదీని గద్దె దించుతామని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. రాహుల్‌ను ప్రధానిని చేసి బిల్లు ఆమోదింప చేసుకుంటామని అన్నారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన.. పార్లమెంట్‌లో బీసీ బిల్లుపై చర్చ జరగాలన్నారు. కేంద్రం 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

బీసీ కోటా బిల్లులు కేంద్రం దగ్గర పెండింగ్ లో ఉన్నాయన్నారు రేవంత్. నాలుగు నెలలుగా బీసీ బిల్లులు రాష్ట్రపతి దగ్గర పెండింగ్ లో ఉన్నాయని చెప్పారు రేవంత్ రెడ్డి. అపాయింట్ మెంట్ ఇవ్వాలని రాష్ట్రపతిని కోరితే ఇవ్వడం లేదన్నారు. రాహుల్ అనుమతితో తెలంగాణలో కులగణన చేపట్టామని చెప్పారు రేవంత్. రాహుల్ గాంధీ ఆశయం మేరకు 42 శాతం బీసీ కోటాబిల్లు తెచ్చామని చెప్పారు రేవంత్. 42 శాతంబీసీ కోటాం పోరాటం చేస్తామన్నారు. బీసీ రిజర్వేషన్లు సాధించి తీరుతామన్నారు.

## ఓటర్ల లిస్టుపై వివరణ ఇవ్వండి

మొదటిపేజీ తరువాయి..

తమకు సమర్పించాలని ఆదేశించింది. బిహార్‌లో చేపట్టిన ఎస్ఐఆర్‌ను అసోసియేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్ అనే ఎన్‌జీఓ గతంలో సుప్రీంకోర్టులో సవాలు చేసింది. ముసాయిదా ఓటర్ల జాబితా అనంతరం మరోసారి కోర్టును అశ్రయించింది. రాజకీయ పార్టీలకు ఓటర్ల జాబితాను ఇచ్చినప్పటికీ ఓటర్ల తొలగింపునకు కారణాలు చెప్పలేదని ఎన్‌జీవో తరఫు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోర్టుకు తమ వాదనలు వినిపించారు. దీనిపై న్యాయమూర్తులు సూర్యకాంత్, ఉజ్జల్ భుయాన్, ఎన్ కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం స్పందిస్తూ, తొలగించిన ఓటర్ల జాబితా వివరాలు ఇప్పటికే రాజకీయ పార్టీలకు ఇచ్చినందున ఆ వివరాలను ఎన్‌జీవోకు కూడా అందించాలని ఈసీ తరఫు న్యాయవాదిని ఆదేశించింది. ప్రస్తుతం జాబితా వివరాలను అందిస్తుందని, ఆ తర్వాత కారణాలను వివరిస్తుందని ధర్మాసనం స్పష్టం చేసింది.

## కాంగ్రెస్ ఢిల్లీ ధర్నా అట్టర్ ఫ్లాప్

మొదటిపేజీ తరువాయి..

కన్నా బిహారే ముఖ్యమని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రాలేదని తెలిపారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన బీసీ ధర్నాపై హరీశ్‌రావు ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు. మీ ధర్నాలో నిజాయితీ లేదని, బీసీలకు 42శాతం కోటా అమలు చేస్తారనే మాటలపై నమ్మకం రాహుల్ గాంధీ, ఖర్గే లతో పాటు-, తెలంగాణ ప్రజలకు కూడా లేదని సుస్పష్టం అయ్యిందని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. మేం గుజరాత్ లో అడగలేదు, ఉ త్తర్ ప్రదేశ్ లో అడగలేదు, మహారాష్ట్రలో అడగలేదు తెలంగాణలోనే బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అడుగుతున్నాం అని రేవంత్ రెడ్డి ప్రసంగిస్తే.. అదే సమయంలో రాహుల్ గాంధీ గారూ.. ఈ పోరాటం తెలంగాణ కోసం మాత్రమే కాదు, యావత్ దేశం కోసం చేస్తున్న పోరాటం అని ట్వీట్ చేస్తరు. ఒకే రోజు, ఒకే సమయంలో సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాటలకు, రాహుల్ గాంధీ చెప్పిన మాటలకే పొంతన లేదని విమర్శించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ మీద కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో రెండు నాల్కల ధోరణి చూస్తేనే అర్థమవుతున్నదని అన్నారు.మీరు ప్రజలను కొన్నిసార్లు మోసం చేయవచ్చు లేదా కొంతమంది ప్రజలను అన్నిసార్లు మోసం చేయవచ్చు. కానీ అందర్నీ అన్ని సమయాల్లో మోసం చేయలేరు ' అని అబ్రహం లింకన్ చెప్పిన నీతి వాక్యాన్ని ఈ సందర్భంగా హరీశ్‌రావు ప్రస్తావించారు. ఇదిలావుంటే సీనియర్ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించిన తీరును మాజీమంత్రి హరీశ్‌రావు ఖండించారు. ఇందిరమ్మ రాజ్యం అని గొప్పలు చెప్పకొంటూ మహిళా సభ్యురాలి పట్ల కర్కశంగా వ్యవహరించడం సిగ్గుచేటని మండిపడ్డారు. రేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వాన్ని నిలదీయడమే సబిత చేసిన తప్పా అని ప్రశ్నించారు. మంత్రి సమక్షంలోనే కాంగ్రెస్ నాయకులు వీధి రౌడీలుగా బెదిరింపులకు పాల్పడుతుంటే అడ్డుకోవాల్సిన పోలీసులు వారితో కలిసి మహిళా ఎమ్మెల్యేపై దౌర్జన్యానికి పాల్పడటం దుర్మార్గమని విమర్శించారు. ఆమెపై అనుచితంగా ప్రవర్తించిన పోలీసులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ తాటాకు చప్పళ్లు, రౌడీ మూకల దాడులకు భారత రాష్ట్ర సమితి భయపడదన్నారు. ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉ ంటామని, ప్రజాక్షేత్రంలో వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని హరీశ్‌రావు తెలిపారు.

# బీసీ బిల్లును రాష్ట్రపతి ఆమోదిస్తే గొప్ప ముందడుగు

- ఎక్స్ వేదికగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ వెల్లడి
- బీసీ బిల్లుకు డీఎంకే ఎంపీ కనిమొళి మద్దతు
- తెలంగాణ రిజర్వేషన్ పోరాటానికి మా మద్దతు
- మహాధర్నాకు హాజరై సంఘీభావం ప్రకటన

న్యూఢిల్లీ,ఆగస్ట్6(సాక్ష్యం): కులగణన ఆధారంగా సామాజిక న్యాయం కోరుతున్నామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన బీసీ ధర్నాపై ఆయన 'ఎక్స్' వేదికగా స్పందించారు. బీసీ బిల్లును రాష్ట్రపతి ఆమోదించాలనే డిమాండ్‌తో ధర్నా జరిగినట్లు చెప్పారు. కాంగ్రెస్ మహాధర్నాకు రాష్ట్రపతి స్పందిస్తారని ఆశిస్తున్నా. బీసీ బిల్లును రాష్ట్రపతి ఆమోదిస్తే గొప్ప ముందడుగు అవుతుంది. ఈ పోరాటం కేవలం తెలంగాణ కోసమే కాదు.. దేశంలోని అణగారిన వర్గాలందరి కోసం. ఈ ధర్నాకు హాజరైన ఇండియా కూటమి నేతలకు ధన్యవాదాలని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లు పెంపుకోసం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న పోరాటానికి డీఎంకే మద్దతు ఇస్తోందని ఆ పార్టీ ఎంపీ కనిమొళి అన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ కోటా కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర జరుగుతోన్న మహాధర్నాకు హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన కనిమొళి.. రేవంత్ రెడ్డి



చేస్తున్న ప్రయత్నాలకు అన్ని స్థాయిల్లో తమ మద్దతు ఉంటుందన్నారు. కాంగ్రెస్ చేస్తున్న ఈ పోరాటంలో తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్‌కు డీఎంకే మద్దతు ఉంటుందన్నారు. కాంగ్రెస్ ఒక పెద్ద తప్పును సరి చేస్తోందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కేంద్రం అభివృద్ధిని అడ్డుకుం టోందని విమర్శించారు. ప్రజల యోగక్షేమం కోసం తాము ఎల్లప్పుడూ మద్దత్తుగా ఉ ంటామన్నారు. రిజర్వేషన్ల పరిమితిని తక్షణమే సవరించాలని డిమాండ్ చేశారు కనిమొళి.. తరతరాలుగా వెనుకబడిన వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. తమిళనాడులో 69 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నా యని చెప్పారు. పెరియార్ కాలం నుంచి రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ ఉ ందన్నారు. దేశంలో పోరాటం చేసి రిజర్వేషన్లు పెంచుకున్న ఏ–కై–క రాష్ట్రం తమిళనాడు అని తెలిపారు. పార్లమెంటు–లో కూడా ఈ అంశంపై తెలంగాణ ఎంపీలు చేసే పోరాటానికి డీఎంకే మద్దతు ఉంటుందన్నారు. విద్య, ఉ ద్యోగాలు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను కేంద్రం ఆమోదించాలనే డిమాండ్ తో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఆగస్టు 6న జంతర్‌మంతర్ దగ్గర మహా ధర్నా నిర్వహిస్తోంది. ఇప్పటికే డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తో పాటు– మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీలోని బీసీ నేతలు, బీసీ సంఘాల నాయకులంతా హాజరయ్యారు.

## కర్తవ్యభవన్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి..

ఈ విషయాన్ని ప్రకటించింది. వాటిలో మొదటిదైన కర్తవ్య భవన్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం ప్రారంభించారు. కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ మీడియాకు ఈ విషయాన్ని వెల్లడించారు. సీసీఎస్–3గా పరిగణిస్తున్న కర్తవ్య భవన్‌లోకి కేంద్ర హోంశాఖ, విదేశీ వ్యవహారాల శాఖ, పెట్రోలియం శాఖలతోపాటు ప్రధానమంత్రికి ముఖ్య శాస్త్ర వ్యవహారాల సలహాదారు కార్యాలయాలు తరలివెళ్లనున్నాయి. 2019లో ప్రారంభించిన సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో సిద్ధమైన మొదటి భవనమిదే. ప్రస్తుతం శాస్త్రి భవన్, కృషి భవన్, నిర్మాణ్ భవన్, ఉద్యోగ్ భవన్‌లలో ఉన్న కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు సీసీఎస్ ప్రాజెక్టు కింద నిర్మితమయ్యే నూతన భవనాల్లోకి క్రమంగా మారిపోతాయి. అన్ని కార్యాలయాలు కొత్త భవనాల్లోకి మారిన తర్వాత పాత భవనాల కూల్చివేతకు టెండర్లు పిలువనున్నట్లు సమాచారం.

## ఉత్తరాది రాష్ట్రాలను ముంచెత్తుతున్న
# వరదలు

మొదటిపేజీ తరువాయి..

చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న ఇండో–టిబెటన్ బోర్డర్ పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. సాహసోపేతమైన ఆపరేషన్ చేపట్టారు. రోప్‌వే సాయంతో దాదాపు 413 మంది యాత్రికులను రక్షించారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. కాగా, రెండు రోజుల నుంచి హిమాచల్‌లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు చాలాచోట్ల కొండచరియలు విరిగిపడుతున్నాయి. ఈ కారణంగా దాదాపు 450 రోడ్లను అధికారులు మూసివేశారు. ముఖ్యంగా మండి జిల్లా అత్యంత ప్రభావితమైంది. ఇక్కడ దాదాపు 295 రోడ్లు మూసుకుపోయాయి. ఇక సిమ్లాలోని చక్కీమోర్ వద్ద కొండచరియలు విరిగిపడటంతో కీలకమైన చండీగఢ్–సిమ్లా జాతీయ రహదారిని అధికారులు మూసివేయాల్సి వచ్చింది. రాష్ట్రంలో రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉనా, కాంగ్రా, మండి, సిర్మౌర్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ మేరకు ఆ నాలుగు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఉత్తరాఖండ్ రాష్ట్రం ఉత్తరకాశీ జిల్లాలోని ధరాలీ గ్రామంలో సంభవించిన జలప్రళయంలో ఇండ్లకు ఇండ్లే కొట్టుకుపోయాయి. ఆ ఇండ్ల స్థానంలో భారీగా బురద పేరుకుపోయింది. ప్రళయంలో ఇప్పటికే



నలుగురు మరణించారు. దాదాపు 60 మంది గల్లంతయ్యారు. దాంతో గల్లంతైన వారి ఆచూకీ కోసం ఇండియన్ ఆర్మీ గాలిస్తోంది. మంగళవారం క్లౌడ్‌బస్ట్ కారణంగా ఖీర్ గంగా నది ఉప్పొంగింది. దాంతో నది పక్కనే ఉన్న ధరాలీ గ్రామాన్ని వరద ముంచెత్తింది. అకస్మాత్తుగా వచ్చిన వరదతో ఆ గ్రామంలో ఇళ్లకుఇళ్లే కొట్టుకుపోయాయి. పలు ఇళ్లను బురద కప్పేసింది. భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. ఊహించని జలప్రళయంతో ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని పరుగులు తీశారు. ఈ విపత్తువల్ల ధరాలీ గ్రామానికి చెందిన దాదాపు 60 మంది గల్లంతయ్యారు. నలుగురు మృతిచెందారు. సమాచారం అందుకున్న ఆర్మీ, ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టాయి. గల్లంతైన వారి కోసం గాలిస్తున్నారు. బుధవారం కూడా రెస్క్యూ టీమ్స్ గాలింపులు కొనసాగిస్తున్నాయి. ఈ ఘటనలో కేరళకు చెందిన 28 మంది పర్యాటకుల బృందం గల్లంతు అయినట్లు– తెలుస్తోంది. ఉ త్తరకాశి నుండి గంగోత్రికి బయలుదేరుతున్న సమయంలో వారు చివరిసారిగా తమతో మాట్లాడారని.. ఇప్పుడు వారి ఫోన్లు పనిచేయడం లేదని పర్యాటకుల బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సంఘటనాస్థలంలో ప్రస్తుతం భారత సైన్యం, సహాయక బృందాల నేతృత్వంలో సహాయక చర్యలు ముమ్మరంగా జరుగుతున్నాయి. భారీ వరదలతో కొట్టు–కుపోయిన రోడ్లు, కూలిపోయిన వంతెనల కారణంగా సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. ధరాలి నుండి ఇప్పటివరకు 130 మందికి పైగా ప్రజలను రక్షించారు. అయితే, కేరళ పర్యాటక బృందం ఆచూకీ ఇంకా తెలియలేదు.

# డా. సత్యరత్న గారు హైదర్‌షాకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన - ప్రజారోగ్య అవగాహన కార్యక్రమాలు

హైదరాబాద్, సాక్ష్యం:

నార్సింగి వైద్య అధికారి డా. సత్యరత్న గారు, హైదర్‌షాకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి కీలక ప్రజారోగ్య కార్యకలాపాలు మరియు అవగాహన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆగస్టు 11న జరుపుకునే జాతీయ డీవార్మింగ్ దినోత్సవం (National Deworming Day)పై అవగాహన కార్యక్రమాన్ని గంధంగూడ లోని MPPS పాఠశాలలో



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లల్లో పారాసైట్లు తొలగించడం ద్వారా ఆరోగ్యం మరియు పోషణ మెరుగుదల అవుతుందని వివరించారు . అలాగే ఆగస్టు 1 నుండి 7 వరకు జరుపుకునే ప్రపంచ తల్లి పాల వారోత్సవం సందర్భంగా ఆసుపత్రిలో తల్లులకు తల్లి పాల ప్రాముఖ్యతపై ఆరోగ్య విద్యా సెషన్లు నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లి పాల వల్ల శిశువుకు రోగనిరోధక శక్తి పెరుగుతుందని, తల్లులకు బ్రెస్ట్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం తగ్గుతుందని ఆమె వివరించారు.ఇంకా, నార్సింగి పరిధిలోని అన్ని పాఠశాలల్లో త్వరలోనే NDD అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. ధీరజా గారు, టి. అమృత (MPHA – F), సిబ్బంది సారస్వతి, మరియు ఆశా కార్యకర్తలు ఎం. రామ, వై. అరుణ, డి. సుమలత గార్లు పాల్గొన్నారు.

# భారత్‌పై మరోమారు ట్రంప్ బాంబు

మొదటిపేజీ తరువాయి..

జరుపుతున్నందునే ఈ టారిఫ్ విధిస్తున్నట్లు– ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో ట్రంప్ స్పష్టంగా పేర్కొన్నారు. ప్రతీకార సుంకాల్లో భాగంగా ఇప్పటికే విధించిన 25 శాతం సుంకాలు ఆగస్టు 7 నుంచి అమల్లోకి రానుండగా.. కొత్తగా విధించిన 25 శాతం అదనపు సుంకాలు ఆగస్టు 27 నుంచి వర్తింపజేస్తున్నట్లు ట్రంప్ తన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో పేర్కొన్నారు. ఒకవేళ ఈ సుంకాలకు ప్రతీకారంగా భారత్ ఏదైనా సుంకాలు వడ్డించాలని ప్రయత్నిస్తే ఈ టారిఫ్‌లను అధ్యక్షుడు సవరించొచ్చని వైట్‌హౌస్ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవడంలో ఒక్కో దేశాన్ని తన దారికి తెచ్చుకునే ఎత్తుగడలో భాగంగా ట్రంప్ ఇప్పటికే పలు దేశాలపై సుంకాలు విధించారు. తాజాగా రష్యా చమురును కొనుగోళ్లను నిలిపివేయలేదన్న కారణంతో భారత్‌పై



ఏకంగా 50 శాతం టారిఫ్ మోపారు. దీంతో చైనా తర్వాత ఆసియాలో అత్యధిక టారిఫ్‌లు ఎదుర్కొంటు–న్న దేశంగా భారత్ నిలిచింది. ప్రస్తుతం చైనా ఉత్పత్తులపై 51 శాతం సుంకం అమెరికా విధిస్తోంది. మలేసియాపై 25 శాతం, శ్రీలంకపై 30, వియత్నాంపై 20 శాతం, ఇండోనేసియాపై 19 శాతం చొప్పున ట్రంప్ టారిఫ్ విధించారు. వాణిజ్య ఒప్పందంలో భాగంగా జపాన్‌పై 15 శాతం టారిఫ్ ప్రకటించారు. ఈ మేరకు బుధవారం ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ట్రంప్ సంతకం చేశారు. రష్యా చమురు కొనుగోళ్ల విషయంలో భారత్‌పై అక్కసు వెళ్లగక్కుతున్న ట్రంప్.. 24 గంటల్లో భారత్‌పై భారీ టారిఫ్ వేస్తానని మంగళవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రతీకార సుంకాల్లో భాగంగా ఇప్పటికే విధించిన 25 శాతం సుంకాలు ఆగస్టు 7 నుంచి అమల్లోకి రానుండగా.. కొత్తగా విధించిన 25 శాతం అదనపు సుంకాలు ఆగస్టు 27 నుంచి వర్తింపజేస్తున్నట్లు– ట్రంప్ తన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో పేర్కొన్నారు.

# జాతీయ ప్రయోజనాల విషయంలో రాజీపడేది లేదు

మొదటిపేజీ తరువాయి..

చమురు దిగుమతులను అమెరికా లక్ష్యంగా చేసుకుంది. ఈ వ్యవహారంపై మా వైఖరిని ఇప్పటికే స్పష్టం చేశాం. మార్కెట్ అంశాలపై ఆధారపడే మా దిగుమతులు ఉన్నాయి. 140 కోట్లమంది దేశ ప్రజల ఇంధన భద్రతను నిర్ధారించడం మా బాధ్యత. ఇతర అనేక దేశాలు తమ సొంత ప్రయోజనాల కోసం చర్యలు తీసుకుంటున్నప్పటికీ.. భారత్‌పై అదనపు సుంకాలను విధించాలని అమెరికా నిర్ణయించడం దురదృష్టకరం. ఈ చర్యలు అన్యాయం, అసమంజసమైనవని పునరుద్ఘాటిస్తున్నాం. మా జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం అని భారత విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు జరుపుతున్న భారత్‌పై మరో 25 శాతం సుంకం విధిస్తున్నట్లు– అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే భారత్‌పై 25 శాతం ప్రతీకార సుంకం విధించారు. దీంతో భారత్ నుంచి దిగుమతయ్యే ఉత్పత్తులపై 50 శాతం సుంకం వర్తించనుంది. ఈ మేరకు బుధవారం ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ట్రంప్ సంతకం చేశారు. రష్యా చమురు కొనుగోళ్ల విషయంలో అక్కసు వెళ్లగక్కుతున్న ట్రంప్.. 24 గంటల్లో భారత్‌పై భారీ టారిఫ్ వేస్తానని మంగళవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తాజా చర్యలు తీసుకున్నారు. ఇదిలావుంటే తాజా పరిణామంపై కాంగ్రెస్ స్పందించింది. నరేంద్ర మోదీ మిత్రుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మొత్తంగా 50 శాతం సుంకం విధించారని తెలిపింది. ట్రంప్ నిరంతరం మన దేశంపై చర్యలు తీసుకుంటు–న్నా.. ప్రధాని మోదీ మాత్రం కనీసం ఆయన పేరును కూడా ప్రస్తావించడం లేదంటూ విమర్శించింది. ఇప్పటి–కై–నా ప్రధాని మోదీ ధైర్యం చూపించాలని, ట్రంప్ చర్యలకు తగిన సమాధానం ఇవ్వాలని కోరుతూ 'ఎక్స్'లో పోస్టు పెట్టింది.

# రాష్ట్రంలో గాడి తప్పినా విద్యారంగం

## సంక్షేమ రంగాన్ని గాలికొదిలేసి గాలిమోటర్లో ఢిల్లీ తిరుగుతున్న సీఎం రేవంత్ రెడ్డి

## ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు

మిర్యాలగూడ డివిజన్ ఆగస్టు 06 (సాక్ష్యం న్యూస్) భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జూలై 30 నుంచి ఆగస్టు 06 వరకు సంక్షేమ హాస్టళ్ళసంరక్షణ ప్రభుత్వ విద్య పరిరక్షణకై చేపట్టిన సంఘర్షణ సైకిల్ యాత్ర ముగింపు సందర్భంగా పట్టణంలో 3000 మంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. ఈ యొక్క బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు హాజరై మాట్లాడుతూ గత 08 రోజులపాటు నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఎండల్లో ఎండుకుంటూ వానల్లో తడుచుకుంటూ విద్యార్థుల సమస్యలను అధ్యయనం చేసిన నల్గొండ జిల్లా కమిటీకి యాత్ర బృందానికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మార్పు రావాలి కాంగ్రెస్ రావాలని చెప్పి ఎన్నికల సమయంలో అనేక మాటలు చెప్పిన ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చిన తర్వాత గాలి మోటర్ లో తిరిగి విద్యారంగాన్ని గాలికి వదిలేసి సంక్షేమ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తూ విద్యారంగాన్ని గాలికి వదిలేసి సంక్షేమ రంగాన్ని పూర్తిగా ఏ మాత్రం పట్టించుకోకుండా పేద మధ్యతరగతి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థులను అనేక ఇబ్బందులకు గురిచేస్తూ విద్యార్థులు తమ సర్టిఫికెట్ల కోసం కాలేజీలో పోతే స్కాలర్షిప్ రాదు ఫీజు



కట్టాలని అంటే మానసికంగా ఇబ్బంది పడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేద మధ్యతరగతి విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కి దున్నపోతు మీద వాన కురిసినట్టు ఉందని అన్నారు. ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు 20 నెలలు గడుస్తున్నా ఒక్క నెల కూడా ఏ ఒక్క ప్రజాప్రతినిధి గాని మంత్రులది గాని జీతాలు కనీసం ఒక నెల బకాయిలో లేవు కానీ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు అంటూ విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడం దుర్మార్గం అన్నారు.ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,మైనార్టీ అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలకు సొంతభవనాలు కట్టించడంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలలో విద్యార్థులకు కనీసం వాష్రూమ్స్ లేక విద్యార్థులు క్యూ కట్టడమేనా ప్రజాపాలనా అని అన్నారు. అదేవిధంగా ఎస్సీ ,ఎస్టీ, బీసీ ,సంక్షేమ హాస్టల్ లో ఉండే పేద మధ్యతరగతి విద్యార్థులకు ఇప్పటివరకు రెండు చేతుల బట్టలు మరియు దుప్పట్లు విద్యార్థులకు ఇవ్వవలసిన కనీస వస్తువులు కాస్మోటిక్ చార్జీలు, మెస్ ఛార్జీలు, విడుదల చేయకుండా విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు త్రాగునీరు మరుగుదొడ్లు లేక విద్యార్థులు అనేక అవస్థలు పడుతూ విద్యను కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పెట్టే మధ్యాహ్న భోజనం పది రూపాయలతో విద్యార్థులు రుచికరమైన భోజనం ఏ విధంగా తింటారో రాష్ట్ర ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నల్గొండ జిల్లాలో సైకిల్ యాత్రలో కొన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినిలు మధ్యాహ్న భోజనం బాగాలేక కడుపునిండా భోజనం తినలేక పస్తులు ఉంటూ ఆరోగ్యం సహకరించకున్నా తరగతి గదిలో పాఠాలను వినాల్సి వస్తుందని విద్యార్థులు యాత్ర దృష్టి కి తీసుకురావడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న ప్రభుత్వ పాఠశాలలను గురుకులాలను కస్తూర్బా గాంధీ బాలిక పాఠశాలలను అభివృద్ధి చేయకుండా వందల కోట్లతో ఎన్నింటి ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో అనేక అవినీతి అక్రమాలకు కాంట్రాక్టర్ల కమిషన్ల కోసం తాపాత్రయపడుతున్న తప్ప విద్యారంగాన్ని అభివృద్ధి చేయడంలో ఏమాత్రం ముందుకు పోవడం లేదని అన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ కన్నతల్లికి అన్నం పెట్టకుండా పిండతల్లికి బంగారు గాజులు చేపిస్తుందంటే నమ్ముదామని ఉన్న ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేయకుండా ఉన్న విద్య సంస్థలను అభివృద్ధి చేయకుండా ఇంటిగ్రేటెడ్ స్కూల్లో 5000 మందిని ఒకే చోట ఉంచి చదివించడం ఏ విధంగా సాధ్యమైతుందో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమస్యలు పరిష్కారం కాకపోతే భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను కూడా కట్టి కాంగ్రెస్ ప్రభుత్వం మీద బలమైన విద్యార్థి సమరశీల పోరాటాలకు విద్యార్థులు కానీ సిద్ధం చేస్తామని బలమైన పోరాటాలు నడిపిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మూడావత్ రవినాయక్, కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పరశురాం, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు వరలక్ష్మి, మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్ఎఫ్ఐ నాయకులు ధీరావత్ శ్రీను నాయక్, రాష్ట్ర కమిటీ సభ్యులు కుర్ర సైదా నాయక్, కుంచం కావ్య,
కోరే రమేష్, ముస్కు రవిందర్,మారుపాక కిరణ్, స్పందన, జగదీష్ జగన్ నాయక్, వీరన్న, సంపత్ ప్రసన్న రాకేష్ భార్గవ్ ప్రణిత్, సూర్య, రమేష్, వినోద్, సిద్ధు, శంకర్ సూర్య రమేష్ మణి తదితరులు పాల్గొన్నారు.

## సంధ్యథియేటర్ తొక్కిసలాట ఘటన

మొదటిపేజీ తరువాయి..

అక్కడకు వచ్చారు. ఈ క్రమంలో తొక్కిసలాట జరిగి.. ఒక మహిళ ప్రాణాలు కోల్పోయింది. తాజాగా ఈ ఘటనకు సంబంధించి తెలంగాణ సిఎస్‌కు జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) షోకాజ్ నోటీసులు జారీ చేసింది. సంధ్య థియేటర్ ఘటన దర్యాప్తుపై ఎన్‌హెచ్‌ఆర్‌సి అసహనం వ్యక్తం చేసింది. ఈ ఘటనపై పోలీసులు సమర్పించిన నివేదికపై అసంతృప్తి తెలిపింది. బాధిత కుటు–ంబానికి పరిహారం రూ.5 లక్షలు ఇచ్చేలా ఆదేశాలు ఎందుకు ఇవ్వకూడదో చెప్పాలని కమిషన్ అడిగింది. షోకు పోలీసులు అనుమతి లేదని రిపోర్టులో తెలిపారని.. అనుమతి లేకుంటే నటు–డు, అభిమానులు ఎందుకు వచ్చారో తెలియట్లేదు అని పేర్కొంది. ముందే చర్యలు తీసుకుంటే తొక్కిసలాట జరిగేది కాదని తెలిపింది. పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి ఆరు వారాల్లో మరో నివేదిక ఇవ్వాలని.. దర్యాప్తు నిష్పక్షపాతంగా చేయాలని హైదరాబాద్ సిపికి ఆదేశాలు జారీ చేసింది.

# పార్టీ ఆదేశాల మేరకు పనిచేశా

మొదటిపేజీ తరువాయి..

తనకు కావాలని పేర్కొన్నారు. తొందరలో తన దారి ఏమిటో నిర్ణయిస్తానని స్పష్టం చేశారు. బుధవారం నాగర్ కర్నూలులో గువ్వల బాలరాజు విలేకర్లతో మాట్లాడుతూ.. అసమర్థ నాయకత్వం కుట్రలు చేసి తనను ఓడించిందంటూ బీఆర్ఎస్ పార్టీపై మండిపడ్డారు. అన్యాయాన్ని ఎదిరించే పాత్రను ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ పోషించడం లేదన్ని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్యకర్తలకు కష్టకాలంలో పార్టీ అధినాయకత్వం అండగా ఉండాలని అభిప్రాయపడ్డారు. ప్రజలు ఏమి ఆశిస్తున్నారో అది చేయకుండా.. అధికార, ప్రతిపక్ష పార్టీలు మాటల యుద్ధం చేసుకుంటున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో జీబీఆర్ రూ. 100 కోట్లకు అమ్ముడు పోలేదని స్పష్టం చేశారు. గువ్వల



బాలరాజు అంటేనే ఒక సెన్సేషన్..జీబీఆర్ ఉన్నది ఉన్నట్టుగా మాట్లాడకూడదంటే ఒప్పుకోడంటూ తన అభిప్రాయాన్ని ఈ సందర్భంగా కుండ బద్దలు కొట్టారు. తనతో కలిసి రవాలంటూ ప్రజలకు ఈ సందర్భంగా గువ్వల బాలరాజు పిలుపునిచ్చారు. భారత రాష్ట్ర సమితికి మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆగస్ట్ 4వ తేదీ అంటే సోమవారం రాజీనామా చేశారు. ఆ రాజీనామా లేఖను ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు పంపారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా బాలరాజు ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఆ పదవికి సైతం ఆయన రాజీనామా చేశారు. బిఆర్ఎస్‌కి మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సోమవారం రాజీనామా చేశారు. ఆ రాజీనామా లేఖను ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు పంపారు. ఆ లేఖలో ఆయన కీలక విషయాలను ప్రస్తావించారు. పార్టీకి కు రాజీనామా నిర్ణయం అంత ఈజీగా తీసుకున్నది కాదన్నారు. ఎంతో ఆలోచించి.. ఎన్నో విషయాలను పరిగణలోకి తీసుకుని అనంతరం బాధతో పార్టీని వీడుతున్నట్లు– ఆ లేఖలో పేర్కొన్నారు. అయితే గత రెండు దశాబ్దాలుగా కేసీఆర్ నాయకత్వంలో పని చేయడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఆ సమయంలో తాను ఎన్నో విషయాలు నేర్చుకున్నానని పేర్కొన్నారు. కేసీఆర్ వల్లే తాను ఈ స్థాయికి వచ్చానని స్పష్టం చేశారు. కష్ట సమయంలో పార్టీని వీడడం బాధగా ఉన్నా.. భవిష్యత్తు కోసం తప్పడం లేదంటూ ఆ లేఖలో గువ్వల బాలరాజు వివరించారు. మరోవైపు.. గువ్వల బాలరాజు ఆడియో అంటూ ఒక కథనం మీడియా, సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. అదీకాక మరికొద్ది రోజుల్లో భారతీయ జనతా పార్టీ కండువా కప్పుకోనున్నారన ప్రచారం సాగుతోంది. ఆయనతో పార్టీ బీఆర్ఎస్ పార్టీని వీడిన మాజీ ఎమ్మెల్యేలు ఇద్దరు సైతం గువ్వల బాలరాజు బాటలోనే నడవనున్నారనే ఒక చర్చ సైతం సాగుతోంది. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా బాలరాజు ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఆ పదవికి సైతం ఆయన రాజీనామా చేశారు.


## బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్లు **1. శ్రీ. అనుగు సుధాకర్ రెడ్డి** తండ్రి అనుగు రాజి రెడ్డి **2. శ్రీ. అనుగు శ్రీకాంత్ రెడ్డి** తండ్రి అనుగు సుధాకర్ రెడ్డి యొక్క క్రింద పేర్కొన్న ఆస్తి షెడ్యూల్‌కు సంబంధించిన SRO, సంగారెడ్డి వద్ద ఒరిజినల్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ (లింక్) డాక్యుమెంట్స్. నెం. **1343/1981**, తేదీ: **27-04-1981, 3168/1990**, తేదీ: **09-08-1990 మరియు 1272/1995**, తేదీ: **08-03-1995**, వాటిని పోగొట్టుకోవడం జరిగింది. పైన పేర్కొన్న పత్రాలు ఎవరికైనా దొరికితే వాటిని క్రింద పేర్కొన్న కార్యాలయానికి తెలియజే యవచ్చు / అప్పగించవచ్చు. ఇంకా నా క్లయింట్ షెడ్యూల్‌లో పేర్కొన్న ఆస్తిని తనఖా పెట్టడం ద్వారా రుణం పొందాలను కుంటున్నారు. పేర్కొన్న లావాదేవీపై ఎవరికైనా ఏదైనా క్లెయిమ్ / ఆసక్తి / వివాదం ఉంటే, ఈ ప్రచురణ తేదీ నుండి 7 (ఏడు) రోజులలోపు దిగువ సంతకందారునికి తెలియజేయవచ్చు, లేకుంటే, తదుపరి క్లెయిమ్‌లు / అభ్యంతరాలు స్వీకరించబడవు మరియు నా క్లయింట్ ముందుకు కొనసాగుతారు.

**ఆస్తి షెడ్యూల్**

సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు పట్టణం మరియు మండలం(GHMC కింద)లోని శ్రీ నగర్ కాలనీ, సర్వే నెం. 428, ప్లాట్ నెం. 93 లో ఇం.నం. **12-133/3** (PTIN నం. 1131200369) లో నిర్మించబడిన నివాస గృహం విస్తీర్ణం **200.00 చదరపు గజాలు** లేదా 167.2 చదరపు మీటర్లు, గ్రౌండ్ ఫ్లోర్‌లో 1700 చదరపు అడుగుల నిర్మాణ ప్రాంతం, మొదటి అంతస్తులో 1700 చదరపు అడుగులు మరియు రెండవ అంతస్తులో 1700 చదరపు అడుగులు, అంటే మొత్తం భూమి విస్తీర్ణం 5100 చదరపు అడుగులలో ఉన్న యావదాస్తి, మరియు సరిహద్దు: **ఉత్తరం:** ప్లాట్ నెం. 108 లోని ఇల్లు, **దక్షిణం:** 30 వైడ్ రోడ్, **తూర్పు:** ప్లాట్ నెం. 92 లోని ఇల్లు, **పశ్చిమం:** ప్లాట్ నెం. 94 లోని ఇల్లు.

**పి. సంతోష్ కుమార్, అడ్వకేట్**
**#1-8-506/2/A/1, అద్నాన్ ఛాంబర్స్,**
**ప్రకాష్‌నగర్, బేగంపేట్,**
**సికింద్రాబాద్ - 500016.**
**మొబైల్: 09440067560**



**ICICI Home Finance** | కార్పొరేట్ ఆఫీస్: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ICICI HFC టవర్, అంధేరి - కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబై- 400059, ఇండియా

బ్రాంచ్ ఆఫీస్: 2వ అంతస్తు, ప్లాట్ నం. 141, విడిఓ కాలనీ, గట్టయ్య సెంటర్, ఖమ్మం-507001. బ్రాంచ్ ఆఫీస్: సరయు ప్లాజా, షాప్ నం.2-10-874/2/సి, మొదటి అంతస్తు, వడ్డేపల్లి విలేజ్, సుబేదారి, బ్యాంక్ కాలనీ, హన్మకొండ, వరంగల్, తెలంగాణ-506001, బ్రాంచ్ ఆఫీస్:డి.నం:16-11-20/6/6/1/1, మొదటి అంతస్తు, టివి టవర్ ఎదురుగా, మలక్‌పేట్, మూసారాంబాగ్ మెట్రో స్టేషన్ దగ్గర, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్-తెలంగాణ-500036

**[రూల్ 8(6)కి సంబంధించిన నిబంధనను చూడండి] స్థిరాస్తుల అమ్మకపు నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002రూల్ 8(6)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 అనుసరించి స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖాగా/ఛార్జ్ చేయబడిందని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకోవడం జరిగింది, ఇవ్వబడిన సంక్షిప్త వివరాల ప్రకారం, **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితే ఉందో అది"** అనే వాటిపై విక్రయించబడతాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టపరమైన వారసుల పేరు లోన్ అకౌంట్ నం. | సెక్యూర్డ్ అసెట్(లు)కు తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్, ఇంకా ఏవైనా | మొత్తం బకాయి | రిజర్వ్ ధర / ఎర్నెస్ట్ మని డిపాజిట్ | ప్రాపర్టీ తనిఖీ తేదీ మరియు సమయం | వేలం తేదీ & సమయం | వేలం తేదీకి ఒక రోజు ముందు | SARFAESI స్టేజి |
|---|---|---|---|---|---|---|---|---|
| (ఎ) | (బి) | (సి) | (డి) | (ఇ) | (ఎఫ్) | (జి) | (హెచ్) | (ఐ) |
| 1. | ఎస్ ఎన్ ఎస్టేట్స్ (రుణగ్రహీత) శ్రీనివాస రావు కొంగర (సహ-రుణగ్రహీత) నీరజ కొంగర (సహ-రుణగ్రహీత) Lan No. LHKHA0001267858/ NHKHA0000126785 | సర్వే నం. 29, ప్లాట్ నం. 38 & 39 పార్ట్, ఇం.నం. 1-8-89, 90 & 91, జూబ్లిపుర, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్, ఖమ్మం జిల్లా, ఖమ్మం-507001. | రూ. 6,15,73, 748.00 జులై 30, 2025 | రూ. 12,03, 80,580/- / రూ. 1,20, 38,058/- | ఆగస్టు 14, 2025 ఉ॥ 11:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | ఆగస్టు 22, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | ఆగస్టు 21, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 2. | చింతభట్ల రాజరాజేశ్వర స్మిత (రుణగ్రహీత) ఇందుర్తి ప్రవీణ్‌కుమార్ (సహ-రుణగ్రహీత) నీరజ కొంగర (సహ-రుణగ్రహీత) Lan No. LHWNL00001337704 | తెలంగాణలోని, ఆదిలాబాద్, మంచిర్యాల జిల్లా, మంచిర్యాల పట్టణం, సర్వే నం. 436, ఫ్లాట్ నం. 503, 4వ అంతస్తు, "సిద్ధి నిలయం" అపార్ట్‌మెంట్స్ ఇం.నం. 18-21/2-1, యొక్క యావత్తు. | రూ. 23,39, 510.00 జులై 30, 2025 | రూ. 27,84, 555/- / రూ. 2,78, 456/- | ఆగస్టు 14, 2025 ఉ॥ 11:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | ఆగస్టు 22, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | ఆగస్టు 21, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |
| 3. | లావుడ్య సంతోష్‌కుమార్ (రుణగ్రహీత) లావుడ్య శర్మ (సహ-రుణగ్రహీత) Lan No. LHDSK00001529328/ LHDSK00001529329 | ఇంటి నం. 1 99 (గ్రామకంతం) 2 బిహెచ్‌కె కండ్లకుంట తాండ విలేజ్ మర్యాల రెవెన్యూ బొమ్మల రామారం మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా హైదరాబాద్ తెలంగాణ-507146 | రూ. 79,18, 38.00 జులై 30, 2025 | రూ. 18,73, 199/- / రూ. 1,87, 320/- | ఆగస్టు 14, 2025 ఉ॥ 11:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | ఆగస్టు 22, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | ఆగస్టు 21, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ వాల్యూట్రస్ట్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (URL Link-https://BidDeal.in) లో నిర్వహించబడుతుంది. తనఖాదారులు/ నోటీసుకు ఆగస్టు 21, 2025 సాయంత్రం 05:00 గంటలలోపు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించడానికి చివరి అవకాశం ఇవ్వబడింది. లేనట్లయితే ఈ సెక్యూర్డ్ అసెట్స్ పై షెడ్యూల్ ప్రకారం విక్రయించబడతాయి.
కాబోయే బిడ్డర్(లు) ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో ఆగస్టు 21, 2025 సా॥ 4:00 గం॥లలోపు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) RTGS/డిమాండ్ డ్రాఫ్ట్ (DD) (కాలమ్ ఇ ని చూడండి) సమర్పించాలి. కాబోయే బిడ్డర్(లు) తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఫారమ్ & బిడ్ నిబంధనలు మరియు షరతుల ఫారమ్ యొక్క సంతకం కాపీని కూడా ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో ఆగస్టు 21, 2025న సాయంత్రం 05:00 గంటలలోపు సమర్పించాలి. ఆర్టికల్ పైన పేర్కొన్న బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో చెల్లించవలసిన "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్. - వేలం"కు అనుకూలంగా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ డిమాండ్ డ్రాఫ్ట్ (DD) ఉండాలి.
తనిఖీ, వేలం లేదా టెండర్ల సమర్పణ యొక్క నిబంధనలు మరియు షరతులకు సంబంధించి ఏవైనా మరిన్ని వివరణల కోసం, దయచేసి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ని 9920807300లో సంప్రదించండి.
అధీకృత అధికారికి ఇతర కారణాలను అందించకుండా ఏదైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు ఉంది. విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://www.icicihfc.comని సందర్శించండి.

తేదీ : ఆగస్టు 07, 2025
ప్రదేశం : ఖమ్మం, ఆదిలాబాద్, హైదరాబాద్

**అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
CIN Number:- U65922MH1999PLC120106



Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality

# కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

నం.12-13-416, 3వ అంతస్తు, మణి మాన్షన్, స్ట్రీట్ నం:1, తార్నాక, హైదరాబాద్ 500 017, టెలి: 040-27005553
web: www.canfinhomes.com CIN No : L85110KA1987PLC008699 e-mail: taranaka@canfinhomes.com Ph : 7625079156

## డిమాండ్ నోటీస్

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(2) క్రింద (సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 (రూల్స్) రూల్ 3తో చదవబడిన సర్ఫేసీ యాక్ట్ ప్రకారం)**

కింద సంతకందారు, SARFAESI చట్టం కింద, కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్షన్ 13(12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని, సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు జారీ చేశారు, ఇక్కడ జాబితా చేయబడిన రుణగ్రహీతలు/హామీదారులు (ఇక్కడ తర్వాత చెప్పబడిన రుణగ్రహీతలుగా సూచిస్తారు) నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించాలని కోరడం జరుగుతుంది. పైన పేర్కొన్న నోటీసు పోస్టల్ అధికారులచే డెలివరీ చేయబడకుండా తిరిగి ఇవ్వబడింది / రుణగ్రహీతలకు చేరలేదు. అందువల్ల కంపెనీ చాలా జాగ్రత్తగా డిమాండ్ నోటీసు యొక్క ఈ ప్రచురణను అమలు చేస్తోంది (నియమం 3(1) నిబంధనల ప్రకారం). కాబట్టి, కింద సంతకందారు, ఈ నోటీసులను ఆ చట్టం ప్రకారం, చెప్పిన రుణగ్రహీతల చివరిగా తెలిసిన చిరునామాల ప్రాంగణంలో అతికించారు. **రుణం యొక్క చెల్లింపుకు భద్రతగా, క్రింద వివరించిన విధంగా సంబంధిత వ్యక్తులు కింది ఆస్తులను కంపెనీకి తనఖా పెట్టారు.**

| క్ర. సం. | రుణగ్రహీతలు/గ్యారంటర్ల పేర్లు చిరునామాతో | డిమాండ్ నోటీస్ ప్రకారం క్లెయిమ్ చేసిన అమౌంట్ | సెక్యూర్డ్ అసెట్స్ వివరణ | NPA తేదీ / డిమాండ్ నోటీసు తేదీ |
|---|---|---|---|---|
| 1. | 1. **శ్రీ యెంపల రవీంద్ర రెడ్డి** తండ్రి యెంపల్ల రామచంద్ర (దరఖాస్తుదారు) ఇం.నం 1-191, కుంట్లూర్ గ్రామం, హయత్ నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ, 501505. మొ: 9912929284. **2.శ్రీమతి అనుగు సంధ్యా రాణి భర్త రవీంద్ర రెడ్డి** (సహ దరఖాస్తుదారు) ఇం.నం.1-191, కుంట్లూరు గ్రామం, హయత్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-501505, మొ: 9618258936 **3. శ్రీ జి సాయి సత్యం** తండ్రి జి యెల్లయ్య (హామీదారు) ఇం.నం. 2-41, ఆదిభట్ల, ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-501510 మొ-9912369692. | బకాయి మొత్తం రూ. 21,15,577/- (రూపాయలు ఇరవై ఒక లక్షల పదిహేను వేల ఐదు వందల డెబ్బై ఏడు మాత్రమే) | తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, రిజిస్ట్రేషన్ ఉప జిల్లా: హయత్‌నగర్ కింద, అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండలం, పెద్ద అంబర్‌పేట మునిసిపాలిటీ కింద, కుంట్లూర్ గ్రామం, సర్వే నెం.87లో ప్లాట్ నెం.8 (ఉత్తర భాగం), 133.5 చదరపు గజాల విస్తీర్ణం లేదా దాని 111.61 చదరపు మీటర్లకు సమానం, మరియు సరిహద్దులు: - ఉత్తరం: ప్లాట్ నెం.7, దక్షిణం: ప్లాట్ నెం.8 (దక్షిణ భాగం), తూర్పు: 25 అడుగుల వెడల్పు రోడ్డు, పశ్చిమ: ప్లాట్ నెం.13. | 29/07/2025 / 05/08/2025 |
| 2. | 1. **శ్రీ సుక్క సాయినాథ్** తండ్రి సుక్క వెంకటేశ్వర్ రావు (దరఖాస్తుదారు) ఇ.నం. 18-6-650/1, లాల్‌దర్వాజ, కుమార్ సైకిల్‌టాక్స్ దగ్గర, చార్మినార్, హైదరాబాద్, తెలంగాణ, 500053, మొ. 7660027569. **2. శ్రీ సుక్క మనీష్ కుమార్** తండ్రి సుక్క వెంకటేశ్వర్ రావు (సహ-దరఖాస్తుదారు) ఇం.నం. ఇ.నం. 18-6-650/1, లాల్‌దర్వాజ, కుమార్ సైకిల్‌టాక్స్ దగ్గర, చార్మినార్, హైదరాబాద్, తెలంగాణ, 500053, మొ. 7660027569. **3. శ్రీ ఎస్ కిరణ్‌కుమార్** తండ్రి ఎస్ కృష్ణమూర్తి (హామీదారు) ఇ.నం. 18-3-654/బి/4, గణేష్ నగర్, లాల్‌దర్వాజ, హైదరాబాద్, తెలంగాణ-500053, మొ-8341166428 | బకాయి మొత్తం రూ. 25,60,915/- (రూపాయలు ఇరవై ఐదు లక్షల అరవై వేల తొమ్మిది వందల పదిహేను మాత్రమే) | తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్‌లోని లాల్‌దర్వాజ, వార్డ్ నెం.18 & బ్లాక్ నెం.6లో, మున్సిపల్ నం. 18-6-650/1(కొత్తది) 18-6-650 (పాతది), మొత్తం ప్లింత్ ఏరియా 1500 చ.అడుగుల ఆర్‌సిసి (750 చ. అ. గ్రౌండ్ ఫ్లోర్‌లో మరియు 750 చ.అ. మొదటి అంతస్తులో) 87.22 చదరపు గజాలు లేదా 72.92 చదరపు మీటర్లకు సమానమైన విస్తీర్ణంలో ఉన్న ఇంటి భాగంలో 2/4వ అవిభక్త వాటా కలిగిన యావత్తు మరియు సరిహద్దులు:- ఉత్తరం: ఇం.నెం.18-6-650, దక్షిణం:పొరుగువారి ఆస్తి, తూర్పు: లేన్, పడమర: పొరుగువారి ఇల్లు. | 29/07/2025 / 05/08/2025 |
| 3. | 1. **శ్రీ జలిగామ నరేష్ గౌడ్** తండ్రి నరసింహ గౌడ్ జలిగామ (దరఖాస్తుదారు) ఇం.నం. 7-896/1/ఎ, సుభాష్ నగర్, హనుమాన్ టెంపుల్ దగ్గర, ఐడిఏ జీడిమెట్ల, కుత్బుల్లాపూర్, రంగారెడ్డి, తెలంగాణ, 500055. మొ-8790321228 /8686448384, **2. శ్రీ జలిగామ నరసింహ గౌడ్** తండ్రి జలిగామ లక్ష్మణ్‌గౌడ్ (సహ దరఖాస్తుదారు) ఇం.నం. 7-896/1/ఎ, సుభాష్ నగర్, హనుమాన్ టెంపుల్ దగ్గర, ఐడిఏ జీడిమెట్ల, కుత్బుల్లాపూర్, రంగారెడ్డి, తెలంగాణ, 500055. మొ-9966221228. **3. శ్రీ జి నరేష్** తండ్రి గ్యార నర్సింహ (హామీదారు) ఇ.నం. 1-88, ధూలపల్లి గ్రామం, కుత్బుల్లాపూర్ మండలం, ధూలపల్లి, రంగారెడ్డి, తెలంగాణ-500014 మొ-9640585171 | బకాయి మొత్తం రూ.20,71,343/- (రూపాయలు ఇరవై లక్షల డెబ్బై ఒక వేల మూడు వందల నలభై మూడు మాత్రమే) | తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, కూకట్‌పల్లి మునిసిపాలిటీ, బాలానగర్ మండలం కింద, పాత గ్రామం (హరిజన్ బస్తీ) బాలానగర్ వద్ద 177.15 చదరపు గజాలు లేదా 148.09 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఇంటి నెం.2-114, (6-2-114) (గ్రామ్ కంటమ్) ఉంది మరియు సరిహద్దులు: - ఉత్తరం: 14 అడుగుల వెడల్పు గల రోడ్డు దక్షిణం: కామన్ లేన్ మరియు పొరుగువారి ఇల్లు తూర్పు: ఎం. మల్లేష్ & రాజ్‌మౌలి ఇల్లు పడమర: పి. కృష్ణ ఇల్లు | 29/07/2025 / 05/08/2025 |
| 4. | 1. **శ్రీ డింగరి శ్రీరామ్** తండ్రి డింగరి శ్రీనివాస్ (దరఖాస్తుదారు) ఇం.నం.6-54-004, 1వ అంతస్తు, మారుతి అపార్ట్‌మెంట్స్ ఫ్లాట్ నెం.107, పాత బోవెన్‌పల్లి, స్పెన్సర్స్ దగ్గర, హైదరాబాద్, తెలంగాణ, 500011. మొ-6300112986. **2. శ్రీమతి డింగరి రమ** భర్త శ్రీనివాస చారి డింగరి (సహ దరఖాస్తుదారు) ఇం.నం.6-54-004, 1వ అంతస్తు, మారుతి అపార్ట్‌మెంట్స్ .ఫ్లాట్ నం.107, పాత బోవెన్‌పల్లి, స్పెన్సర్స్ దగ్గర, హైదరాబాద్, తెలంగాణ, 500011.మొ 9391425889 **3. శ్రీమతి అసూరి సత్యనారాయణ** భర్త అసూరి వెంకట కృష్ణయ్య (గ్యారంటర్) గృహం 1-123, బి సి కాలనీ, సుంకేసుల, కర్నూలు, కొత్తకోట, ఆంధ్రప్రదేశ్, 518466. | బకాయి మొత్తం రూ.30,81,523/- (రూపాయలు ముప్పై లక్షల ఎనభై ఒక వేల ఐదు వందల ఇరవై మూడు మాత్రమే) | తెలంగాణ రాష్ట్రంలోని సికింద్రాబాద్ కంటోన్మెంట్, సికింద్రాబాద్ జిల్లా, సర్వే నెం. 6, 8 & 9లో ఫ్లాట్ బేరింగ్ నెం.9-5-151/1 (పాతది) మరియు కొత్త ఇల్లు నెం.9-5-235, ప్లాట్ నెం.1, ఫ్లాట్ బేరింగ్ నెం.107 వద్ద (PTIN No.PT06J57438062 ద్వారా అంచనా వేయబడింది), (S.C.B.No.6-54-004), మొదటి అంతస్తులో, "మారుతి అపార్ట్‌మెంట్స్" భవనంలో, 885 చదరపు అడుగుల బిల్ట్ అప్ ఏరియాతో (గ్రౌండ్ ఫ్లోర్‌లో కార్ పార్కింగ్), 18 చదరపు గజాల విస్తీర్ణంలో అనుపాత అన్‌డివైడెడ్ వాటాతో, మొత్తం భూమిలో 844 చదరపు గజాలు,, యావత్తు మరియు సరిహద్దులు: - ఉత్తరం: ఓపెన్ టు స్కై, సౌత్: కారిడార్ ; ఫ్లాట్ నెం.109 తూర్పు: ఫ్లాట్ నెం.106 పశ్చిమం: ఫ్లాట్ నెం.108 | 29/07/2025 / 05/08/2025 |
| 5. | 1. **శ్రీ బైగళ్ళ నిరంజన్** తండ్రి బైగల పోచయ్య (దరఖాస్తుదారు) ఇం.నం. 9/5/151/1, సుల్తానల్వా, చంపాపేట్, సరూర్‌నగర్, రంగారెడ్డి, తెలంగాణ 500 079. మొ-9391682433 **2. శ్రీమతి బైగల అనురాధ** భర్త బైగళ్ళ నిరంజన్ (సహ దరఖాస్తుదారు) ఇం.నం. 9/5/151/1, సుల్తానల్వా, చంపాపేట్, సరూర్‌నగర్, రంగారెడ్డి, తెలంగాణ 500 079. మొ-9966242442 | బకాయి మొత్తం రూ.21,28,151/- (రూపాయలు ఇరవై ఒక లక్షల ఇరవై ఎనిమిది వేల ఒక వంద యాభై ఒకటిమాత్రమే) | తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, రిజిస్ట్రేషన్ ఉప జిల్లా, చంపాపేట్, ఎల్.బి. నగర్ మునిసిపాలిటీ కింద, సుల్తాన్వాల్వా, చంపాపేట్ గ్రామం, సరూర్‌నగర్ రెవెన్యూ మండలం, గ్రామకంఠం పాత గ్రామం, ఇం.నం. 9-5-151/1 (పాతది) మరియు 9-5-235 కొత్త ఇంటి స్థలం, 206 చదరపు గజాల విస్తీర్ణం, 172.24 చదరపు మీటర్లకు సమానం, ప్లింత్ ఏరియా 250 చదరపు అడుగుల A.C.C షీట్లు కలిగి ఇంటి యొక్క యావత్తు, మరియు సరిహద్దు:- ఉత్తరం: 10' వెడల్పు రోడ్డు దక్షిణం: పొరుగువారి ఇల్లు తూర్పు: 8' వెడల్పు రోడ్డు పశ్చిమం: పొరుగువారి ఇల్లు. | 29/07/2025 / 05/08/2025 |

* **పైన పేర్కొన్న తేదీ నుండి చెల్లింపు తేదీ వరకు అంగీకరించిన విధంగా ఒప్పంద రేట్ల ప్రకారం మరింత వడ్డీతో చెల్లించాలి.**
ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 60 రోజులలోపు పైన పేర్కొన్న మొత్తాన్ని దానిపై ఒప్పంద వడ్డీ రేటుతో చెల్లించాలని ఇందుమూలంగా మిమ్మల్ని కోరుతున్నాము, లేకుంటే దిగువ సంతకందారు పైన పేర్కొన్న సెక్యూరిటీని అమలు చేయడానికి SARFAESI చట్టం కింద చర్య తీసుకోవలసి ఉంటుంది. ఇంకా, సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేసుకోవడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8) నిబంధనలపై దృష్టి సారించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదారులను కోరడం జరుగుతుంది.

తేది: 06-08-2025, ప్రదేశం: హైదరాబాద్ | సం/- అధీకృత అధికారి, కెన్ ఫిన్ హోమ్స్ లి.

# అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు

చిట్యాల ఆగస్టు06(సాక్ష్యం):
చిట్యాల మండలంలోని వట్టిమర్తి, గుండ్రాంపల్లి,వెలిమినేడు,చిన్న కాపర్తి,ఉరుమడ్ల,ఎలికట్టే,తాళ్ల వెల్లంల గ్రామాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పలు అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ నకిరేకంటి సునీత మాట్లాడుతూ తల్లి పాల ప్రాముఖ్యత,తల్లి పాలు బిడ్డకు



ఎంత అవసరమో తెలియజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. తల్లిపాలతో బిడ్డకు అతి ముఖ్యమైన పోషకాలు లభిస్తాయని తల్లిపాలు బిడ్డ శరీరానికి, మెదడు కూడా పోషణను ఇస్తుందన్నారు. తల్లి పాలలో వున్న పోషక గుణాలు మరి ఏ ఇతర పాలల్లో వుండవని అందుకే బిడ్డ పుట్టిన అరగంటలో ముర్రుపాలు పట్టించాలని 6నెలల వరకు



తల్లిపాలనే ఇవ్వాలని 7వ నెల నుండి తల్లిపాలు ఇస్తూనే అదనపు ఆహారం అందివ్వాలని తెలిపారు. అలాగే పరిసరాల పరిశుభ్రత పాటించాలని, అపరిశుభ్రత వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో అందించే పౌష్టిక ఆహారాన్ని గర్భిణీలు బాలింతలు తప్పకుండా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం హేమలత, ఉపాధ్యాయురాలు సరస్వతి,ఏఎన్ఎం నాగరాణి,విజయ,మల్లేశ్వరి,రిబ్కా హేమలత,శ్రీలత,స్వరాజ్యం,ఎం పద్మ, శైలజ,నాగమణి, ఎస్ సరస్వతి,ఎం సాయి వాణి,అంగన్వాడీ టీచర్లు పి లక్ష్మమ్మ,బీ జంగమ్మ,బి ఇంధీర, పి అంజమ్మ, డి కలమ్మ,జి లలిత,జి ధనమ్మ, పి రేణుక,ఎం అండాలు,పి పద్మ,వి సునీత,వి ధనలక్ష్మి,బి నాగేంద్రమ్మ,యు మంగమ్మ,సరిత,బి విజయలక్ష్మి బి లింగమ్మ, కే హేమలత, ఏ,ఇందిర,బి అరుణ, ధనలక్ష్మి,నాగమణి ఆశా వర్కర్లు,బి పద్మ కె పుష్పలత, విజయ తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్ కళాశాలకు త్రీ మెన్ కమిటీ క్లీన్ చిట్

## కక్ష సాధింపు చర్యలతో ఆరోపణలు

కోదాడ ఆగస్టు 6 (సాక్ష్యం)
గత 15 సంవత్సరాలుగా పలువురు తన వ్యాపార విద్యాసంస్థలను అబాసు పాలు చేస్తూ తనను తన కుటుంబ సభ్యులను మానసిక హింసకు గురి చేస్తూ, హత్యాయత్నానికి ప్రయత్నించారని పారిశ్రామికవేత్త, కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ ఆరోపించారు. బుధవారం కిట్స్ కళాశాలలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2006లో కళాశాల నిర్వహణకు తప్పుడు అనుమతులు తెచ్చిన గింజల రమణారెడ్డి కే వి బి పి కుమార్ లు ఇప్పుడు తనపై తప్పుడు దృవపత్రాలతో కళాశాల అనుమతి తెచ్చానని తమ కళాశాలను అభాసుపాలు చేస్తున్నారని ఆరోపించారు. తాను ఏఐసీటీఈ కి తప్పును




సరిదిద్ది వాస్తవ దృపత్రాలను సమర్పించాన ని అయినప్పటికీ తనపై వ్యక్తిగతంగా కక్ష సాధిస్తూనే ఉన్నారని పేర్కొన్నారు. గతంలో కాంతారావు పై జరిగిన దాడిలో తన ప్రమేయం లేకున్నప్పటికీ కేసులో ఇరికించారని పేర్కొన్నారు. మహిళ ఇంజనీరింగ్ కళాశాలను నిబద్ధతగా నిర్వహిస్తున్నానని. ఉమ్మడి జిల్లాలో ఎక్కడా లేనివిధంగా ప్రతి సంవత్సరం నూరు శాతం సీట్లు భర్తీ కావడమే ఇందుకు నిదర్శనం అన్నారు. తనపై వ్యక్తిగత ఆర్థిక ఆరోపణలు చేస్తున్న గింజల రమణారెడ్డి కే వి బి పి కుమార్, వెంపటి వెంకటేశ్వరరావు లు తమ వద్ద ఉన్న ఆధారాలతో నిజాయితీగల మధ్యవర్తుల సమక్షంలో సమస్యను పరిష్కరించుకునేందుకు గురు, శుక్రవారం లో కోదాడలోని తన మిల్లు ఆవరణలో కుటుంబ సమేతంగా సిద్ధంగా ఉన్నానని విలేకరులకు స్పష్టీకరించారు. గురువారం వెంపటి వెంకటేశ్వరరావు సంబంధిత వ్యాపారాలకు సంబంధించిన గతంలో పెద్దమనుషులుగా వ్యవహరించిన వారితో, శుక్రవారం రమణారెడ్డి సంబంధిత సంస్థలకు సంబంధించి గతంలో పెద్దమనుషుల గా వ్యవహరించిన వారితో రావాలన్నారు.

# రీ సర్వే పైలెట్ ప్రాజెక్టుతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

## రిసర్వే ప్రాజెక్టులో అన్ని రికార్డులు జియో ట్యాగింగ్ చేయాలి: జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

సాక్ష్యం న్యూస్ సదాశివపేట:
సంగారెడ్డి జిల్లాభవిత కేంద్రానికి ప్రత్యేక అవసరాల విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరయ్యాలా చూడాలి షాహేద్ నగర్ గట్టుపల్లి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రీ సర్వే పైలెట్ ప్రాజెక్టు పురోగతిపై



ఆచార్య జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పించిన కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్లకు ఇసుకపురత రాకుండా చూడాలి అందోల్ ఆర్డిఓ కార్యాలయం భవిత సెంటర్లను తనిఖీ చేసిన కలెక్టర్ భూముల రి సర్వే పైలట్ ప్రాజెక్టుతో భూ సమస్యలన్నీ శాశ్వతంగా పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ పి . ప్రావిణ్య అన్నారు. బుధవారం అందోల్ ఆర్డీవో కార్యాలయాన్ని సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ జిల్లా అధికారి ఐనేష్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ భూముల రి సర్వే కోసం ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా జిల్లాలోని ఆందోల్ డివిజన్ వట్పల్లి మండల పరిధిలోని కలెక్టర్ సమీక్ష జరిపారు. రిసర్వే పైలెట్ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత తుది రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. పహానిలు, మోకాపై ఉన్న రైతుల వివరాలు, ల్యాండ్ అక్యుపేషన్ ప్రక్రియ భూముల రీమార్కులు వంటి అంశాలపై మినిట్ స్థాయిలో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. పైలట్ ప్రాజెక్టు ద్వారా భూసంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులకు ఆదేశించారు . భవిష్యత్తులో భూముల విషయంలో ఉన్న సందిగ్ధతకు ఈ రిసర్వే ప్రాజెక్టు ఒక తుది నివేదికల నిలవాలని కలెక్టర్ సూచించారు. రిసర్వే కు సంబంధించిన అన్ని రికార్డులు జియో ట్యాగింగ్ చేయడం, భూహక్కుల వివరాలు డిజిటల్ రూపంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆర్ డి ఓ కార్యాలయానికి వచ్చిన ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారుఅందోల్ భవిత కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ అందోల్ ఆర్డీవో కార్యాలయం సందర్శన అనంతరం కలెక్టర్ ప్రావిణ్య అందోల్ లోని భవిత కేంద్రాన్ని సందర్శించారు ఈ సందర్శనలో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు భవిత కేంద్రంలోని పిల్లలకు అందిస్తున్న వైద్య విద్య రవాణా పునరావా స పరికరాల వంటి సౌకర్యాల వివరాలను సమీక్షించారు. బోధనా విధానాన్ని,విద్యార్థుల హాజరు రిజిస్టబు పట్టికను ఆహార నాణ్యతను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.భవిత కేంద్రానికి విద్యార్థులు రెగ్యులర్ గా హాజరయ్యేలా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఫిజియోథెరపీ కౌన్సిలింగ్ స్పీచ్ తెరపి స్పెషల్ ఎడ్యుకేషన్ సపోర్టు లాంటి సేవలు సమర్థవంతంగా అందించాలని సూచించారు. ప్రతి విద్యార్థికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి వారి అభ్యసన ప్రగతిని తరచూ మూల్యాంకనం చేయాలన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆచార్య జయశంకర్ పాత్ర మరువలేనిది అందోల్ ఆర్డీవో కార్యాలయం లో నిర్వహించిన ఆచార్య జయశంకర్ జయంతి కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య పాల్గొన్నారు. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో పోరాడి మల్లికార్జున స్వస్థ సాధనకు ఆచార్య జయశంకర్ మార్గదర్శి గా నిలిచారన్నారు. రైతుల



కోసం నిరంతరం పోరాడిన ఆచార్య జయశంకర్ సేవలను ఈ సందర్భంగా ఆమె కొనియాడారు. ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించింది తెలంగాణ అభివృద్ధిలో ఆయన కలిగించిన ప్రేరణ గుర్తు చేశారు. సాండ్ బజార్ సందర్శించిన కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం అందోల్ డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సాండ్ బజార్ ను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఇసుక సరఫరా పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్లకు తగిన మోతాదులో ఇసుక అందించడంతో ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. అక్రమ రవాణాపై గట్టి చర్యలు తీసుకోని అవసరమైన కోట్ల డిమాండ్ కనుగొనండి ఇసుక సరఫరా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూమాధురి. జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్ సహాయ సంచాలకులు ఐనేష్ , ఆందోల్ ఆర్డీవో పాండు ఆందోల్ తాసిల్దార్ మధుకర్ రెడ్డి ఎంపీడీవో రాజేష్ కుమార్ ఐ ఈ ఆర్ పి అధికారి విజయ చారి రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన ఫలితాల కోసం దీర్ఘకాలిక ప్రణాళిక రూపొందించుకోవాలి

## ఇంటర్ విద్య జిల్లా ప్రత్యేక అధికారి ఒడ్డన్న

ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ ఆగస్టు 6:
ఇంటర్మీడియట్ 2025-26 విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ఫలితాలను సాధించడానికి ఇప్పటినుండే విద్య బోధనలో దీర్ఘకాలిక ప్రణాళికను రూపొందించి అమలు చేయాలని రాష్ట్ర ఇంటర్ విద్య బోర్డు జిల్లా ప్రత్యేక అధికారి శ్రీ దాసరి ఒడ్డెన్న ఆదేశించారు. బుధవారం నిజామాబాద్ జిల్లా ఇంటర్ విద్య కార్యాలయంలో జిల్లా ఇంటర్ విద్యాధికారి తిరుమలపూడి రవికుమార్ అధ్యక్షతన ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా ఇంటర్ విద్యా అధికారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా దాసరి ఓడ్డెన్న మాట్లాడుతూ,విద్య బోధన పై ప్రిన్సిపాల్ లు ఇప్పటినుండి ప్రత్యేక శ్రద్ధ వహించి దీర్ఘకాలిక ప్రణాళికను రూపొందించి అధ్యాపకులచే అమలు చేయించాలని ఆయన ఆదేశించారు.ఫిజిక్స్ లాగా అన్ని సైన్స్ సబ్జెక్టులలో తరగతులను నిర్వహించడంలోశ్రద్ధకనపరచాలని ఆయన ఆదేశించారు.మొదటి సంవత్సరం విద్యార్థుల ఆధార్ గుర్తింపు, బయోడేటా బోర్డు లాగిన్



లో నిక్షిప్తం చేయాలని సూచించారు.అపార్ గుర్తింపు లేని విద్యార్థులను గుర్తించి వెంటనే అపార్ నెంబర్ గుర్తింపుతో పాటు యుడైస్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మొదటి సంవత్సరం విద్యార్థుల పూర్తి సమాచారాన్ని ఇంటర్ బోర్డు లాగిన్ లో నిక్షిప్తం చేసే పనీ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు కళాశాలలో సమయపాలన పాటించడంలో ప్రిన్సిపాల్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఇంటర్ బోర్డు సూచించిన సెంట్రలైజ్డ్ టైం టేబుల్ ప్రకారము కళాశాల లో తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. కళాశాల ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నందున యూనిట్ టెస్టను పూర్తి చేసి, విద్యార్థుల ప్రతిభను గుర్తించి, చదువులో వెనకబడిన విద్యార్థుల పై అధ్యాపకులు శ్రద్ధ వహించేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈరోజు వరకు అడ్మిషన్ లు మొత్తం నాలుగున్నరవేలు మంది విద్యార్థులు చేరారని, పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులను ఇంకా కళాశాలలో చేర్పించడానికి అవకాశం ఉందని, ఈ విషయంపై ప్రిన్సిపాల్ ప్రత్యేక శ్రద్ధ వహించి అడ్మిషన్లను పెంచాలని సూచించారు. పేరెంట్స్ మీటింగ్ లు కూడా నిర్వహించాలని జిల్లా ఇంటర్ విద్యా ప్రత్యేక అధికారి ఆదేశించారు.కళాశాలలో విద్యార్థులు క్రీడా ప్రతిభను ప్రోత్సహించేందుకు క్రీడ సామగ్రి కొనుగోలు చేయాలన్నారు. విద్యార్థుల్లో వివిధ రంగాల్లో ఉన్న ప్రతిభ ను గుర్తించి వారి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని వివరించారు. ఇంటర్ బోర్డు కేటాయించిన నిధులను వినియోగించుకుని కళాశాలలో తరగతి గదుల మరమ్మతులు, ఫర్నిచర్ మరమ్మత్తులు, విద్యుత్ మరమ్మతులు పూర్తి చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్తదితరులుపాల్గొన్నారు.

# 19సంవత్సరాల లోపు పిల్లలందరికి ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయించాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ (సాక్ష్యం న్యూస్):
ఈ నెల 11న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం విజయవంతం చేయడంపై జిల్లా కలెక్టరేట్ లో వైద్య ఆరోగ్య, ఇతర శాఖల అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశంలో నులిపురుగుల నిర్మూలన కోసం 1 నుండి 19 సంవత్సరం లోపు వారందరికీ ఈ నెల 11 న ఆల్బెండజోల్ మాత్రలు తప్పకుండా వేయించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లావ్యాప్తంగా ఈ నెల 11 వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంపై డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ 1 నుండి 19 ఏళ్ల వయసున్న ప్రతి ఒక్కరికీ నులిపురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ మాత్రలను వైద్య ఆరోగ్యశాఖతో పాటు సంబంధిత ప్రభుత్వ విభాగాలు , ప్రైవేట్ పాఠశాలలు ,కళాశాలల యజమాన్యాలను ఆదేశించారు. పిల్లలలో నులిపురుగులు ఉండటం వలన వారిలో పోషకాహార లోపం ,రక్తహీనత ,ఆకలి మందగించడం తదితర ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయని, వీటివల్ల చదువుపై ఏకాగ్రత కోల్పోతారని అన్నారు.



సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండడం వల్ల పిల్లలలో ఈ సమస్యల నుండి చాలా వరకు మెరుగుదల కనిపించిందన్నారు. అన్ని పాఠశాలలు, హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాలలో ఈ మాత్రలు ఇవ్వబడతాయని ,బడి బయట పిల్లలకు కూడా ఈ కేంద్రాలలోనే మాత్రలు తప్పకుండా ఇప్పించాలన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రం ,పాఠశాల, కళాశాల కు ఒక అంగన్వాడీ కార్యకర్త ,ఆశా కార్యకర్త,ఏఎన్ఎం లను అనుసంధానం చేయాలని , రెసిడెన్షియల్ పాఠశాలలు కళాశాలలో ఉన్న ఏఎన్ఎంలు లేదా నర్సింగ్ ఆఫీసర్లు సంబంధిత ఇన్స్టిట్యూషన్ లో అందరికీ అందించాలన్నారు. జిల్లాలో ఒకటి నుండి 19 సంవత్సరంలోపు (2,35,000) పిల్లలు ఉన్నారన్నారు. రెసిడెన్షియల్ విద్యాసంస్థల రీజనల్ కోఆర్డినేటర్లను కార్యక్రమంలో భాగస్వాములుగా చేయాలన్నారు. ఈ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మాత్రల వలన ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావని, ఎలాంటి అపోహలు ఉండకూడదన్నారు. మండల స్థాయి సమావేశంలో సంబంధిత విభాగాలు, రెసిడెన్షియల్ విద్యాసంస్థల ఇన్చార్జిలను భాగస్వాములను చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు చేతుల శుభ్రత, మంచి ఆహార అలవాట్లు తదితర అంశాలపై అవగాహన కలిగించాలన్నారు. ఒక సంవత్సరం నుండి రెండు సంవత్సరాల వారికి సగం మాత్ర పొడిచేసి ఇవ్వాలని, రెండు సంవత్సరములు ఆ పై 19 సంవత్సరముల వారందరికీ ఒక పూర్తి మాత్ర నమిలి మింగించాలన్నారు..భోజనానంతరం వీరందరికీ మాత్రలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రోగ్రాం అధికారులు, ఆర్బీఎస్కే బృందాలు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తాయన్నారు. ఏదైనా కారణంతో 11 వ తేదీన మాత్రలు వేసుకోలేని వారికోసం 18వ తేదీన మాపప్ రౌండ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ మహేందర్ డీవార్మింగ్ కు సంబంధించిన అన్ని అంశాలను, యాక్షన్ ప్లాన్ ,మందులు , ఇతర అంశాలను అలాగే వివిధ డిపార్ట్మెంట్ల బాధ్యతలను వివరించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి, గణేష్ ,డిఆర్డిఓ మేన శ్రీను, జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి ,జిల్లా సంక్షేమ అధికారి జయంతి, సోషల్ వెల్ఫేర్ డీడీ నిర్మల, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి ప్రేమకళా, జిల్లా పంచాయత్ అధికారి లక్ష్మి రమాకాంత్, మైనారిటీ వెల్ఫేర్ అధికారి గౌస్ హైదర్, పీడియాట్రిక్ అసోసియేషన్ నుండి డాక్టర్ నవీన్, డెమో అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ లో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ వేడుకలు

మిర్యాలగూడ రూరల్ 06 ఆగస్ట్ (సాక్ష్యం న్యూస్ )
ప్రొఫైసర్ కొత్తపల్లి జయశకర్ చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించిన మిర్యాలగూడ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నేతలు ఈరోజు మిర్యాలగూడ పట్టణం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం



నందు తెలంగాణ సిద్ధాంతకర్త, తెలంగాణ రాష్ట్ర సాధన రూపశిల్పి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ గారి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జయశంకర్ సార్ గారు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అర్పించారు.. ఆనాడు మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ కు పలు సూచనలు చేస్తూ ఎప్పటికప్పుడు ఉద్యమ జ్వాలాన్ని నింపుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడానికి ప్రధాన భూమిక పోషించారని తెలిపారు .. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, అన్న భీమోజు నాగార్జున చారి, పెద్ది శ్రీనివాస్ గౌడ్, ఎండి ఇలియాస్ ఖాన్ ఎండి షోయబ్ ,పూనాటి లక్ష్మీనారాయణ, దైవ వెంకటేష్ ,గుడిసె దుర్గ ప్రసాద్, చిట్టి పోలు వెంకటేశ్వర్లు, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, జానకి రెడ్డి, సందేశ్ అంజన్ రాజు, తిరందాసు విష్ణు, మాలావత్ రవీందర్ నాయక్, ముని నాయక్, మన్నెం శ్రీనివాస్ రెడ్డి ,కొర్రపిడత లింగరాజు, పగిడిమర్రి నాగేంద్ర చారి ,గౌతమ్, జిడిఆర్ జానీ ,గౌటే కనకయ్య, పెరుమాళ్ళ శ్రీనివాస్, కొంచెం రాజ్ కుమార్, చిన్న నాయక్ ,షేక్ ఫయాజ్ తదితరులు ఉన్నారు.

## పర్వతాలను అభినందించిన హెచ్ సియు వీసీ బిజె రావు

దేవరకొండ, ఆగస్ట్ 6 (సాక్ష్యం)
పంబాల కులానికి ప్రత్యేకమైన సంప్రదాయ కళా రూపమైన పంబ కళపై నేరేడుగొమ్ము మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన పంబాల పర్వతాలు జరిపిన లోతైన పరిశోధనకు హైదరాబాద్



కేంద్రీయ విశ్వవిద్యాలయం నుంచి విశేష అభినందనలు లభించాయి. పంబాల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక స్థితిగతులను సాంప్రదాయ కళల దృష్టికోణంలో విశ్లేషిస్తూ, ఈ పరిశోధన నూతన కోణాన్ని ప్రతిపాదించింది. పంబ కళలను ప్రోత్సహించే కార్యక్రమాల ద్వారా పంబాల వంటి వెనుకబడిన కులాలకు ఆదాయ వనరులు కలిగే అవకాశం ఉందని, తద్వారా వారసత్వ కౌశల్యాలు కాపాడబడతాయని ఈ పరిశోధనలో పేర్కొనబడింది. ఆర్థిక స్థిరత పెరిగితే పౌష్టికాహార సమస్యలు తగ్గిపోతాయని, విద్యా అవకాశాలు పెరిగితే సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు. పట్టణీకరణ నేపథ్యంలో వంశ పారంపర్యంగా వస్తున్న కళలు రూపాంతరం చెందుతున్న పరిస్థితిలో, వాటిని రక్షించటం అత్యవసరమని ఈ పరిశోధన సూచిస్తోంది. ఈ పరిశోధనను పూర్తిగా పరిశీలించిన అనంతరం, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బి. జె. రావు .ఈ అధ్యయనం ప్రజల జీవనవిధానాన్ని, వారసత్వ కళలను అభివృద్ధి లక్ష్యాల దృష్టిలో నిలుపుతూ చేసిన అరుదైన ప్రయత్నం" అని ప్రశంసించారు. తెలుగు శాఖాధ్యక్షులు ప్రొఫెసర్ పిల్లలమర్రి రాములు . ఈ పరిశోధనను "సాంప్రదాయ కళల పరిరక్షణకు మార్గదర్శిగా నిలుస్తుంది" అని అభివర్ణించారు. పరిశోధనకు పర్యవేక్షకులుగా వ్యవహరించిన డా. దార్ల వెంకటేశ్వరరావు. ఈ అధ్యయనం "విచారశీల అధ్యయనాలకు ఓ మైలురాయి" అని అభిప్రాయపడ్డారు.

## ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి నివాళి అర్పించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

నారాయణఖేడ్ ఆగష్టు 06( సాక్ష్యం న్యూస్ ):
తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి



సందర్భంగా నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలో గల ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణ రాష్ట్ర అవతరణ కోసం ఆయన జీవితాన్ని త్యాగం చేశారని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్ మండల పార్టీ అధ్యక్షులు పరమేష్,మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్,పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్ మాజీ ఎంపీటీసీ లు ముజామిల్, భూపాల్, బక్షిరామ్, మండల పార్టీ యువత ఉపాధ్యక్షులు నర్సింలు ముదిరాజ్, నర్సింలు యాదవ్, అధ్యక్షులు మచ్చేందర్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు గోపాల్,నాయకులు సురేష్, అశోక్ రెడ్డి, గణపతి, తదితరులు ఉన్నారు.

## ఆగస్ట్ 15 న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలి: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి
( ఆగస్టు 6) సాక్ష్యం న్యూస్:
జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని ప్రజావాణి సమావేశ మందిరం లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి



సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్ కార్యాలయంలో యధావిధిగా జెండా వందనం ఉంటుందని, ముఖ్యమైన కార్యక్రమం మెదక్ పోలీస్ పరెడ్ గ్రౌండ్ లో వేదిక,వి.ఐ.పి.లు, అధికారులు,మీడియా,ఇతరులకు సీటింగ్ ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారిని ఆదేశించారు. పరేడ్ మైదానంలో త్రాగు నీరు,పారిశుధ్య ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.ముఖ్య అతిధి సందేశం రూపొందించేందుకు ఆయా శాఖలు సాధించిన ప్రగతి నివేదికలు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారికి పంపించాలని అన్నారు.పట్టణం లోని ముఖ్య కూడళు ,,ప్రభుత్వ కార్యాలయాలు విద్యుత్ దీపాలంకరణ తో అలరించాలని అన్నారు. వ్యవసాయ,ఉద్యాన,జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ, విద్యాశాఖ స్టాల్స్ ఆయా శాఖలు సాధించిన ప్రగతి ని తెలుపుతూ ఏర్పాటు చేయాలని అన్నారు.ఎస్.పి.పోలీస్ బందోబస్తు,గార్డ్ ఆఫ్ ఆనర్ ఏర్పాటు చేయాలని అన్నారు. పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని డి.ఈ.ఓ.ను ఆదేశించారు. ఆయా శాఖలు ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించేందుకు ప్రతి డిపార్ట్మెంట్ సంఖ్య,ప్రతిపాదిత ఉత్తమ పని తీరు కనపరిచిన ఉద్యోగుల వివరాలు కలెక్టరేట్ కార్యాలయం కు పంపించాలని అన్నారు.మెడికల్, ఏమర్జెన్సీ వైద్య సేవలు అందించేందుకు వైద్య బృదం ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు.నిరంతర విద్యుత్ సరఫరా, లైటింగ్,జనరేటర్ ఏర్పాటు చేయాలని ఎస్.పి.డి.సి.ఎల్.అధికారిని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్ డిఆర్ఓ భుజంగరావు, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మూడేళ్ల తర్వాత దిగుబడి... ముప్పై ఏళ్ల పాటు ఆదాయం

### జిల్లాలో 6వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట

### వరంగల్ జిల్లా ఉద్యాన అధికారి శ్రీనివాస రావు

వరంగల్ (సాక్ష్యం న్యూస్ ):
మొక్కలు నాటితే ముప్పై ఏళ్ల పాటు దిగుబడి వచ్చే ఆయిల్ పామ్ సాగుపై రైతుల్లో ఆసక్తి పెరుగుతోందని వరంగల్ ఉద్యాన అధికారి శ్రీనివాస్ రావు అన్నారు. ఈ మేరకు చెన్నారావుపేట మండలంలోని లింగాపురం గ్రామంలో బుధవారం అయిల్ తోటలను ఉ ద్యానశాఖ అధికారి తరుణ్ తో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొక్కల దగ్గరి నుంచి మార్కెటింగ్ దాకా ప్రభుత్వం సహకారం అందిస్తుండడంతో నర్సంపేట డివిజన్‌లో ప్రతి సంవత్సరం సాగు పెరుగుతోందన్నారు. వరంగల్ జిల్లాలో 6000 ఎకరాల్లో, నర్సంపేట డివిజన్‌లో 2200 ఎకరాల్లో ఇప్పటికే ఆయిల్ పామ్ సాగు విస్తరించిందని తెలిపారు. రైతులు ఈ పంటను సాగు చేయడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చాని వివరించి పలు సూచనలు చేశారు.

### సర్కారు ప్రోత్సాహం

దేశంలో వంటనూనెలల్లో ఎక్కువగా పామాయిల్ వాడుతున్న విషయం తెలిసిందే. అయితే డిమాండ్‌కు సరిపడా ఉత్పత్తి లేకపోవడంతో ప్రభుత్వం ఎక్కువగా విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటోంది. దేశీయంగా ఉత్పత్తి పెంచితే రైతులకు ఆదాయం పెరగడంతో పాటు దేశం ఆర్థికంగా ముందుకు వెళ్తుందన్న లక్ష్యంతో ఆయిల్ పామ్ సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగా నర్సరీల్లో ఒక్కో మొక్క రూ.193 ఉండగా, రైతుల నుంచి కేవలం రూ.20 మాత్రమే వసూలు చేస్తున్నారు. మిగతా రూ.173 (దాదాపు 90 శాతం)ను ప్రభుత్వమే చెల్లిస్తోంది. అంతేకాదు మొక్కలు నాటిన తర్వాత నిర్వహణ ఖర్చుల కింద ఎకరాకు రూ.4,200 చొప్పున నాలుగేళ్ల పాటు ప్రోత్సాహకంగా అందిస్తోంది.

### డ్రిప్‌పై సబ్సిడి:

డ్రిప్ ఇరిగేషన్ కింద సబ్సిడీపై 12.20 ఎకరాల వరకు డ్రిప్ సదుపాయం కల్పిస్తోంది. ఇందులో ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం, బీసీలకు 90 శాతం, ఓసీ రైతులకు ఐదు ఎకరాల వరకు 90 శాతం, ఐదెకరాలు దాటితే 80 శాతం వరకు సబ్సిడీ



ఇస్తోంది. అంతేకాదు, పంటను కొనుగోలు చేయడానికి జిల్లా కో అయిల్ కంపెనీలకు ప్రభుత్వమే కాంట్రాక్టు ఇస్తోంది.

### ఎకరాకు 10 నుంచి 15 టన్నుల దిగుబడి

ఆయిల్ పామ్ మొక్కలు ఎకరాకు 55 వరకు నాటుతారు. మూడేండ్లు పూర్తయిన తర్వాత నాలుగో యేడాది నుంచి దిగుబడి (4 నుంచి 6 టన్నులు) మొదలవుతుంది. ఐదో సంవత్సరంలో (8 నుంచి 10 టన్నులు), ఆరో సంవత్సరం నుంచి పూర్తిస్థాయిలో (10 నుంచి 15 టన్నులు) దిగుబడి లభిస్తుంది. ఈ దిగుబడి 30 నుంచి 35 ఏళ్ల వరకు కొనసాగుతుంది. ప్రస్తుతం టన్నుకు రూ.20,000 పలుకుతోంది. ఈ లెక్కన సరాసరిగా ఎకరాకు రూ.3 లక్షలు వచ్చినా, రూ.లక్ష ఖర్చులు పోనూ రూ.2 లక్షల వరకు ఆదాయం వస్తుంది. అంతేకాదు ఈ మొక్కల మధ్య కూరగాయలు, ఆకుకూరలను అంతర పంటలుగా వేసుకోవచ్చు. నాటు, టర్కీ, గిరిరాజ్ లాంటి కోళ్లు, పశువులను కూడా పెంచుకోవచ్చు.

### రైతులు ముందుకు రావాలి

ఆయిల్ పామ్ సాగు కోసం ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తోంది. సబ్సిడీ కింద మొక్కలు, డ్రిప్ ఇరిగేషన్ అందించడమే కాకుండా, నాలుగేళ్ల పాటు నిర్వహణ ఖర్చులు కూడా ఇస్తోంది. నర్సంపేట డివిజన్‌లో( ఖానాపూర్ 380 , చెన్నరావుపేట390, నెక్కొండ390) గత మూడేళ్లలో ఎకరాల్లో ఈ పంట సాగు చేశారు. ఫీల్డ్ విజిట్ చేసి సహకారం అందిస్తున్నామని తెలిపారు.

### వరికి పత్తికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్:

, "రైతులు వరి, పత్తి వంటి సాంప్రదాయ పంటల మీదనే ఆధారపడకుండా పంటల మార్పిడిపై దృష్టి సారించాలి. ఆయిల్ పామ్ అనేది వరి, పత్తికి ఒక మంచి ప్రత్యామ్నాయ పంట. తక్కువ నీటితో, తక్కువ శ్రమతో ఎక్కువ ఆదాయం ఇచ్చే పంట ఇది. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, ప్రోత్సాహకాలు సద్వినియోగం చేసుకుని రైతులు ఆయిల్ పామ్ సాగు వైపు మొగ్గు చూపాలి. ఇది రైతులకు ఆర్థికంగా మరింత భద్రతను ఇస్తుంది. పంట దిగుబడికి, మార్కెటింగ్‌కు కూడా ప్రభుత్వమే పూర్తి సహాయ సహకారాలు అందిస్తుంది" అని అన్నారు.

## ట్రాక్టర్ ను దగ్ధం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు

ఖానాపురం ఆగష్టు6 (సాక్ష్యం న్యూస్ ) :
ఖానాపురం మండలంలోని మనుబోతులగడ్డ బీఆర్ఎస్ గ్రామ పార్టీ నాయకులు బానోత్ ఈర్యా నాయక్ స్వరాజ్ ట్రాక్టర్ ను మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు దగ్ధం చేశారు. ఇంతకుముందు ఇదే గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ట్రాక్టర్ నిప్పుతో అంటించినారు. ఇది ఎవరో కావాలని వారిని టార్గెట్ చేసి ఆర్థికంగా దెబ్బ కొట్టాలని చూస్తున్నారని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.
విషయం తెలుసుకున్న ఖానాపురం మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు ఈర్యానాయక్ ని పరామర్శించి ఖానాపురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి ఎస్ ఐ తో మాట్లాడి దీనికి బాధ్యులైన వారిని వీలైనంత తొందరలో పట్టుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మనుబోతులగడ్డ మాజీ సర్పంచ్ వల్లెపు సోమయ్య, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వల్లెపు శ్రీను, మాజీ ఎంపీటీసీ పూలు నాయక్, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు తేజావత్ బాలు నాయక్, మాజీ కో ఆప్షన్ ఎస్.కె మస్తాన్, సొసైటీ డైరెక్టర్ ఆబోతు అశోక్ ఎస్.కె నాగుల్ మీరా, శివరాత్రి కుమార్, లాలు కిస్టు ఈర్యానాయక్, డోలి నరసింహ , బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



## నేతన్నలకు ముఖ్యమంత్రి చేనేత దినోత్సవ శుభాకాంక్షలు

హైదరాబాద్(సాక్ష్యం న్యూస్):
చేనేత రంగానికి, నేతన్నల కుటుంబాలకు పూర్వ వైభవం తీసుకువచ్చే దిశగా ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం(ఆగష్టు 7) సందర్భంగా నేతన్నలకు ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలిపారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం ఎంత ప్రాధాన్యత ఇస్తున్నదో, అంతే ప్రాధాన్యత నేతన్నలకు ఇస్తున్నదని చెప్పారు. చేనేత కార్మికుల పాత బకాయిలు విడుదల చేయడంతో పాటు, చేనేత కార్మికులకు లక్ష రూపాయల వరకు ఉన్న రుణాలు మాఫీ చేయడం జరిగిందని చెప్పారు. చేనేత కార్మికుల సమగ్రాభివృద్ధికి తెలంగాణ చేనేత అభయ హస్తం పథకం, తెలంగాణ నేతన్న పొదుపు , నేతన్న బీమా, తెలంగాణ నేతన్నకు భరోసా వంటి వినూత్న కార్యక్రమాలు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు.

## నర్సాపూర్ రెడ్డిపల్లి పీహెచ్ సీ వైద్య సేవలు బేష్

సాక్ష్యం న్యూస్ ( ఆగస్టు 6), మెదక్ జిల్లా ప్రతినిధి:
నర్సాపూర్ రెడ్డి పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నారని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని వేగం పెంచాలని, సత్ఫలితాలను ఇచ్చే దిశగాప్రత్యేక పాశుద్ధ్య కార్యక్రమాలు కొనసాగుతు



న్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. నర్సాపూర్ రెడ్డిపల్లి గ్రామం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన. పరిశీలించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఓపి రిజిస్టర్ డెలివరీ రిజిస్టర్, మందుల స్టాక్ వివరాలు, సుదీర్ఘంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ. పురోగతిని పరిశీలించి త్వరితగతిన ఇండ్లు నిర్మించుకోవాలని ప్రభుత్వం దశలవారీగా బిల్లు జమ చేస్తారని సొంతింటి కల నెరవేర్చుకోవాలని లబ్ధిదారులకు . పలు సూచనలు చేశారు. అనంతరం రెడ్డిపల్లి గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను కలెక్టర్ పరిశీలించి డ్రై డే యాక్టివిటీ పటిష్టంగా అమలు కావాలని నీరు నిలవ ఉ ండకూడదని, దోమలు లార్వాలు వృద్ధి చెందకూడదని, మలేరియా డెంగ్యూ జిల్లాలో దరిదాపులు కూడా రాకూడదని ప్రజారోగ్యాన్ని రక్షించడంలో నిరంతరం శ్రమించాలన్నారు. నీరు నిల్వ ఉన్న పాత టైర్లు, గోళాలు, ఆయన పరిశీలించి దగ్గరుండి వాటిని కాళీ చేయించారు. క్యూలెక్స్ ఎనాపిల్స్ దోమల వల్ల మలేరియా డెంగ్యూ జ్వరాలు . సోకుతాయని తగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి , ఎంపీడీవో ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## వరంగల్ బస్టాండ్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి

వరంగల్ ఆగష్టు6 (సాక్ష్యం న్యూస్ ) :
వరంగల్ బస్టాండ్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ , నగర కార్యదర్శి మాలోతు సాగర్ డిమాండ్ చేశారు. ఏం సిపిఐయు నగర కమిటీ ఆధ్వర్యంలో ఎం సి పి యు నాయకత్వంలో ఆగిపోయిన బస్టాండ్ నిర్మాణపు పనులను



పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ , నగర కార్యదర్శి మాలోతు సాగర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం 75 కోట్లతో ఐదు అంతస్తులు 32 ఫ్లాట్ ఫార్మ్ వ్యాపార సముదాయాలు మోడరన్ బస్టాండ్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు అనుకూలంగా నిర్మించాలని నిధులను మంజూరు చేయడం జరిగింది. ఆ తర్వాత కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న బస్టాండ్ ను కూలగొట్టి రెండు సంవత్సరాలు కావస్తోంది ఇప్పటివరకు పిల్లర్ కూడా లేపని పరిస్థితి దాపురించిందన్నారు. ఈ జిల్లాలో ఉన్న ప్రజలు రోజుకు రెండు లక్షల మంది బస్సులలో వరంగల్ కు వచ్చి వారి అవసరాలను తీర్చుకొని మళ్ళీ వాళ్ళ గమ్యస్థానానికి చేరుకుంటారు. కానీ తాత్కాలికంగా ఉన్న బస్టాండ్లో బస్సుల కోసం గంటల కొద్ది నిలబడి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ ప్రభుత్వం బస్టాండ్ పట్ల కాలయాపన చేస్తుందన్నారు. ప్రజలు రైలు దిగి వస్తున్నటువంటి ప్రజలకు కార్మికులకు అసౌకర్యంగా ఉ న్నటువంటి బస్టాండ్ ను తక్షణమే ఆగిపోయిన ఆగి పోయిన నిర్మాణ పనులను తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రైల్వే స్టేషన్ రోడ్డు ఇరుకుగా ఉండడం మూలంగా వ్యాపారస్తులు రోడ్లమీద వ్యాపారం చేయడం మూలంగా ప్రజలకు ఇబ్బందులు జరుగుతున్నాయి. బస్టాండ్ ను అధికారులు ప్రజాప్రతినిలు పట్టించుకోని నిర్మాణ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే రోజులలో పెద్ద ఎత్తున ఆందోళన ఉ ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నర్రా ప్రతాప్ సుంచు జగదీశ్వర్ ముక్కెర రామస్వామి మాలోతు ప్రత్యూష ఎగ్గని మల్లికార్జున్ ఐతథం నాగేష్ పరిమళ గోవర్ధన్ రాజ్ రాయి నేనీ ఐలయ్య అడుప యాదగిరి ఎండి మహబూబ్ పాషా గణపాక ఓదేల్ తదితరులు పాల్గొన్నారు.

## పొలాల్లోకి దూసుకెళ్లిన పాఠశాల బస్సు

### విద్యార్థులకు తప్పిన ప్రమాదం

ముదినేపల్లి,ఆగస్ట్6(సాక్ష్యం): ఏలూరు జిల్లా ముదినేపల్లి మండలం పెద్దకామనపూడిలో పెద్దప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో స్కూలు పిల్లలు క్షేమంగా బయపటడ్డారు. ప్రైవేటు- పాఠశాల బస్సు ప్రమాదానికి గురైంది. స్టీరింగ్ రాడ్ విరగడంతో అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లింది. స్థానికులు వెంటనే స్పందించి బస్సు అద్దాలు పగలగొట్టి విద్యార్థులను బయటకు తీశారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 27 మంది విద్యార్థులు ఉన్నారు. గాయపడిన విద్యార్థులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## సమాచారహక్కు బ్రోచర్ విడుదల

విజయవాడ,ఆగస్ట్6(సాక్ష్యం): సమాచార హక్కు 2005 ను పురస్కరించుకొని స్టేట్ లెవెల్ పోటీల బ్రోచర్ ను ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ శాముల్ జోనాథన్ ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్ కళాశాల విద్య వారు ఏర్పాటు-చేసిన కాలేజీ, ఎన్ ఆర్ సి, జోనల్ మరియు స్టేట్ లెవెల్ వ్యాసరచన, వకృత్వ, డిబేట్ మరియు క్విజ్ పోటీ-లను నిర్వహిస్తున్నారు. స్టేట్ లెవల్ పోటీ-లు ఆగస్టు 11, 2025న ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ పోటీ-లకు రాష్ట్ర ఇన్ఫర్మేషన్ కమిషనర్ శ్యాముల్ జోనాథన్ గారు ముఖ్యఅతిథిగా విచ్చేస్తారని స్టేట్ లెవెల్ పోటీ-లలో విజేతలకు బహుమతులు ప్రధానం చేస్తారని తెలిపారు. ?? ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే భాగ్యలక్ష్మి, కన్వీనర్ డాక్టర్ బాలసుబ్రమణ్యం, కో కన్వీనర్, డాక్టర్ కొల్లేటి రమేష్ మెంబర్స్ డాక్టర్ యుగంధర్, డాక్టర్ సురేష్ పాల్గొన్నారు.


## పీ4 కార్యక్రమంలో మేము సైతం

### నిరుపేదల కోసం ముందుకు వచ్చిన ఐ ఆస్పత్రియాజమాన్యం

విజయవాడ,ఆగస్ట్6(సాక్ష్యం): పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా అమలుచేస్తున్న పీ4 కార్యక్రమంలో మేము సైతం అంటూ వ్యక్తిగతంగా కొందరు.. సంస్థలు పరంగా మరికొందరు స్వచ్ఛందంగా ముందుకొస్తున్నారు. తాజాగా బంగారు కుటుంబాలకు మార్గదర్శిగా నిలిచి.. వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు శాయశక్తులా కృషిచేస్తామంటూ నగరంలోని పుష్పా సెంటర్‌లోగల అమరావతి ఐ హాస్పిటల్ ముందుకొచ్చింది. ఈ మేరకు ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డా. శైలజ కేతినేని కలెక్టరేట్‌లో కలెక్టర్ డా. జి.లక్ష్మీశను కలిసి ప్రతిజ్ఞా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రివర్యులు పిలుపునకు స్పందించి ప్రతిరోజూ వ్యక్తులు, సంస్థలు కలెక్టరేట్‌ను సందర్శించి.. పీ4లో భాగస్వాములవుతామని ముందుకొస్తున్నారని, పేదలను ఆదుకునేందుకు మానవత్వంతో ముందుకొస్తున్న ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు- తెలిపారు. మార్గదర్శిగా అందించే చేయూతతో ఓ పేద కుటు-ంబం ఉన్నతంగా ఎదిగితే అప్పుడు కలిగే ఆనందం వెలకట్టలేనిదని భావించి ముందుకొచ్చిన అమరావతి ఐ హాస్పిటల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు- పేర్కొన్నారు. ఇప్పటికే ఈ ఆసుపత్రి పేదలకు ఉచితంగా కంటి వైద్య సేవలను అందిస్తోందని.. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి పీ4లో భాగం కావడం ఆనందం కలిగిస్తోందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో అమరావతి ఐ హాస్పిటల్ బ్రాంచ్ హెడ్ పి.కోటిరత్నం పాల్గొన్నారు.

## ఉత్తరకాశి ఘటనపై బాబు దిగ్భ్రాంతి

అమరావతి,ఆగస్ట్6(సాక్ష్యం): ఉత్తరకాశీలో సంభవించిన విపత్తు తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. చాలా మంది ప్రాణాలు కోల్పోయి, గల్లంతయ్యారని తెలిసి ఆవేదనకు గురైనట్టు- తెలిపారు. మృతుల కుటు-ంబాలకు సానుభూతి తెలిపారు. తప్పిపోయినవారు



సురక్షితంగా తిరిగి రావాలని ప్రార్థిస్తున్నట్టు- 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఒక్కసారిగా విరుచుకుపడ్డ ఆకస్మిక వరదలతో ఉత్తరాఖండ్‌లోని ఉత్తర కాశీ అల్లకల్లోలమైంది. గంగోత్రికి వెళ్లే మార్గంలో ఉన్న ధరాలీ గ్రామం సగభాగం తుడిచిపెట్టు-కుపోయింది. అక్కడి ఇళ్లు, కార్లు, చెట్లు- వరదల్లో కొట్టు-కుపోయాయి. 60 నుంచి 70 మంది ఈ వరదల్లో చిక్కుకుపోయారు. కనీసం నలుగురు మరణించారు. మరో 12 మందిదాకా శిథిలాల కింద ఉండి ఉంటారని భావిస్తున్నారు.

## లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం

### విచారణకు చెవిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, శివా రెడ్డి హాజరు

విజయవాడ,ఆగస్ట్6(సాక్ష్యం): లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. లిక్కర్ స్కాం కేసులో సిట్ ఎదుట విచారణకు చెవిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శివా రెడ్డి హాజరయ్యారు. లిక్కర్ స్కాం కేసులో మిథున్ రెడ్డి అరెస్టు తరువాత ఈ సంస్థ ప్రతినిధులను విచారణకు హాజరు కావాలని సిట్ నోటీసులు ఇచ్చింది. ఈ మేరకు వారు బుధవారం విచారణకు హాజరయ్యారు. లిక్కర్ స్కాం కేసులో వీరి సంస్థ ఖాతాల్లోకి డబ్బు బదిలి అయినట్లు- వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి రిమాండ్ రిపోర్ట్‌లో సిట్ పేర్కొంది. ఈ విషయంపై ర ప్రాజెక్ట్స్ బ్యాంక్ లావాదేవీలకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకుంటు-న్నారు సిట్ అధికారులు. లిక్కర్ స్కామ్ కేసులో మిథున్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై నిన్న వాదనలు ముగిశాయి. ఇరువైపు వాదనలు విన్న ఏసీబీ కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. ఈ మేరకు ఈ నెల 12వ తేదీ బెయిల్ పిటిషన్‌పై ఏసీబీ కోర్టు ఉత్తర్వులు జారీ చేయనుంది. అయితే లిక్కర్ స్కామ్ కేసులో ఏ4గా మిథున్ రెడ్డి ఉన్న సంగతి తెలిసిందే. ఇదే కేసులో అరెస్టయిన ఆయన.. ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.

## ఎపిలో పలువురు మున్సిపల్కమిషనర్ల బదిలీ

అమరావతి,ఆగస్ట్6(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పలువురు మున్సిపల్ కమిషనర్లను బదిలీలు, నియామకాలు చేపట్టింది. మున్సిపల్ కమిషనర్ అండ్ డైరెక్టర్ కార్యాలయంలో జాయింట్ డైరెక్టర్ గా ఎస్.రవీంద్ర బాబును నియమించింది. అలాగే వెయిటింగ్‌లో ఉన్న పలువురు అధికారులను కమిషనర్లుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాయచోటి మున్సిపల్ కమిషనర్ ఎన్. వాసు బాబును నెల్లూరు మున్సిపల్ కార్పోరేషన్ టీ-పీఆర్వోగా నియమించింది. రాయచోటి మున్సిపల్ కమిషనర్ గా జి. రవి, శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ గా పి. భవానీ ప్రసాద్, శ్రీకాకుళం అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ- సెక్రటరీ గా ఎల్ . సురేష్ లను నియమించింది. అలాగే సాలూరు మున్సిపల్ కమిషనర్ గా టి.టి.రత్నకుమార్, ప్రొద్దుటూరు మున్సిపాలిటీ- సహాయ కమిషనర్ గా డి. కొండయ్యలను నియమించింది. కదిరి మున్సిపాలిటీ- శానిటరీ ఇన్‌స్పెక్టర్ బి ప్రహ్లాద్ ను కమలాపురం మున్సిపల్ కమిషనర్ పోస్టుకు బదిలీ చేస్తూ.. పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ దిశగా వెంటనే తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ శాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్ ను ఆదేశించారు.

# నూతన బార్ పాలసీకి మంత్రివర్గం ఆమోదం

- ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం
- 'స్త్రీశక్తి' పథకానికి 15న రాష్ట్రవ్యాప్తంగా శ్రీకారం
- అరకు, భవానీ ఐలాండ్స్‌లో మరిన్ని సౌకర్యాలు
- వైష్ణవి ఇన్‌ఫ్రా కంపెనీకి 25 ఎకరాల తితిదే భూమి
- 40వేల హెయిర్ కటింగ్ షాపులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్
- సింగపూర్‌లో జగన్ అక్కడి మంత్రులను బెదిరించారన్న చంద్రబాబు
- కేబినేట్ సమావేశ వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి



అమరావతి,ఆగస్ట్6(సాక్ష్యం): రాష్ట్రంలో నూతన బార్ పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపిందని ఏపీ సమాచార, ప్రసారశాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. 'స్త్రీ శక్తి' పేరుతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందన్నారు. మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు పార్థసారథి వెల్లడించారు. బుధవారం వెలగపూడిలోని సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు కీలక అంశాలను ప్రస్తావించడంతోపాటు- తమ సింగపూర్ పర్యటనకు సంబంధించిన అంశాలను ఈ సందర్భంగా మంత్రులతో సీఎం చంద్రబాబు పంచుకున్నారు. పర్యాటక రంగంలో పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నామని.. అరకు, భవానీ ఐలాండ్స్‌లో మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి చెప్పారు. రూ.900 కోట్ల ఏపీ బీడీసీఎల్ రుణాలకు ప్రభుత్వ హామీకి మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. వైష్ణవి ఇన్‌ఫ్రా కంపెనీకి 25 ఎకరాల తితిదే భూమిని ఇచ్చేందుకు క్యాబినెట్ అనుమతి ఇచ్చినట్లు వెల్లడించారు. బీసీ వర్గాల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని చెప్పారు. మత్స్యకారులు, నాయీ బ్రాహ్మణులకు గౌరవ వేతనం పెంచామన్నారు. 40వేల హెయిర్ కటింగ్ షాపులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు- తెలిపారు. స్త్రీ శక్తి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభిస్తున్నామని.. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని కేబినెట్ మంత్రులను సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. అయితే ఆగస్ట్ 15వ తేదీ.. స్వాతంత్ర దినోత్సవమని.. ఆ రోజు చాలా కార్యక్రమాలు ఉంటాయని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు మంత్రులు విన్నవించారు. కానీ టైమ్ అడ్జెట్ చేసుకుని ఈ కార్యక్రమానికి తప్పకుండా హాజరుకావాలని వారికి సీఎం సూచించారు. ఇక ఈ కేబినెట్ సమావేశంలో కొత్త బార్ పాలసీను ఆమోదించారు. అయితే కల్లు గీత కార్మికుల కోసం కేటాయించిన షాపుల్లో బినామీలు వస్తే సహించనని హెచ్చరించారు. ఆర్టీసీ బస్సుల్లో స్త్రీలకు ఉచిత ప్రయాణం ప్రారంభానికి ముందే.. ఆటో డ్రైవర్లను పిలిపించి వారితో మాట్లాడాలని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ సమావేశంలో సూచించారు. ఈ సూచనపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. ఆటో డ్రైవర్లను వెంటనే పిలిపించి వారితో సమావేశం ఏర్పాటు- చేయాలని అధికారులకు సీఎం ఆదేశించారు. వారితో మాట్లాడి తగిన సహాయం చేయాలని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా సూచించారు.వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ దెబ్బకు సింగపూర్ వాళ్లు ఎట్టి పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్‌కు రానని చెప్పారన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో వారు.. అక్కడికి వెళ్లి సింగపూర్ మంత్రులను బెదిరించారని చెప్పారు. కేసులు పెడతామని బెదిరించి వాళ్లను భయపెట్టే పరిస్థితి జరిగిందని తెలిపారు. అలాగే సీడ్ క్యాపిటల్‌లో తాము భాగస్వామ్యం కాబోమని వారు స్పష్టం చేశారని పేర్కొన్నారు. పార్టనర్ షిప్ సమ్మిట్‌కు వాళ్లని రమ్మని ఆహ్వానించామని తెలిపారు. స్నేహ సంబంధాలు కొనసాగించాలని వారిని సూచించినట్లు- పేర్కొన్నారు. అందుకు వాళ్లు సైతం ఒప్పుకున్నారని చెప్పారు.. సింగపూర్ పర్యటనలో భాగంగా మొత్తం 41 సమావేశాల్లో పాల్గొన్నానన్నారు. బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ ప్రమోషన్‌లో భాగంగా ఏపీకి పెట్టు-బడులు ఆకర్షించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు జులై 26 నుంచి 31వ తేదీ వరకు సింగపూర్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే.

ఈ సందర్భంగా పలు దిగ్గజ సంస్థల ప్రతినిధులు, కంపెనీ సీఈఓలు, పారిశ్రామికవేత్తలతో ఆయన వరుసగా భేటీ-లు నిర్వహించారు. ఆ క్రమంలో పెట్టు-బడులు పెట్టేందుకు రాష్ట్రంలో ఉన్న అవకాశాలు, వనరులు, ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు, పారిశ్రామిక పాలసీ, భూమి లభ్యత తదితర అంశాలను వారికి సీఎం చంద్రబాబు సోదాహరణగా వివరించారు.ఇక ఈ ఏడాది నవంబర్‌లో విశాఖపట్నం వేదికగా పెట్టు-బడుల సదస్సు నిర్వహించనున్నారు. ఈ సదస్సుకు సింగపూర్‌లోని పారిశ్రామికవేత్తలను సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. అలాగే ఈ పర్యటనలో భాగంగా రౌండ్ టేబుల్ సమావేశాలు సైతం నిర్వహించారు. అదే



విధంగా ఆ దేశంలోని వివిధ మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్ సంస్థలను సీఎం చంద్రబాబు సందర్శించిన విషయం విదితమే. ఈ సింగపూర్ పర్యటనలో సీఎం చంద్రబాబు వెంట.. మంత్రులు నారా లోకేష్, టీ-జీ భరత్, పి నారాయణతోపాటు- పలువురు ఉన్నతాధికారులు ఉన్నారు. ఈ పర్యటనను ముగించుకుని జులై 30వ తేదీన చంద్రబాబు, మంత్రులు లోకేష్, టీ-జీ భరత్‌లు అమరావతికి తిరిగి వచ్చిన విషయం తెలిసిందే.జగన్ ప్రభుత్వ నిర్వాకంతో సింగపూర్ ప్రభుత్వం భయపడిందని సీఎం చంద్రబాబు అన్నారు. సడలిన నమ్మకాన్ని పునరుద్ధరించేందుకు చాలా కష్టపడాల్సి వచ్చిందని చెప్పారు. మంత్రివర్గ సమావేశం ముగిసిన అనంతరం రాజకీయాంశాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. పెట్టుబడుల సదస్సుకు వచ్చేందుకు సింగపూర్ ప్రభుత్వం తేలిగ్గా అంగీకరించలేదన్నారు. వైకాపా హయాంలో సింగపూర్ వెళ్లి మరీ అక్కడి మంత్రులను బెదిరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రులు ఏడాదిగా సబ్జెక్టు నేర్చుకుంటూ మెరుగ్గా పనిచేశారు. ఇక హనీమూన్ కాలం వదిలి పాలనలో దూకుడు పెంచాలి. తప్పుడు వార్తల ప్రచారం, వైకాపా కుట్రలు, అతి తెలివైన నేరగాళ్ల పట్ల పూర్తి అప్రమత్తంగా ఉండాలి. మహిళలపై అసభ్య వ్యాఖ్యలను గట్టిగా తిప్పికొట్టాలి. అంతర్జాతీయ సంబంధాలకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు- చేస్తాం. సింగపూర్ విధానాల స్టడీకి మంత్రులు దశలవారీగా అక్కడికి వెళ్లాలి. ప్రభుత్వం పట్ల ప్రజల్లో పూర్తి సానుకూలత ఉంది. మంత్రుల పనితీరుతో అది మరింత పెరగాలి. ఎమ్మెల్యేలతో మాట్లాడా.. పొరపాట్లు- సరిదిద్దుకుంటామని చెప్పారు. జనసేన, భాజపా నేతలు కూడా లోపాలను సరిదిద్దుకోవాలి. మంత్రులు తమ శాఖలపై ప్రాజెక్టు రిపోర్టులు తయారు చేసుకోవాలి. వచ్చే క్యాబినెట్ భేటీలో ప్రతి మంత్రితో వారి శాఖపై మాట్లాడిస్తా అని చంద్రబాబు చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు టికెట్ నమూనాను ఈ సందర్భంగా మంత్రులకు సీఎం చూపించారు.

# బాలల హక్కుల పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

### సమష్టి కృషి, పటిష్ట భాగస్వామ్యంతో స్నేహపూర్వక వాతావరణం

### బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బి.పద్మావతి

విజయవాడ,ఆగస్ట్6(సాక్ష్యం): బాలల హక్కుల పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని.. సమష్టి కృషితో, పటిష్ట భాగస్వామ్యంతో ఎన్‌టీఆర్ జిల్లాను బాలల స్నేహపూరిత జిల్లాగా తీర్చిదిద్దుదామని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బి.పద్మావతి అన్నారు. బుధవారం కానూరులోని రీజనల్ -ట్రైనింగ్ సెంటర్‌లో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బి.పద్మావతి అధ్యక్షతన ఎన్‌టీఆర్ జిల్లాకు సంబంధించి సమన్వయ సమావేశం జరిగింది. బాలల సమస్యలు, విద్యాహక్కు చట్టం- 2009, బాలల న్యాయ చట్టం-2015, పోక్సో చట్టం-2012, బాలల హక్కుల చట్టం-2005 తదితరాలపై స్త్రీ శిశు సంక్షేమం, పోలీసు, పాఠశాల విద్య, ఇంటర్మీడియెట్ విద్య తదితర శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బి.పద్మావతి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ , ప్రైవేటు- పాఠశాలల్లో ప్రహరీ క్లబ్బులు, చిల్డ్రన్స్ కమిటీ-లు, ఈగల్ క్లబ్స్, యాంటీ- ర్యాగింగ్ కమిటీ-లు, శక్తి కమిటీ-లు తదితరాలతో పాటు- ఫిర్యాదుల బాక్సు తప్పనిసరిగా ఉండేలా చూడాలన్నారు. బాలబాలికల హక్కుల పరిరక్షణకు, రక్షణ-సంరక్షణకు సమష్టి కృషి అవసరమన్నారు.

అనాథ పిల్లలు, తల్లిదండ్రులు చనిపోయిన పిల్లలుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని.. వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని పేర్కొన్నారు. హాస్టళ్లలో ఉండి చదువుకుంటు-న్న చిన్నారులకు వసతి పరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. గ్రామస్థాయిలో బాల్య వివాహాలు నిషేధ, పర్యవేక్షణ కమిటీ-లు తప్పనిసరిగా ఏర్పాటు-చేసి, బాల్య వివాహాలు లేని జిల్లాగా మార్చేందుకు కృషిచేయాలన్నారు. ఎక్కడైనా అనాథ పిల్లలు ఉన్నట్లయితే వెంటనే జిల్లాలోని బాలల సంరక్షణ విభాగానికి తెలియజేయాలని.. పిల్లలకు స్పాన్సర్‌షిప్ కింద నెలకు రూ. 4 వేలు అందుతాయని తెలిపారు. బాలబాలికలకు సంపూర్ణ ఆరోగ్యం, పౌష్టికాహారం, ఆరోగ్యకార్డుల జారీ తదితరాలపైనా సమావేశంలో చర్చించి.. బాలల హక్కుల పరిరక్షణకు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బి.పద్మావతి దిశానిర్దేశర చేశారు. వైద్య ఆరోగ్యం, సాంఘిక సంక్షేమం, వెనుకబడిన తరగతుల సంక్షేమం , గిరిజన సంక్షేమం, జిల్లా బాలల సంరక్షణ విభాగం, ఫన్ స్టాప్ సెంటర్ తదితర విభాగాల అధికారులతోనూ సమీక్షించి ఆయా శాఖల పరిధిలో బాలల హక్కుల పరిరక్షణకు తీసుకుంటు-న్న చర్యలపై సమీక్షించారు. కార్యక్రమంలో ఎన్‌టీ-ఆర్ జిల్లా డీఈవో యూవీ సుబ్బారావు, స్త్రీ శిశు సంక్షేమం, సాధికారత అధికారి షేక్ రుక్సానా సుల్తానా బేగం, ఏసీపీ కె.వెంకటేశ్వరరావు, ఆర్ఐవో బి.ప్రభాకర్, డీసీపీవో ఎం.రాజేశ్వరరావు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ-మెంబర్ రవి భార్గవ్, సాంఘిక సంక్షేమ అధికారి బి.రమాదేవి, మైనారిటీ- సంక్షేమ అధికారి అబ్దుల్ రబ్బానీ, డిప్యూటీ- లేబర్ కమిషనర్ ఆశారాణి, సీడీపీవోలు, ఎంఈవోలు, డీసీపీయూ సిబ్బంది, వివిధ యాజమాన్యాల పరిధిలోని పాఠశాలలు, కళాశాలల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యంతోనే పథకాలు గట్టెక్కాలి

అమరావతి,ఆగస్ట్6: సూపర్ సిక్స్ అమలు కావాలంటే మద్యం బాగా అమ్మాలి. మద్యంతో ఆదాయం పెరగాలి. ఆదాయ వనరులు పెంచుకోవాలి. జగన్ ఏకంగా నకిలీ మద్యంతో ఆదాయాన్ని పెంచుకున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు ఎపి ప్రభుత్వం కొత్త మద్యం పాలసీకి పచ్చజెండా ఊపింది. జగన్ హయాంలో బార్‌లలో ధరలను బార్లా తెరిచేశారు. అప్పటి ప్రభుత్వం ఇష్టానుసారం ధరలు పెంచుకోవచ్చని జీవో ఇవ్వడంతో అడ్డూ అదుపూ లేకుండా మందుబాబుల జేబులను గుల్ల చేశారు. వైసీపీ ప్రభుత్వం ఒకవైపు మ ద్యం ధరలను నూరుశాతం పెంచగా, బార్‌లలో దానిపై మరింత అదనంగా లాగేశారు. క్వార్ట రుకు రూ.50-రూ.70, బీర్‌కి ఏకంగా రూ.100- రూ.120 తీసుకుంటూ దోపిడీ చేశారు. ఐదేళ్లూ ఈ దందా సాగింది.ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆ దోపిడీకి కొత్త మద్యం పాలసీతో అడ్డుకట్ట వేసింది. బార్‌లలో కూడా దుకాణాల్లో ధరలనే అమలుచేయాలని నిర్ణయానికి వచ్చింది. దుకాణాల కంటే 10 శాతం ఎక్కువ ధర చెల్లించి బార్‌లు ప్రభుత్వ మద్యం డిపోల నుంచి కొనుగోలు చేస్తాయి.బార్‌లలో కూడా దుకాణాల ధరే నిర్ధారిస్తే ఆ శాతాన్ని ప్రభుత్వం నష్టపోవాల్సి ఉంటుంది. దరఖాస్తు రుసుం రూ.5 లక్షలు ఉంటుందని చెబుతున్నారు.మద్యం బార్ల ఎంపికకు రాష్ట్ర ప్రభుత్వం నూతన పాలసీకి రూపకల్పన చేసింది. గత వైసీపీ ప్రభుత్వంలో 2022-25 మధ్య అమలైన మద్యం బార్‌ల పాలసీ గడువు ఆగస్టు 31వ తేదీతో ముగియనుంది. ఈ నేపథ్యంలో సెప్టెంబరు 1వ తేదీ నుంచి రాష్ట్రంలో కొత్త మద్యం బార్‌ల పాలసీ అమలుకు గ్రీన్‌సిగ్నల్ పడింది. ముందస్తుగా ఈ పాలసీ అమలుకు రాష్ట్రంలో మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించి ఆ ఉపసంఘం ఇచ్చిన అధ్యయన నివేదిక ఆధారంగా కొత్త బార్ల పాలసీ అమలుకు శ్రీకారం చుట్టనుంది.ఈ పాలసీలో భాగంగా గీత కార్మికులకు 10 శాతం షాపులు కేటాయించనున్నారు. కొత్త బార్ పాలసీపై అబ్కారీ శాఖ దాదాపుగా కసరత్తు పూర్తి చేసింది. త్వరలో కొత్త బార్‌లకు నోటిఫికేషన్ వెలువడనుంది. జగన్ హయాంలో ఇచ్చిన బార్‌ల లైసెన్స్‌లకు ఈ నెలాఖరుతో కాల పరిమితి ముగుస్తుంది. దీంతో ఈనెల 15వ తేదీలోగా కొత్త బార్‌లకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం కనిపిస్తోంది. సెప్టెంబరు 1 నుంచి కొత్త బార్‌లు అందుబాటులోకి రానున్నాయి. మద్యం దుకాణాల కేటాయింపులో గీతకార్మికులకు ప్రభుత్వం 10 శాతం షాపులు కేటాయించింది. వీరికి లైసెన్స్ ఫీజు సైతం భారీగా తగ్గించింది. త్వరలో బార్ల లైసెన్సుల్లోను పది శాతం కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం కేటాయించింది. జగన్ జమానాలో పిచ్చి బ్రాండ్లతో ఎంత ఆదాయం వచ్చిందో.. ఇప్పుడు దాదాపు 200 రకాల నాణ్యమైన బ్రాండ్లు ఉన్నా అంతే రాబడి నమోదవుతోంది. బీర్లలో పెరుగుదల కనిపిస్తే ఆ మేరకు మిగతా మద్యం బ్రాండ్లలో తరుగుదల నమోదవుతోంది.దీంతో ఆదాయం ఆశాజన కంగా ఉండడం లేదు. దీనిపై ప్రభుత్వం విశ్లేషణ చేయగా పర్మిట్ రూమ్‌లు లేకపోవడమే ఒక కారణమని తేలింది. ప్రస్తుతానికి అనధికారిక సిట్టింగ్‌లను చూసీచూడ నట్టు వదిలేస్తున్నా.. ఆదాయం మెరుగుపడడం లేదు.బార్‌ల లైసె న్స్‌ల మాదిరిగానే పర్మిట్ రూంలకు ఈ సెప్టెంబరు నుంచి అనుమతులిచ్చే యోచనలో ప్రభుత్వం ఉంది. జిల్లాల్లో2019కి ముందు అన్ని షాపులకు ఏడాదికి రూ.5 లక్షలు ఫీజుగా ఉండేది. ఇప్పుడు దానిని రెండు కేటగిరీలుగా చేయనున్నారు. మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ.7.5 లక్షలు, మిగతా ప్రాంతాల్లో రూ.5 లక్షల ఫీజు విధించే అవకాశం ఉంది. మద్యం షాపుల తరహాలోనే బార్లకు లాటరీ తీయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

## జివిఎంసిలో వైకాపాకు షాక్

### స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో కూటమి గెలుపు


### 10 స్థానాల్లో కూటమికి 9..వైకాపాకు ఒకటి

విశాఖపట్నం,ఆగస్ట్6(సాక్ష్యం): విశాఖపట్నం మహా నగర పాలక సంస్థ (జీవీఎంసీ) మేయర్, డిప్యూటీ- మేయర్ పీఠాలను ఇప్పటికే కూటమిలోని పార్టీలు కైవసం చేసుకోగా, బుధవారం తాజాగా జరిగిన స్టాండింగ్ కమిటీ ఎన్నికల ఫలితాల్లో సైతం మెజార్టీ స్థానాలు కూటమిలోని పార్టీ అభ్యర్థులకే దక్కాయి. మొత్తం 10 స్థానాల్లో తొమ్మిది కూటమి.. కేవలం ఒక్క స్థానం మాత్రం వైసీపీకి దక్కింది. అంటే 8 స్థానాల్లో టీడీపీ, ఒక్క స్థానంలో బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. వైసీపీ అతి కష్టం మీద ఈ సీటును గెలుచుకుందని తెలుస్తోంది. ఇక ఈ జీవీఎంసీ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ జరిగిందని వైసీపీ వర్గాలు ఆరోపిస్తున్నాయి. అయితే గతేడాది స్టాండింగ్ కమిటీ- ఎన్నికలలో కూటమి క్లీన్ స్వీప్ చేసిన సంగతి తెలిసిందే. కానీ ఈ సారి మాత్రం కూటమి తొమ్మిది స్థానాలను -కై-వసం చేసుకుంది. ఈ రోజు ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 2.00 వరకు ఈ ఓటింగ్ ప్రక్రియ జరిగింది. ఈ ఎన్నికల్లో మొత్తం 92 మంది తమ ఓటు హక్కు వినియోగిం చుకున్నారు. అయితే ఈ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ జరిగినట్లు- తెలుస్తుంది. అందుకే వైసీపీ ఘన విజయం సాధించిందనే వాదన వినిపిస్తోంది. ఎందుకంటే.. గతేడాది జరిగిన ఇవే ఎన్నికల్లో 10కి 10 స్థానాలు కూటమిలోని పార్టీలు గెలుచుకున్నాయి. కానీ ఈ సారి ఒక స్థానాన్ని కూటమి కోల్పోయింది. ఇక ఈ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు గెలుపొందడంతో కార్పొరేషన్ కార్యాలయం వద్ద పండగ వాతావరణం నెలకొంది. అలాగే ఒక్క స్థానాన్ని ఎందుకు కోల్పోయామనే అంశంపై సైతం సమీక్షించు కుంటామని కూటమిలోని పార్టీల నేతలు పేర్కొన్నారు. దీంతో జీవీఎంసీలో కూటమి పార్టీల ఆధిపత్యం కొనసాగుతున్నట్లు అయింది.

## మార్పులు స్వీకరిస్తూనే ముందుకు సాగాలి

### గ్రీన్ ఎనర్జీ' కాన్ఫరెన్స్‌లో మంత్రి లోకేశ్

విజయవాడ,ఆగస్ట్ 6(సాక్ష్యం): సమాజంలో నిత్యం మార్పులు వస్తున్నాయని, వాటిని స్వీకరిస్తేనే మెరుగైన ఉపాధి అవకాశాలుంటాయని ఏపీ మంత్రి నారా లోకేశ్



అన్నారు. విజయవాడలో నిర్వహించిన 'గ్రీన్ ఎనర్జీ' కాన్ఫరెన్స్‌లో మంత్రి పాల్గొని మాట్లాడారు. కృత్రిమ మేధ క్వాంటమ్ కంప్యూటింగ్‌లో మరింత నైపుణ్యం పెంచుకోవాలన్నారు. కొన్ని కార్పొరేట్ కంపెనీలు ప్రభుత్వ ఐటీ-ఐలను దత్తత తీసుకొని, ఆధునిక సాంకేతికతపై శిక్షణ ఇస్తున్నాయని తెలిపారు. 20 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించబోతున్నాం. నా పాదయాత్రలో ఎక్కడ చూసినా మహిళా ఉద్యోగులు కనిపించారు. కియా వచ్చాక వేలమంది మహిళలకు ఉపాధి దొరికింది. పిల్లలను బాగా చదివించుకునేందుకు మహిళలు కూడా ఉద్యోగాలు చేస్తున్నారు. ఉద్యోగాలు చేస్తేనే ఇంటా బయటా వారికి గౌరవం పెరుగుతుందని మంత్రి లోకేశ్ అన్నారు.

## ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు



**చిట్యాల ఆగస్టు 6(సాక్ష్యం)** చిట్యాల మండలం వనిపాకల గ్రామం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించనా ప్రధానోపాధ్యాయులు బాణాల శీనయ్య చారి అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి విషయ పరిజ్ఞానాన్ని నాయకులకు ప్రజలకు వివరించిన గొప్ప వ్యక్తులలో ముఖ్యులు జయశంకర్ అని అన్నారు.ఆయన గొప్పతనాన్ని తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్రను విద్యార్థులకు వివరించడం జరిగింది.అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దంతురీ సైదుల్ గౌడ్,గంపల రవీందర్ రెడ్డి,సిహెచ్ నరసింహ చారి,కవిత,నజీరున్నిసా బేగం, విజయ,మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దకాపర్తిలో ఎస్బిఐ సీఎస్పీ పాయింట్ ప్రారంభం



**చిట్యాల ఆగస్టు 06(సాక్ష్యం)** చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో పే పాయింట్ ఆధ్వర్యంలో బుధవారం నాడు ఎస్బిఐ సి ఎస్ పి పాయింట్ ను చిట్యాల ఎస్బిఐ మేనేజర్ సతీష్,పే పాయింట్ డిస్టిక్ మేనేజర్ కనుకు నరేష్ లు ప్రారంభించడం జరిగింది. అనంతరం చిట్యాల బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకు వినియోగదారుల సమయం వృధా కాకుండా చుట్టుపక్క గ్రామాల ఎస్బిఐ ఖాతాదారులు 30000 వరకు డబ్బులు వేసుకోవడం, తీసుకోవడం,మహిళా సంఘాల డబ్బులు వేసుకోవడం గ్రామంలో ఎస్బిఐ సిఎస్పి పాయింట్ నిర్వహించబడునని తెలిపారు.పి పాయింట్ డిస్టిక్ మేనేజర్ మాట్లాడుతూ కొత్త ఎస్బిఐ అకౌంట్ ఓపెన్ చేసుకోవడం, ప్రధానమంత్రి సోషల్ సెక్యూరిటీ స్కీమ్స్, పిఎంఎస్ బివై, పిఎంజెజెబివై, ఏపీవై గురించి తెలియజేయడం జరుగుతుంది అని తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేసిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి





**చిట్యాల ఆగస్టు 06(సాక్ష్యం)** చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన పంతంగి రామచంద్రయ్య అనారోగ్య కారణాల హాస్పిటల్ లో చికిత్స పొందగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును లబ్ధిదారునికి అందజేసిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అనంతరం గ్రామంలో ఇటీవల కాలంలో మరిచి మరణించిన శివ సాయి గుండె గూని నరేష్ ల కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి గ్రామ,శాఖ అధ్యక్షులు చెరుకు సైదులు,మాజీ ఎంపీటీసీ పోలగొని స్వామి,పట్ల జనార్ధన్, జనాపాల శ్రీను,మర్రి రమేష్, కురుపటి లింగయ్య,పాకాల దినేష్ ఉయ్యాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాయినగర్ కాలనీవాసులకు వరద ఇబ్బంది రాకుండా సమస్యను పరిష్కరిస్తా

– మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు



**కోదాడ ఆగస్టు 6( సాక్ష్యం)** కోదాడ పట్టణ పరిధిలోని షిరిడి నగర్ కాలనీవాసులకు వాగు నుండి ఇబ్బందులు కలగకుండా కృషి చేస్తానని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. బుధవారం షిరిడి సాయి నగర్ కు వచ్చే వాగులో గుర్రపు డెక్కను ఆయన పరిశీలించి మాట్లాడారు. తమ్మర వాగు లో ఉన్న గుర్రపు డెక్క ఈ వాగులో వేయడం మూలంగానే గతంలో కూడా షిరిడి సాయి నగర్ వరద ముంపుకు గురైందని గుర్రపు డెక్కను తొలగించాలనీ ఆయన మున్సిపల్ కమిషనర్ రమాదేవితో చర్చాణిలో సమస్యను వివరించారు. మున్సిపల్ అధికారి రాజయ్య కు గుర్రపు డెక్కను తొలగించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. గుర్రపు డెక్క కారణంగా కాలనీ వాసులకు దుర్వాసనతో అనారోగ్యం కలుగుతుందని వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన సిబ్బందికి ఆదేశించారు. కాలనీవాసులకు ఇబ్బందులు కలక్కుండా చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. ఆయన వెంట ఎర్రవరం పిఎసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు రావెళ్ళ కృష్ణా రావు ఉన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**కోదాడ ఆగస్టు 6 (సాక్ష్యం )** కె.ఆర్. ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల,కోదాడ ఎన్.ఎస్.ఎస్. విభాగం ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ నారు రమణారెడ్డి జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారి వేముల వెంకటేశ్వర్లు, ఆర్. పిచ్చి రెడ్డి, జి.యాదగిరి, వి.బలభీమారావు,ఆర్.రమేష్, పి.రాజేష్, ఎం. రత్నకుమారి, బి.రమేష్ బాబు, జి. వెంకన్న, కె.రామరాజు, జి.రవి కిరణ్, కె.సతీష్, జి. నాగరాజు, ఎస్. గోపికృష్ణ, ఎస్.కె ముస్తఫా, ఇ.నరసింహారెడ్డి, ఎస్. కే .ఆరిఫ్,ఎన్ జ్యోతిలక్ష్మి ,ఆర్. చంద్రశేఖర్, ఎస్. వెంకటేశ్వర చారి, టీ.మమత, డి.ఎస్. రావు, పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ పితామహుడు ప్రొఫెసర్ జయశంకర్: ఎమ్మెల్యే



**బోయిన్పల్లి ఆగస్టు 6 (సాక్ష్యం న్యూస్)** బోయిన్పల్లిలోని మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకు ప్రొఫెసర్ జయశంకర్ చేసిన త్యాగాలు, ఆలోచనలు ఎప్పటికీ ఆదర్శప్రాయమైనవే. కలల తెలంగాణను సమగ్ర అభివృద్ధితో తీర్చిదిద్దడమే మనందరి కర్తవ్యంగా భావించాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం ప్రతినిధులు, అనుబంధ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**కోదాడ ఆగస్టు 6 (సాక్ష్యం )** కె.ఆర్. ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల, కోదాడ ఎన్.ఎస్.ఎస్. విభాగం ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ నారు రమణారెడ్డి జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారి వేముల వెంకటేశ్వర్లు, ఆర్. పిచ్చి రెడ్డి, జి.యాదగిరి, వి.బలభీమారావు, ఆర్.రమేష్ , పి.రాజేష్, ఎం. రత్నకుమారి, బి.రమేష్ బాబు, జి. వెంకన్న, కె.రామరాజు, జి.రవి కిరణ్, కె.సతీష్, జి. నాగరాజు, ఎస్. గోపికృష్ణ, ఎస్.కె ముస్తఫా, ఇ.నరసింహారెడ్డి, ఎస్. కే .ఆరిఫ్,ఎన్ జ్యోతిలక్ష్మి ,ఆర్. చంద్రశేఖర్, ఎస్. వెంకటేశ్వర చారి, టీ.మమత, డి.ఎస్. రావు, పాల్గొన్నారు.

## సీనియర్లు జూనియర్లకు మార్గదర్శకులుగా ఉండాలి

ఎన్ఆర్ఎస్ కాలేజ్ చైర్మన్ వద్దే రాజేష్ చౌదరి





**కోదాడ ఆగస్టు 6 (సాక్ష్యం)** ఇంటర్మీడియట్ చదివే సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు మార్గదర్శకులుగా ఉండి స్నేహపూర్వకంగా మెలగాలని కోదాడ పట్టణానికి చెందిన ఎన్ ఆర్ ఎస్ కాలేజ్ చైర్మన్ వద్దే రాజేష్ చౌదరి అన్నారు. కాలేజ్ కు చెందిన గర్ల్ క్యాంపస్ లో బుధవారం జూనియర్ ఇంటర్ విద్యార్థులకు సీనియర్ ఇంటర్ విద్యార్థులు ఫ్రెషర్ పార్టీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పూర్తి చేసి కొత్తగా కాలేజ్ లో ప్రవేశించే విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ డైరెక్టర్ మనోహర్ రెడ్డి, ప్రిన్సిపాల్ వేణుగోపాల్, అకడమిక్ అడ్వైజర్ మైనం రామయ్య, వైస్ ప్రిన్సిపాల్ గంధం వెంకటరమణ పాల్గొన్నారు.

## నల్గొండ జిల్లాలో తొలిసారిగా సాండ్ బజార్



**మిర్యాలగూడ రూలర్ 06 ఆగస్ట్ (సాక్ష్యం న్యూస్ )** నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో ప్రభుత్వ సాండ్ బజార్ ఏర్పాటు చేసింది మైనింగ్ శాఖ పర్యవేక్షణలో ఈ సాండ్ బజార్ లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారాలకు ఇసుక అందుబాటులోకి తెస్తుంది మిర్యాలగూడ శివారులో చింతపల్లి బైపాస్ దగ్గర ఈ సాండ్ బజార్ ఏర్పాటు చేసింది ఇక్కడ టన్ను ఇసుక 1250/- రూపాయలకు విక్రయిస్తున్నారు.

## హాస్పిటల్‌కు అయ్యే ఖర్చులను పూర్తిగా నేనే భరిస్తా: ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సాక్ష్యం న్యూస్ సదాశివపేట** సంగారెడ్డి జిల్లాసదాశివపేట టౌన్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ నర్సింలు ను పరామర్శించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సదాశివపేట కు చెందిన బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ నర్సింలును సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పరామర్శించారు. సంగారెడ్డి పట్టణంలోని అనారోగ్యంతో గోకుల్ హాస్పిటల్ లో చికిత్స పొందిన నర్సింలు ను బుధవారం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలసి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పరామర్శించారు నర్సింలు ఆరోగ్య పరిస్థితి డాక్టర్లకు అడిగి తెలుసు కున్నారు సంఘటన సంబంధించిన వివరాలను కుటుంబ సభ్యులకు అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడద్దని అండగా ఉంటామని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ భరోసా కల్పించారు హాస్పిటల్ కి అయ్యే ఖర్చులను పూర్తిగా తానే భరిస్తానని చింతా ప్రభాకర్ తెలిపారుఎమ్మెల్యే వెంట డా.శ్రీహరి ఆర్ వెంకటేశ్వర్లు ప్రభాకర్ శ్రీధర్ రెడ్డి గోవర్ధన్ నాయక్ మధుసూదన్ రెడ్డి ఎర్రోళ్ల చిన్న శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలి: సూపర్వైజర్ రజిని



**సాక్ష్యం/ వేములపల్లి, ఆగస్టు 6** దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోగల వేములపల్లి మండలం వేములపల్లి3 అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పరిమి రజిని మాట్లాడుతూ గర్భిణిగా ఉన్నప్పుడు నుంచే సరైన పోషకాహారం తీసుకోవాలని, బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు పట్టించాలని తల్లిపాల లో కొలెస్ట్రామ్ ఉంటుందని బిడ్డకు తల్లిపాలు రోగ నిరోధక శక్తిని పెంచుతాయని తల్లిపాలలో అన్ని రకాల విటమిన్స్ పోషకవిలువలు ఉంటాయని తప్పనిసరిగా బిడ్డ పుట్టినప్పటినుంచి ఆరు నెలలు నిండే వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలని ఏడవ నెల నుండి రెండు సంవత్సరాల వరకు అనుబంధ ఆహారంతో పాటు తల్లిపాలు కొనసాగించాలని అన్ని టీకాలు వేయించాలని తల్లులకు తెలియజేసినారు తదుపరి గృహ సందర్శన చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పరిమి రజని, అంగన్వాడీ టీచర్స్ రజిత, శశికళ, ఏఎన్ఎం శైలజ ,కవిత ఆశా వర్కర్స్, ఆయా వినోద, గర్భవతులు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

## బదిలీ వేటు పడ్డా ఆగని...సూపర్వైజర్ రాజకీయం

– సన్నిహితులతో ఉన్నతాధికారులకు లెటర్ల రాజకీయం

– సూపర్వైజర్ సుధను బదిలీ కాదు సస్పెండ్ చేయాలని డిమాండ్



**ఆగస్టు 06 సాక్ష్యం న్యూస్ దంతాలపల్లి ప్రతినిధి** దంతాలపల్లి మండలంలో మరియు పెద్దముప్పారం సెక్టార్ల సూపర్వైజర్ గా పనిచేస్తున్న సుధా అంగన్వాడి టీచర్ల ఆయాల పై అరాచకంగా వ్యవహరిస్తూ, మానసిక క్షోబకు గురిచేస్తుందని పత్రికల్లో వచ్చిన కథనాల,ఆధారంగా ఐసిడిఎస్ జిల్లా అధికారి శిరీష ఆదేశాల మేరకు సిడిపిఓ ఎల్లమ్మ విచారణ చేపట్టి,ఆమెపై బదిలీ వేటు వేసిన విషయం తెలిసిందే..అయినా కొంతమంది సన్నిహితులైన అంగన్వాడి టీచర్లను జిల్లా అధికారుల వద్దకు పంపించి నేను మంచిదాన్ని అంటూ ఇక్కడే ఉండేల చూడాలని,అనేక ప్రయత్నాలు చేస్తుందని ఆమె ఇదే ప్రాంతంలో ఉండడానికి అనేక ప్రయత్నాలు చేస్తూ రాజకీయం చేస్తుందని, అంగన్వాడి సిబ్బంది తెలియజేశారు.ఆమె వల్ల ఆత్మహత్యల్లే శరణ్యమని ఆమె వల్ల ఇబ్బంది పడ్డ అంగన్వాడీ టీచర్లు ఆయాలు ఆందోళన చెందుతున్నారు,ఇక ఆమె రాజకీయాలు మేము సాహించేది లేదని అన్నారు, ఆమె మాపై చేసిన ఆగడాలకు మేము తట్టుకోలేకపోయామని ఆమెను బదిలీ చేయడం కాదు వెంటనే సస్పెండ్ చేయ్యాలని కోరుతున్నారు,బదిలీ అయిన సుధా మరిపెడ మండలం తాళ్లఊకల్ కు ఇంకా బదిలీ పై వెళ్లకుండా దంతాలపల్లి మండలంలో ఆమె రాజకీయం ఏమిటి...? ఇక్కడికి రావాల్సిన సూపర్వైజర్ ను ఇంకా పంపించకపోవడానికి గల అంతర్యం ఏమిటి..? అని సర్వత్ర ఉత్కంఠత నెలకొన్నది. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే బదిలీపై వెళ్లిన సూపర్వైజర్ బదిలీ తో పాటు సస్పెండ్ కూడా చేయాలని లేకుంటే ఉన్నత అధికారుల కార్యాలయాల ఎదుట ఆందోళన చేపడుతామన్నారు, ఉన్నతాధికారులు మాట మార్చితే మాకు చావులే శరణ్యమని అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పత్రికలో రిపోర్టర్ల తో తెలియజేస్తున్నారు.

## ఎస్ సీసీ ఎల్ కార్యకలాపాలపై లోక్ సభలో గళమెత్తిన వరంగల్ ఎంపీ కావ్య



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ఆగష్టు 6 (సాక్ష్యం న్యూస్ ) :** వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య బుధవారం లోక్‌సభలో సింగరేణి కంపెనీపై (ఎస్ సీసీ ఎల్ )కీలక ప్రశ్నలు అడిగారు. వరంగల్ ప్రాంతానికి సింగరేణి ఇచ్చిన ఉద్యోగాలు, ఎస్సీ అభ్యర్థుల నియామకాలు, భవిష్యత్తులో సింగరేణి విస్తరణ గురించి వివరాలు తెలియజేయాలంటూ కేంద్ర ప్రభుత్వాన్ని ఎంపీ కోరారు. ఈ మేరకు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రశ్నకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి సమాధానం ఇచ్చారు. అందులో భాగంగా 2020 నుండి 2025 వరకు వరంగల్‌లో 1,136 స్థానికులకు ఉద్యోగాలు ఇచ్చినట్లు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ.. సింగరేణి కారణంగా స్థానికులకు ఉద్యోగ అవకాశాలతో పాటు ఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరగాలన్నారు. సింగరేణి ఉద్యోగ నియామకాల్లో పారదర్శకత ఉండాలని స్పష్టం చేసారు. అలాగే, వరంగల్‌లో సింగరేణి విస్తరణ జరిగితే యువతకు మరిన్ని ఉద్యోగాలు వస్తాయని, జిల్లా అభివృద్ధి వేగవంతమవుతుందని ఎంపీ అభిప్రాయపడ్డారు. సింగరేణి కంపెనీ విస్తరణకు వెంటనే కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య కోరారు.

## మనువాద విధానాల్లో భాగంగానే బీసీల పట్ల బీజేపీ వివక్షత

– ఎంసీపీఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



**వరంగల్ ఆగష్టు 6 (సాక్ష్యం న్యూస్ ) :** బిజెపి మనువాద విధానాల్లో భాగంగానే బీసీ రిజర్వేషన్ల చట్టంకు కేంద్రం మోకాలడ్డుతున్నదని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. బీసీలపై ఎంత మాత్రం ప్రేమ ఉన్న తక్షణమే తెలంగాణలో 42 శాతం బిసి రిజర్వేషన్ల బిల్లుకు తక్షణమే పార్లమెంటులో ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. ఎం సి పి ఐ (యు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బీసీల పట్ల బిజెపి మోడీ కేంద్ర ప్రభుత్వ వైఖరిన నిరసిస్తూ వరంగల్ చౌరస్తాలో ఆందోళన చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాలైన బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించకుండా అణచివేస్తూ దోచుకుంటున్నారని అందుకు బిజెపి పాలకులు అన్ని విధాల ప్రయత్నిస్తున్నదని మనువాద రాజ్యాంగాన్ని అమలు చేసేందుకు కుట్ర చేస్తున్నదన్నారు. ఈ క్రమంలో జనాభాలో ఐదు ఆరు శాతం లేని అగ్రవర్ణ కులాలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించి 50% పైగా ఉన్న బీసీలకు కనీసం 42 శాతం రిజర్వేషన్ల చట్టాన్ని తీసుకురావడానికి అనేక అడ్డంకులు కల్పిస్తూ బీసీలకు తీరని అన్యాయాన్ని చేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా కనుగుణంగా రిజర్వేషన్లు లేకపోవడం వల్ల రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా సాంస్కృతికంగా చాలా వెనుకబడిపోతున్నారని రాజ్యాంగం కల్పించిన హక్కులను సైతం పొందలేకపోతున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కనువిప్పు కలిగి 42 శాతం బీసీ రిజర్వేషన్లకు అసెంబ్లీలో తీర్మానించిన కేంద్ర ప్రభుత్వం కుంటి షాపులతో ఆమోదించకుండా రాజకీయ లబ్ధి కోసం దొంగ దొంగ అన్న చందంగా కేంద్ర బిజెపి మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్నదని ఆరోపించారు. బీసీలకు అన్ని రంగాల్లో జనాభా కనుగుణంగా రిజర్వేషన్లు ప్రకటిస్తే అభివృద్ధికి బాటలు పడతాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్ర మోడీ ప్రభుత్వం బీసీలపై వివక్షతను విడనాడి కుంటి సాకులు చెప్పకుండా తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల చట్టం అమలయ్యే విధంగా తక్షణమే పార్లమెంట్లో ఆమోదించాలని లేకపోతే బీసీలంతా రాజకీయాలకు అతీతంగా బిజెపి మోడీ పాలనకు తగిన విధమైన గుణపాటాన్ని చెప్పక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ నగర కార్యదర్శి మాలోత్ సాగర్ జిల్లా నగర కార్యదర్శి వర్గ సభ్యులు సుంచు జగదీశ్వర్ ముక్కెర రామస్వామి మాలోతు ప్రత్యూష ఎగ్గని మల్లికార్జున్ బిఎల్ఎఫ్ నియోజకవర్గ కన్వీనర్ ఐతం నాగేష్ పార్టీ నగర నాయకులు పరిమళ గోవర్ధన్ రాజు మహమ్మద్ మహబూబ్ పాషా మాలి ప్రభాకర్ అప్పనపురి నరసయ్య గణిపాక ఓదేలు హైమద్ రాయినేని ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## చారిత్రక ఆలయాలను అభివృద్ధి చేయాలంటూ కేంద్ర మంత్రికి వినతిపత్రం అందజేసిన ఎంపీ ఎమ్మెల్యేలు



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :** ఉమ్మడి వరంగల్ జిల్లాలోని చారిత్రక ఆలయాలు, కాకతీయ వారసత్వ సంపదను పునరుద్ధరించాలంటూ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, కె ఆర్ నాగరాజు, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్యలతో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య బుధవారం కేంద్ర పర్యాట, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు ఆలయాల అభివృద్ధిపై కేంద్ర మంత్రితో సుదీర్ఘంగా చర్చించారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, ఆధ్యాత్మిక వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించాలంటే ఆలయాల పునరుద్ధరణ పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రికి ఎంపీ వివరించారు. ఆలయ పునరుద్ధరణతో స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని తెలిపారు. ప్రధాన ఆలయాలకు కేటాయించాల్సిన నిధుల వివరాలను కూడా కేంద్ర మంత్రికి అందజేశారు. అందులో భాగంగా వరంగల్ వేయి స్తంభాల ఆలయంలోని కల్యాణ మండపం మరమ్మతులు, విగ్రహ ప్రతిష్టాపన, పార్కింగ్ మరియు శౌచాలయాల కోసం 75 కోట్లు. శ్రీ భద్రకాళి ఆలయంలోని మహా మండపం పునర్నిర్మాణం, పర్యాటక సదుపాయాల కోసం 100 కోట్లు. చిల్పూర్ లోని శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి ఆలయం (తెలంగాణ తిరుపతి) లోని భక్తుల వసతి గదులు, కొండపైకి రవాణా మార్గం కోసం 9.97 కోట్లు. భూపాలపల్లి జిల్లాలోని నపాక ఆలయం, కోటగుళ్లు, రెడ్డి గుడి ప్రత్యేక శిలలపై నిర్మితమైన ఆలయాల పునరుద్ధరణకు నిధులు కేటాయించాలని కోరారు. అలాగే వరంగల్ కోటలో ఉన్న 14 ఆలయాలకు పునరుద్ధరణ పనులకు విధులు కేటాయించాలని ఎంపీ కేంద్రమంత్రి కోరారు. మొత్తం 185 కోట్లతో ఆలయాల పునరుద్ధరణ పనులు చేపడితే వరంగల్ నగరం ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ద పడుతుందని తెలియజేశారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తుల పట్ల సానుకూలంగా స్పందించారుకేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ వరంగల్ ప్రాచీన ఆలయాలను ప్రసాద్ పథకం లో చేర్చనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ మేరకు వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ఎమ్మెల్యేలు కేంద్రమంత్రకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## సేవే మార్గం సేవే లక్ష్యంతో అన్న ప్రసాద కార్యక్రమము

### – ఆనవాయితీగా అన్న ప్రసాద సేవలో టీచర్స్ క్లబ్





**ఆగస్టు 06 సాక్ష్యం న్యూస్ ప్రతినిధి** టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో తొర్రూర్ పట్టణంలోని అన్నారం రోడ్డు నందు గల ముత్యాలమ్మ తల్లి ఆలయములో బోనాల పండుగ సందర్భంగా బుధవారము అన్న ప్రసాద వితరణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ఎద్దు వెంకన్న మాట్లాడుతూ బోనాల పండుగ సందర్భంగా అన్నప్రసాద్ వితరణ చేయడం టీచర్స్ క్లబ్ గత ఐదు సంవత్సరాల నుండి ఆనవాయితీగా నిర్వహిస్తుందని, టీచర్స్ క్లబ్ సేవే మార్గం..సేవే లక్ష్యంతో పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యక్షులు చింతల సురేష్ మాట్లాడుతూ బోనాల పండుగ సందర్భంగా ప్రతి సంవత్సరం టీచర్స్ క్లబ్ అన్నప్రసాద వితరణ నిర్వహిస్తుందని, ఆషాడ మాసం మరియు శ్రావణమాసంలో బోనాల పండుగ జరుపుకోవడం వల్ల ప్రజల్లో అంటువ్యాధులు రాకుండా అమ్మవారు కాపాడుతుందనీ ప్రజల నమ్మకంతో కూడిన ఆనవాయితీ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఇల్లందుల శ్రీనివాస్ కోశాధికారి తోట రమేష్, క్లబ్ డైరెక్టర్ చింత రామయ్య పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ జన్మదిన వేడుకలు



**మిర్యాలగూడ రూరల్ ఆగస్ట్ 06 (సాక్ష్యం న్యూస్ )** ప్రొఫైసర్ కొత్తపల్లి జయశకర్ సార్ జన్మదిన వేడుకలను బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జయశంకర్ సార్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహానుభావుడని ఆనాడు మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ కి పలు సూచనలు చేస్తూ ఎప్పటికప్పుడు ఉద్యమ జ్వాలాన్ని నింపుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడానికి ప్రధాన భూమిక పోషించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, అన్న భీమోజు నాగార్జున చారి, పెద్ది శ్రీనివాస్ గౌడ్, ఎండి ఇలియాస్ ఖాన్ ఎండి షోయబ్ ,పూనాటి లక్ష్మీనారాయణ, దైవ వెంకటేష్ ,గుడిసె దుర్గ ప్రసాద్, చిట్టి పోలు వెంకటేశ్వర్లు, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, జానకి రెడ్డి, సందేశ్ అంజన్ రాజు, తిరందాసు విష్ణు, మాలావత్ రవీందర్ నాయక్, ముని నాయక్, మన్నెం శ్రీనివాస్ రెడ్డి ,కొత్రపిడత లింగరాజు, పగిడిమర్రి నాగేంద్ర చారి ,గౌతమ్, జిడిఆర్ జానీ ,గౌటే కనకయ్య, పెరుమాళ్ళ శ్రీనివాస్, కొంచెం రాజ్ కుమార్, చిన్న నాయక్ ,షేక్ ఫయాజ్ తదితరులు ఉన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుక

### – పాల్గొన్న పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి



**మిర్యాలగూడ రూరల్ ఆగస్టు 06 (సాక్ష్యం న్యూస్)** నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ కళాశాల ముందు ఉన్నటువంటి ప్రొపెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని తన రచనలతో ఎండబెట్టి,తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం దశాబ్దాల తరబడి కృషి చేసి,స్వరాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయులు ఆచార్య శ్రీ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆయనకి ఘన నివాళ్ళు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జులు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొనడం జరిగింది.

## కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు

### – కొప్పునూర్ ఎస్సీ హాస్టల్ విద్యార్థులను ఉద్దేశించి ఆరోగ్యంపట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు వివరిస్తున్న మెడికల్ ఆఫీసర్, భాగ్యశ్రీ, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి



**చిన్నంబావి మండలం, ఆగస్టు 06 (సాక్ష్యం న్యూస్)** చిన్నంబావి : మండల పరిధిలోని కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్లో బుధవారం హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ శ్రీమతి భాగ్యశ్రీ మాట్లాడుతూ– విద్యార్థులందరు ముఖ్యంగా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు.ప్రతిరోజూ నీళు ఎక్కువగా తాగాలన్నారు.అనంతరం హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ – మన ఆరోగ్యం బాగుండాలంటే ప్రతి ఒక్కరు పుష్టికరమైన ఆహారం తినడ%శీ%తో పాటు,పరిసరాలలో కూడా నీళు నిలువకుండ చూసుకోవాలన్నారు.ఈ విధంగా చేయడం వలన దోమలు, ఈగలకు దూరంగా ఉండడమే కాకుండా, మలేరియా, డెంగీ వంటి వ్యాధులు మన దరి చేరవాన్నారు. మన చేతి,కాళ్ళ గోర్లు పెరగకుండా ఎప్పటికప్పుడు కత్తిరించు కోవాలన్నారు. ప్రతిరోజూ ఉదయం, రాత్రికి బ్రష్ తో నోటి పళ్ళు శుభ్రం చేసుకోవాలన్నారు. ప్రతి రోజూ విధిగా స్నానం చేసి,ఉతికిన బట్టలు ధరించాలన్నారు. సమయానికి భోజనం చేసి,నిర్ణిత వేళలో నిద్ర పోవాలని సూచించారు. అన్నిటికన్నా వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి తో పాటు మెడికల్ ఆఫీసర్ భాగ్యశ్రీ, హెల్త్ అసిస్టెంట్ జయమ్మ, ఆశా కార్యకర్తలు ఈశ్వరమ్మ, యశోదమ్మ, సీత, రాజేశ్వరి పాల్గొన్నారు.

## హన్మకొండ జిల్లా మేదరి సంఘం సేవలు అభినందనీయం

### – కరీంనగర్ జిల్లా మేదరి సంఘం అధ్యక్షుడు రవిందర్



**హన్మకొండ ఆగస్టు 6( సాక్ష్యం న్యూస్ ) :** హన్మకొండ జిల్లా మేదరి మహేంద్ర సంఘం చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కరీంనగర్ జిల్లా మేదరి మహేంద్ర సంఘం అధ్యక్షుడు మదిర రవిందర్ అన్నారు. ఇటివల నూతనంగా తెలంగాణ మేదరి మహేంద్ర సంఘం, అనుబంధ సంఘాల నాయకుల నియామకం జరిగింది. ఈ సందర్భంగా మదిర రవిందర్ అధ్యక్షతన హన్మకొండ జిల్లా నుండి నియమించబడిన రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు దీకొండ సరిత, వర్కింగ్ ప్రెసిడెంట్ చందా స్వరాజ్యం, ఉద్యోగ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చందా రాజేందర్, ముఖ్య సలహాదారు దండు ఉపేందర్, న్యాయ సలహాదారు దీకొండ సర్జుమోహన్, సాంస్కృతిక విభాగం జనరల్ సెక్రటరీ మస్నా కుమారస్వామి, వెదురు సొసైటీ ఉపాధ్యక్షుడు కూచనపెల్లి మహేందర్ లకు శుభాకాంక్షలు తెలియజేసి, పుష్ప గుచ్చం అందించి, శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కరీంనగర్ మేదరి మహేంద్ర సంఘం అధ్యక్షుడు మదిర రవిందర్ మాట్లాడుతూ హన్మకొండ జిల్లా మేదరి సంఘం వారిని స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్ర వ్యాప్తంగా మేదరి, అనుబంధ సంఘాలు తమ సేవా కార్యక్ర మాలను విస్తృతం చేయాలన్నారు. కులబాంధవుల ఆర్థికాభివృద్ధికి అందరం కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వలిపిరెడ్డి లచ్చయ్య, సహాయక కార్యదర్శి సిలివేరు సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా గౌరవాధ్యక్షుడు ఏకుల లు రాజనర్సు, రాష్ట్ర ఉద్యోగుల సంఘం వర్కింగ్ ప్రెసి డెంట్ రాపల వీరస్వామి ,తెలంగాణ మేదరి మహేంద్ర ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రతాపగిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకై కఠిన చర్యలు తీసుకోవాలి

### – డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవినాయక్ – జిల్లా కార్యదర్శి మల్లం మహేష్

**మిర్యాలగూడ డివిజన్ ఆగస్టు 06 (సాక్ష్యం న్యూస్)** విద్యార్థు లు, యువత గంజాయికి, డ్రగ్స్ కి బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల నిర్మూలనకై ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్ యువ తకి పిలుపునిచ్చారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్) కమిటి అధ్వర్యంలో తడకమళ్ళ గ్రామం లో ర్యాలీ సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గంజాయి, డ్రగ్స్ను నిర్మూ లించాలని, ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ను నిషేదించాలని అనేకమంది విద్యార్థులు యువత గంజా యికి డ్రగ్స్కు బానిసలుగా మారి బంగారం లాంటి భవి ష్యత్తును నాశనం చేసుకొని ఉన్నత చదువులకు ఉద్యోగా లకు దూరమై కుటుంబాలకు భారమవుతున్నారని అన్నారు. గంజాయి సేవించి మత్తులో తేలియాడి జ్ఞానాన్ని, విచక్షణను, శక్తిసామర్థ్యా లను కోల్పోయి నిర్వీర్యమై, నిస్తేజంగా మారుతున్నా రని, గంజాయి, డ్రగ్స్ లాంటి మాదక ద్రవ్యాల వినియో గం వలన యువశక్తి పెడదారి పడుతుందని, యువత నుమత్తులో ముంచి చిత్తు చేసే గంజాయి, డ్రగ్స్ అక్రమ. వినియోగానికి అడ్డుకట్ట వేయాలని అన్నారు. మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినా గంజాయి డ్రగ్స్ వినియోగం తగ్గడం లేదని ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం కఠిన చట్టాలను అమలు చేయాలన్నారు. నిరంతరం నిఘా పెట్టి అక్రమ రవాణాను అడ్డుకోవాలన్నారు. తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, ప్రభుత్వాలు, సమాజం అందరూ కలిసికట్టుగా పోరు సాగిస్తే మాదక ద్రవ్యాలు మహమ్మారిని తరిమివేయడం సాధ్యం అవుతుందని, డీవైఎఫ్ ఐ నిర్వహించే కార్యక్రమాల్లో విద్యార్థులు, యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా నిషేధించి యువత ప్రాణాలను కాపాడాలన్నారు.జిల్లాలో అనేక పరిశ్రమలు ఉన్న స్థానిక యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడంలేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువతకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నిటినీ అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వా లుఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకపోవడంతోనే యువత చెడు వ్యసానాలకు బానిసలు అవుతున్నారని అన్నారు. ప్రభుత్వాలు సరైన ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సైదమ్మ, వెంకటయ్య నాయకులు జిల్లా నగేష్,పంగ అశోక్, జిల్లోజు శ్రీను, కుమ్మరి సైదులు, గుండా వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



### మిర్యాలగూడ పట్టణంలో

## నేడు సాండ్ బజార్ ప్రారంభోత్సవం

**మిర్యాలగూడ రూరల్ ఆగస్టు 06 (సాక్ష్యం న్యూస్ )** నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో ప్రభుత్వ సాండ్ బజార్ ఏర్పాటు చేసింది మైనింగ్ శాఖ పర్యవేక్షణలో ఈ సాండ్ బజార్ లో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారాలకు ఇసుక అందుబాటులోకి తెస్తుంది మిర్యాలగూడ పట్టణం చింతపల్లి బైపాస్ దగ్గర ఈ సాండ్ బజార్ ఏర్పాటు చేసింది ఈ సాండ్ బజార్ ను నేడు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సబ్ కలెక్టర్ అమిత్ నారాయణన్ విసి ఎండి టి జి ఎం డి సి ఎమ్మెల్సీ శంకర్ నాయక్ స్థానిక శాసనసభ్యులు భత్తుల లక్ష్మారెడ్డి లు పాల్గొంటారని సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి తెలియపరిచారు.

### ఘనంగా ప్రొఫెసర్

## జయశంకర్ జయంతి వేడుకలు

**అడ్డాకుల. ఆగస్టు 06 (సాక్ష్యం న్యూస్)** తెలంగాణ సిద్ధాంతకర్త , ఉద్యమ స్ఫూర్తి ప్రదాతహాప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 91వ జయంతిని అడ్డాకుల మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో గలహా ప్రొఫెసర్ జయశంకర్హా విగ్రహానికి పూలమాలలు సమర్పించిహా నివాళులర్పించారు. హాఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కిన్నెర దానియేలు, మాజీ వార్డ్ మెంబర్ సభ్యులుహాటి. కృష్ణయ్య యాదవ్, మేస్త్రి దానియేలు, పురేందర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, యువ నాయకులు టి.వెంకటేష్ యాదవ్ , మునుగల చంద్రకాంత్, సి. వెంకట్ రెడ్డి, రాములు, కుర్మన్న, దేవదానం, చెన్నయ్య, మునుగల దావీదు,హాహుస్సేన్, ఉత్తన్న, సులమాన్, బీమన్న,హాకొండన్న కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాలో తగినంత ఎరువు నిల్వలు ఉన్నాయి

### – కృత్రిమ కొరతలు సృష్టిస్తే కఠిన చర్యలు – జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 06 (సాక్ష్యం న్యూస్)** వనపర్తి జిల్లాలో ఖరీఫ్ పంటకు అవసరమైన ఎరువు నిల్వలు ఉన్నాయనీ ఎవరైనా ఉద్దేశ్యపూర్వకంగా కృత్రిమ కొరతలు సృష్టిస్తే బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. బుధవారం వనపర్తి మున్సిపాలిటీలోని కిసాన్ మిత్ర ఫర్టిలైజర్ షాపును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాల బయట రాసిపెట్టిన ఎరువు నిలువలను, షాపు, గోదాములో ఉన్న నిలువలను పరిశీలించారు. యూరియా నిలువలు, డి. ఎ.పి నిలువలు ఆన్లైన్ లో నిక్షిప్తం ఉన్న నిల్వలతో సరిపోల్చి చూసారు. ప్రతి ఎరువుల దుకాణం షాపు ముందు ఎరువుల నిల్వ, ధరల సూచిక బోర్డు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి ఆంజనేయులు గౌడ్ ను సూచించారు. జిల్లాలో రైతులకు సరిపడా యూరియా, ఇతర ఎరువులు ఉన్నాయని, ఎవరైనా డీలర్లు కృత్రిమ కొరతలు సృష్టిస్తే చర్యలు ఉంటాయని చెప్పారు. మండల వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు చేయాలని, ధరలను పర్యవేక్షించాలని కలెక్టర్ వ్యవసాయధికారికి సూచించారు. అన్ని ఎరువుల దుకాణాల బయట నిలువ, ధరల సూచిక బోర్డు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిఏపి, యూరియా, జిప్సం, ఫాస్పరస్ వంటి ఎరువుల వివరాలు సూచిక బోర్డుపై ఉండాలని చెప్పారు.

## ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ చేసిన గ్రామపంచాయతీ సెక్రటరీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు





**చిన్నంబావి మండలం, ఆగస్టు 06 (సాక్ష్యం న్యూస్)** చిన్నంబావి మండలం, పెద్దమారూర్,గ్రామంలో ఈరోజు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ చేశారు లబ్ధిదారులు ఆన%శీ%దం వ్యక్తం చేస్తూ ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్నా పేదవారి సొంతింటి కల నెరవేరిన వేళ ప్రజాభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ దేయంగా ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు బగ్గారి నర్సింహారెడ్డి హనుమంతరావు చుక్కారావు వాల్మీకి కొల్లాపూర్ తాలూకా అధ్యక్షులు పసుల రాజ్ కుమార్, కల్వకోల్, ఉషనయ్య విచ్చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ తో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు పంపిణీ కార్యక్రమాన్ని ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి గ్రామానికి చెందిన 35 మంది లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాల పంపిణీ చేయడం జరిగిందన్నారు కాంగ్రెస్ పార్టీ అంటే పేదల పార్టీ అని ప్రజా అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేద ప్రజల సొంతింటి కల సహకారం చేయడం కోసం ఇందిరమ్మ ఇండ్ల కమిటీ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి కనీసం అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు పంపిణీ చేయలేక పోయిందన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, బీ. శ్రీనివాసులు బగ్గారి నర్సింహారెడ్డి,హనుమంతరావు, ఎస్ శ్రీనివాసులు, చుక్కారావు,వాల్మీకి కొల్లాపూర్ తాలూకా అధ్యక్షులు పసుల రాజ్ కుమార్, కల్వకోల్ ఉషనయ్య మాజీ వార్డ్ నెంబర్ గడ్డం నరహరి నరేష్ యాదవ్ కిషోర్ నాయుడు లోకేష్ యాదవ్ వెంకటరాముడు ఇందిరమ్మ లబ్ధిదారులు గడ్డం సువర్ణ, గడ్డం మాధవి, గడ్డం పద్మ, దాసరి పావని, దాసరి వరలక్ష్మి, దార సాయి గీత, అన్నలదాసి పార్వతి, అన్నలదాసి జగదంబ, జె. పద్మ, టి రాజేశ్వరి ఎండి హుస్సేన్ బీ, జె గాయత్రి, సత్తూర్ భవిత, ఎండి గౌస్ బి, కే. కళావతమ్మ, సాకలి సుజాత, చాకలి వెంకటమ్మ, మూగి అరుణ, కుమ్మరి ఈశ్వరమ్మ, ఎరుకలి జ్యోతి, మిట్ట కడుపు లక్ష్మి,కె. పెద్ద బుడ్డన్న, తగరం కురువమ్మా లొంక మల్లమ్మ, బత్తుల భాస్కర్, మేకల భాగ్యమ్మ, పోగుల మనిషా, ఎల్ల పోగుల నాగమణి, తదితరులు పాల్గొన్నారు



# టీమిండియాలో ఊహించని మార్పులు!?

## జట్టు సారథ్య బాధ్యతలపై ఉత్కంఠ

ఇంగ్లండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్ డ్రా అయిన తర్వాత టీమిండియా నెక్ట్స్ టార్గెట్ ఆసియా కప్ 2025. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 9 నుండి 28 వరకు యూఏఈలో జరగనుంది. ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్ కోసం భారత జట్టులో ఎలాంటి మార్పులు ఉండబోతున్నాయి? ఏయే ఆటగాళ్లకు అవకాశం లభిస్తుంది? సూర్యకుమార్ యాదవ్, బుమ్రా వంటి సీనియర్లకు విశ్రాంతి ఇచ్చే అవకాశం ఉందనే వార్తలపై ఇప్పుడు చర్చ జరుగుతోంది. ఆసియా కప్ 2025 కోసం టీమిండియా సన్నద్ధమవుతోంది. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ నెలలో యూఏఈలో జరగనుంది. భారత్ గ్రూప్ %యా%లో పాకిస్థాన్, యూఏఈ, ఒమాన్‌తో కలిసి ఉంది. ఈ టోర్నమెంట్ కోసం భారత జట్టులో కొన్ని కీలక మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. టీ20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఇటీవల హెర్నియా సర్జరీ చేయించుకున్నాడు. అతను పూర్తి ఫిట్‌నెస్ సాధించడానికి ఇంకా సమయం పట్టే అవకాశం ఉంది. దీంతో సూర్యకుమార్ యాదవ్ ఆసియా కప్‌లో ఆడే అవకాశం తక్కువగా కనిపిస్తోంది. అతనితో పాటు ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు కూడా విశ్రాంతి ఇచ్చే అవకాశం ఉంది. వీరిద్దరూ టీ20 వరల్డ్ కప్ కోసం సన్నద్ధం కావాల్సి ఉండటంతో, సెలెక్టర్లు ఈ నిర్ణయం తీసుకోవచ్చు. సూర్యకుమార్ యాదవ్ గైర్హాజరీలో, జట్టు సారథ్య బాధ్యతలు ఎవరికి అప్పగిస్తారనేది ఆసక్తికరంగా మారింది. అదే సమయంలో యువ ఆటగాళ్లైన శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, సాయి సుదర్శన్ ఆసియా కప్ జట్టులో తమ స్థానాలను పదిలం చేసుకునే అవకాశం ఉంది. స్థిరంగా రాణిస్తున్న శ్రేయాస్ అయ్యర్ కూడా జట్టులో చోటు దక్కించుకోవచ్చు. కొత్త హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ నేతృత్వంలో యువ బ్యాట్స్‌మెన్లు సంజు శాంసన్, తిలక్ వర్మ, ధ్రువ్ జురెల్, రింకూ సింగ్లకు కూడా చోటు లభించవచ్చు. ఆల్ రౌండర్ల విషయంలో హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్లకు బాధ్యతలు అప్పగించవచ్చు. పేస్ బౌలింగ్‌లో అర్షదీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, మహ్మద్ సిరాజ్ వంటి యువ పేసర్లు ఉండవచ్చు. స్పిన్ విభాగంలో కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తిలకు అవకాశం ఉంది. వరుణ్ చక్రవర్తి టీ20ల్లో తిరిగి వచ్చిన తర్వాత అద్భుతంగా రాణించాడు.

### ఆసియా కప్ కోసం భారత్ జట్టు:

బ్యాట్స్‌మెన్లు: యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్, శ్రేయాస్ అయ్యర్, తిలక్ వర్మ, రింకూ సింగ్.
వికెట్ కీపర్లు: సంజు శాంసన్, ధ్రువ్ జురెల్.
ఆల్ రౌండర్లు: హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్.
బౌలర్లు: ప్రసిద్ధ్ కృష్ణ, అర్షదీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, మహ్మద్ సిరాజ్.

### మహమ్మద్ సిరాజ్‌కు ఘనస్వాగతం

ఇంగ్లండ్ పర్యటనను ముగించుకొని హైదరాబాద్‌కు చేరుకున్న టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్‌కు ఘనస్వాగతం లభించింది. బుధవారం హైదరాబాద్‌కు చేరుకున్న సిరాజ్‌కు శంషాబాద్ విమానాశ్రయంలో అభిమానులు ఘన స్వాగతం పలికారు. భారీ ఎత్తున విమానాశ్రయానికి చేరుకున్న అభిమానులు.. సిరాజ్ భాయ్ సిరాజ్ భాయ్ అని గట్టిగా అరుస్తూ వెల్‌కమ్ చెప్పారు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో సిరాజ్.. 185.3 ఓవర్లు వేసి 23 వికెట్లతో సత్తా చాటాడు. ఓవల్ వేదికగా ఐదు రోజుల పాటు ఉత్కంఠగా సాగిన ఆఖరి



పోరులో మహమ్మద్ సిరాజ్(5/104) అద్వితీయమైన బౌలింగ్‌తో టీమిండియాను గెలిపించాడు.374 పరుగుల లక్ష్యచేధనలో 339/6 ఓవర్‌నైట్ స్కోర్‌తో సోమవారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఇంగ్లండ్.. సిరాజ్ ధాటికి 367 పరుగులకు ఆలౌటైంది. ఆఖరి రోజు ఆటలో ఇంగ్లండ్ విజయానికి 35 పరుగులే అవసరమవ్వగా.. సిరాజ్ సంచలన ప్రదర్శనతో జెమీ స్మిత్, జెమీ ఓవర్టన్, గస్ అట్కిన్సన్, జోష్ టంగ్‌లను పెవిలియన్ చేర్చాడు. ఈ మ్యాచ్‌లో మొత్తం 9 వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. ఈ ప్రదర్శనతోనే ఐసీసీ ర్యాంకింగ్స్‌లో కెరీర్ బెస్ట్ ర్యాంక్ అందుకున్నాడు. మహమ్మద్ సిరాజ్‌కు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసే యోచనలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ) ఉంది. ఈ విషయాన్ని హెచ్‌సీఏ ప్రతినిధులు మీడియాకు తెలిపారు. 'మేం ఇంకా సిరాజ్‌తో మాట్లాడలేదు. కానీ మేం అతని కోసం సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తాం. అతను మరికొద్ది రోజులు హైదరాబాద్‌లోనే ఉండే అవకాశం ఉంది. ఇంగ్లండ్ పర్యటనలో దేశం తరఫున మెరుగైన ప్రదర్శన చేయడం మా అందరికీ గర్వకారణం'అని హెచ్‌సీఏ ప్రతనిధులు తెలిపారు.

# సిరాజ్ కెరీర్‌లో ఆల్‌టైమ్ బెస్ట్

టీమ్‌ఇండియా స్టార్ పేస్ బౌలర్ మహ్మద్ సిరాజ్ టెస్టు ర్యాకింగ్స్‌లో సత్తా చాటాడు. రీసెంట్‌గా ఇంగ్లాండ్ పర్యటనలో అదిరే ప్రదర్శన చేసిన సిరాజ్, ఐసీసీ తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో ఏకంగా 12 స్థానాలు ఎగబాకాడు. ప్రస్తుతం 674 రేటింగ్ పాయింట్స్‌తో 15వ స్థానానికి దూసుకొచ్చాడు. కాగా, సిరాజ్ కెరీర్‌లో అతడికి ఇదే అత్యుత్తమ ర్యాంకు కావడం విశేషం. ఇదే ఏడాది జనవరిలో సిరాజ్ ర్యాంకింగ్స్‌లో 16వ స్థానం దక్కించుకున్నాడు. మరోవైపు, ఇంకో పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ కూడా కెరీర్ బెస్ట్ ర్యాంక్ సాధించాడు. ఇంగ్లాండ్ టూర్‌లో 14 వికెట్లు పడగొట్టిన ప్రసిద్ధ్ ఏకంగా 25 స్థానాలు మెరుగుపర్చుకున్నాడు. ప్రస్తుతం ప్రసిద్ధ్ 368 రేటింగ్స్‌లో 59వ ప్లేస్‌లో ఉన్నాడు. ప్రసిద్ధ్‌కు కూడా ఇదే కెరీర్ అత్యుతమ ర్యాంక్. కాగా, టీమ్‌ఇండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఎప్పటిలాగే తన అగ్రస్థానం పదిలం చేసుకున్నాడు. 889 రేటింగ్స్‌తో బుమ్రా టాప్‌లోనే కొనసాగుతున్నాడు. కాగా, టాప్ 10లో భారత్ నుంచి బుమ్రా ఒక్కడే ఉన్నాడు.కాగా, సిరాజ్ ఇంగ్లాండ్ పర్యటనలో ఐదో టెస్టులో అత్యుత్తమ ప్రదర్శన చేశాడు. ఒత్తిడిగా ఉన్న మ్యాచ్‌లో మొత్తం 9 వికెట్లు (4 తొలి ఇన్నింగ్స్, 5 రెండో ఇన్నింగ్స్) దక్కించుకొని ఇంగ్లాండ్ పతనాన్ని శాసించాడు. ఇక ఈ సిరీస్‌లో ఓవరాల్‌గా 23 వికెట్లు నేలకూల్చాడు. అంతేకాకుండా ఎలాంటి వర్క్ లోడ్ లేకుండా సిరాజ్ ఈ సిరీస్‌లో అన్ని మ్యాచ్‌లు ఆడాడు. ఇరుజట్లలో పూర్తి స్థాయిలో ఐదు మ్యాచ్‌లు ఆడిన ఏకైక బౌలర్ సిరాజే కావడం విశేషం.ఇక బ్యాటింగ్ విభాగంలోకి యశస్వీ జైస్వాల్ మూడు స్థానాలు మెరుగుపర్చుకున్నాడు. 792 రేటింగ్ పాయింట్లతో జైస్వాల్ టాప్-5లోకి చేరుకున్నాడు. ప్రస్తుతం అతుడ ఐదో స్థానంలో కొనసాగుతున్నాడు. అలాగే రిషభ్ పంత్ (768 రేటింగ్స్) 8వ స్థానంలో, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (725 రేటింగ్స్) 13వ ప్లేస్‌సో కొనసాగుతున్నాడు. ఇంగ్లాండ్ సీనియర్ బ్యాటర్ జో రూట్ టాప్ ప్లేస్ పదిలం చేసుకున్నాడు. 908 రేటింగ్స్‌తో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.సీనియర్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా ఆల్‌రౌండర్ల లిస్ట్‌లో టాప్‌లోనే కొనసాగుతున్నాడు. 405 రేటింగ్స్‌తో జడేజా అగ్రస్థానంలో ఉన్నాడు. ఈ సిరీస్‌లో జడేజా అద్భుతంగా రాణించాడు. బ్యాటింగ్‌లో 516 పరుగులు బాదిన జడ్డూ, బౌలింగ్‌లో 7 వికెట్లు తీసి సత్తా చాటాడు. ఈ లిస్ట్‌లో జడ్డూ తర్వాత మెహదీ హసన్ (305 రేటింగ్స్), బెన్ స్టోక్స్ (295 రేటింగ్స్), వియాన్ మల్డార్ (284 రేటింగ్స్), ప్యాట్ కమిన్స్ (270 రేటింగ్స్) వరుసగా ఉన్నారు.



# 8వ వేతన సంఘంతో సిరాజ్ జీతం ఎంత?

భారత క్రికెట్ జట్టు ఇటీవల ఇంగ్లాండ్‌తో జరిగిన అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీ సిరీస్‌ను డ్రా చేసుకుంది. భారత జట్టును ఓటమి అంచునుంచి విజయాలకు చేర్చిన కీలక ఆటగాళ్లలో హైదరాబాద్‌కు చెందిన మహ్మద్ సిరాజ్ ఒకడు. ఈ ఫాస్ట్ బౌలర్ సిరీస్ ఆసాంతం అద్భుతంగా రాణించాడు. 23 వికెట్లతో సిరీస్ లో భారత్, ఇంగ్లాండ్ రెండు జట్ల నుంచి లీడింగ్ వికెట్ టేకర్ గా నిలిచాడు. ముఖ్యంగా ఇండియా చివరి మ్యాచ్ రెండో ఇన్నింగ్స్ సిరాజ్ 5 వికెట్ల ప్రదర్శనతో ఇంగ్లాండ్‌ను ఓడించగలిగింది. ఇంగ్లాండ్‌పై సిరీస్ ఓటమిని తప్పించుకుని సగర్వంగా డ్రా చేసుకున్న తరువాత ఎటు చూసినా మహ్మద్ సిరాజ్ ట్రెండింగ్‌లో ఉన్నాడు. సిరాజ్ లైఫ్ స్టైల్, శాలరీ, అతడి గత ప్రదర్శనలకు సంబంధించిన రికార్డులు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం మహ్మద్ సిరాజ్ టీమిండియాకు చేస్తున్న సేవలు గుర్తించి అతనికి డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ పోస్ట్ ఇచ్చింది. భారత జట్టుకు అపూర్వ విజయాలలో కీలక ఆటగాడిగా



ఉన్న సిరాజ్‌కు పదవి ఇవ్వడం గౌరవంగా భావిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఆ సమయంలో అన్నారు. బీసీఐ, ఐపీఎల్ ద్వారా సిరాజ్‌కు కోట్ల రూపాయల ప్యాకేజీ వస్తుందని అందరికీ తెలిసిందే. అయితే డీఎస్పీ ఉద్యోగం ద్వారా సిరాజ్ ఎంత జీతం తీసుకుంటున్నాడు. త్వరలో 8వ వేతన సంఘం అమలు చేస్తే, అతని జీతం ఎంత పెరుగుతుంది అని ట్రెండింగ్ అవుతోంది.

తెలంగాణలో డీఎస్పీగా నెలకు 58,850 నుంచి 1,37,050 వరకు జీతం లభిస్తుంది. మహ్మద్ సిరాజ్‌కు సైతం అదే రీతిలో వేతనం అందుతుంది. దీంతో పాటు అతనికి ఇంటి అద్దె అలవెన్స్ , మెడికల్ అలవెన్స్, ట్రావెల్ అలవెన్స్, ఇతర అలవెన్సులు కూడా లభిస్తాయి.
ఈ జీతం 7వ వేతన సంఘం కింద అందుకుంటున్నాడు సిరాజ్. దీనిలో ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ 2.57గా నిర్ణయించారు. త్వరలో దేశంలో 8వ వేతన సంఘం అమలు చేస్తే, ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ దాదాపు 2.57కి పెరగవచ్చు. దీనివల్ల సిరాజ్ వంటి డీఎస్పీ అధికారుల జీతంలో భారీగా పెరుగుదల ఉంటుంది. అప్పుడు సిరాజ్ కనీస జీతం 80,000 రూపాయల కంటే ఎక్కువ కావచ్చు. గరిష్ట వేతనం 1.85 లక్షలకు చేరుకుంటుందని సమాచారం. హైదరాబాద్ వీధుల నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదిగాడు మహ్మద్ సిరాజ్. నేడు భారత జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న మహ్మద్ సిరాజ్ ప్రయాణం ఒక సినిమా కథ కంటే తక్కువ కాదని అతడ్ని దగ్గర్నుంచి చూసిన వారు చెబుతారు. సిరాజ్ తండ్రి ఆటో డ్రైవర్, కాగా తల్లి సాధారణ గృహిణి. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా వాటిని తట్టుకుటి నిలబడ్డాడు. ఎంతగానో శ్రమించి అంచెలంచెలుగా ఎదిగి టీమిండియాలో చోటు దక్కించుకున్నాడు. తన బౌలింగ్ ప్రదర్శనతో జట్టులో కీలక బౌలర్‌గా మారాడు. తాజాగా ఇంగ్లాండ్ తో జరుగుతున్న టెస్ట్ సిరీస్ లో 2 టెస్టుల్లో బుమ్రా లేకపోతే ముందుండి ఆ మ్యాచ్ లలో భారత్ జట్టుకు విజయాలు అందించాడు. కేవలం తెలంగాణ యువతకే కాదు నేడు యావత్ భారతదేశంలో యువతకు స్ఫూర్తిగా నిలిచాడు సిరాజ్.

# ఇప్పటికైనా సిరాజ్ ప్రతిభను గుర్తించాలి

## ముఖ్యమైన సిరీస్ లలో మాత్రమే ఆడించాలి

## భారత మాజీ ఆల్ రౌండర్ రవిచంద్రన్ అశ్విన్

ఇంగ్లాండ్ తో జరిగిన ఐదో టెస్టులో టీమిండియా విజయం సాధించడం



వెనకాల హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్ కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్ లో తొమ్మిది వికెట్లతో చెలరేగిన సిరాజ్.. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును సైతం సొంతం చేసుకున్నాడు. ముగ్గురు బ్యాటర్లు సెంచరీలు చేసినప్పటికీ, వారిని కాదని, కీలకదశలో వికెట్లు తీసి, ఒత్తిడిని తట్టుకుని నిలబడిన అతడికే ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులు సిరాజ్ బౌలింగ్ ను చూసి ఫిదా అయ్యారు. ముఖ్యంగా ఐదు టెస్టుల సుదీర్ఘ సిరీస్ లోని అన్ని మ్యాచ్ లు ఆడటంతోపాటు 185కిపైగా ఓవర్లు బౌలింగ్ చేశాడని గుర్తు చేశారు. అలాగే 23 వికెట్లు సాధించి, సిరీస్ లీడింగ్ వికెట్ టేకర్ గా నిలిచాడు. అలాంటి సిరాజ్ పై భారత మాజీ ఆల్ రౌండర్ రవిచంద్రన్ అశ్విన్ ప్రశంసలు కురిపించాడు. ఇన్నాళ్లుగా సిరాజ్ కు రావాల్సినంత గుర్తింపు రాలేదని, ఇప్పటికైనా అతడి ప్రతిభను గుర్తించాలని అశ్విన్ అభిప్రాయ పడ్డాడు. ఈ సిరీస్ లో సిరాజ్ అద్భుతంగా బౌలింగ్ చేశాడని, కీలక దశలో వికెట్లు తీసి, జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడని పేర్కొన్నాడు. అతను టెస్టుల్లో నెంబర్ వన్ బౌలర్ గా మారాడని ప్రశంసించాడు. అతని కమిట్మెంట్ అద్భుతమని, ఐదు టెస్టుల్లోనూ బౌలింగ్ చేసి, అత్యధిక వికెట్లు తీశాడని ప్రశంసించాడు. అయితే వయసు పై బడుతున్న కొద్దీ, అతడిని మెరుగ్గా యూజ్ చేసుకోవాలని, ముఖ్యమైన మ్యాచ్ ల విషయంలో వర్క్ లోడ్ మేనేజ్మెంట్ తనకు కూడా వర్తింప జేయాలని సూచించాడు. ముఖ్యమైన సిరీస్ లలో మాత్రమే అతడిని ఆడించాలని పేర్కొన్నాడు. భారత పేస్ విభాగాన్నిమరింత బలోపేతం చేయాలని, స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా లేని సమయంలో సిరాజ్ ఒక్కడిపైనే టీమ్ ఆధారపడకుండా ప్రత్యామ్నాయాలు సిద్ధం చేయాలని అశ్విన్ సూచించాడు. ముఖ్యంగా ఇంగ్లాండ్ పర్యటనలో ఆకాశ్ దీప్, ప్రసిధ్ కృష్ణ అద్భుతంగా ఆడారని, అలాంటి వాళ్లను ప్రొత్సహించాలని, అర్షదీప్ సింగ్ లాంటి యువ బౌలర్లను సిద్ధం చేయాలని తెలిపాడు. ఇక ఇంగ్లాండ్ పర్యటనలో ఐదు టెస్టుల అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీ 2-2 తో డ్రాగా ముగిసిన సంగతి తెలిసిందే. తొలి, మూడో టెస్టులో ఇంగ్లాండ్ గెలవగా, రెండు, ఐదో టెస్టులో ఇండియా గెలిచింది. నాలుగో టెస్టు డ్రాగా ముగిసింది. భారత కెప్టెన్ శుభమాన్ గిల్, ఇంగ్లాండ్ విధ్వంసక ప్లేయర్ హేరీ బ్రూక్ కు ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డు దక్కింది.

# శుభమన్ గిల్‌కు ఐసీసీ అరుదైన గౌరవం

టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిస్తూనే ఉన్నాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడిగా నిలిచిన గిల్, ఇప్పుడు ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు నామినేట్ అయ్యాడు. ఇది అతనికి నాలుగోసారి ఈ అవార్డు గెలుచుకునే అవకాశం వచ్చింది. జూలై 2025కు గాను ఐసీసీ పురుషుల ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు ముగ్గురు ఆటగాళ్లు నామినేట్ అయ్యారు. ఈ జాబితాలో టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తో పాటు ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్, సౌతాఫ్రికా ఆల్‌రౌండర్ వియాన్ ముల్డర్ ఉన్నారు.జూలై నెలలో శుభ్‌మన్ గిల్ ఇంగ్లాండ్‌తో జరిగిన మూడు టెస్ట్ మ్యాచ్‌లలో 94.50 సగటుతో ఏకంగా 567 పరుగులు చేశాడు. ఇందులో బర్మింగ్‌హామ్‌లో జరిగిన రెండో టెస్టులో తొలి ఇన్నింగ్స్‌లో 269, రెండో ఇన్నింగ్స్‌లో 161



పరుగులు చేశాడు. అంతేకాకుండా, నాలుగో టెస్టులో 103 పరుగులు చేసి మ్యాచ్‌ను డ్రా చేయడంలో కీలక పాత్ర పోషించాడు. గిల్ ఇప్పటికే మూడు సార్లు (జనవరి 2023, సెప్టెంబర్ 2023, ఫిబ్రవరి 2025) ఈ అవార్డును గెలుచుకున్నాడు. ఇప్పుడు నాలుగోసారి ఈ అవార్డును అందుకోవాలని ఆశిస్తున్నాడు. సౌతాఫ్రికాకు చెందిన ఆల్‌రౌండర్ వియాన్ ముల్డర్ కూడా ఈ జాబితాలో ఉన్నాడు. జింబాబ్వేతో జరిగిన రెండు టెస్టుల్లో అతను 265.50 సగటుతో 531 పరుగులు చేశాడు. మొదటి టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో 147 పరుగులు, రెండో టెస్టులో కెప్టెన్‌గా 367 పరుగుల అజేయ ఇన్నింగ్స్ ఆడాడు. దీంతో టెస్ట్ క్రికెట్‌లో సౌతాఫ్రికా తరఫున అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లోనూ రాణించి 7 వికెట్లు పడగొట్టాడు. అతని అద్భుతమైన ఆల్‌రౌండర్ ప్రదర్శనతో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు కూడా అందుకున్నాడు.ఇంగ్లాండ్ టెస్ట్ టీమ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ కూడా ఈ అవార్డుకు నామినేట్ అయ్యాడు. జూలైలో భారత్‌తో ఆడిన మూడు టెస్టుల్లో స్టోక్స్ 50.20 సగటుతో 251 పరుగులు చేసి, 26.33 సగటుతో 12 వికెట్లు తీశాడు. లార్డ్స్, మాంచెస్టర్ టెస్టుల్లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను కూడా గెలుచుకున్నాడు. ఈ ముగ్గురిలో ఎవరు ఈ నెల అవార్డును గెలుచుకుంటారో చూడాలి.

# రక్తదానం చేస్తున్న అందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను

## రక్తదానం ఎనలేని సంతృప్తిని ఇస్తుంది.. రక్తదానం అనగానే నా పేరు గుర్తుకు రావడం ఎన్నో జన్మల పుణ్యఫలం: మెగాస్టార్ చిరంజీవి

79వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకుని ఫీనిక్స్ ఫౌండేషన్, చిరంజీవి ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా మెగా బ్లడ్ డొనేషన్ డ్రైవ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సూపర్ హీరో తేజా సజ్జా, హీరోయిన్ సంయుక్త అతిథులుగా హాజరయ్యారు. ఈ రోజు నిర్వహిస్తున్న రక్తదాన కార్యక్రమంలో 800 మంది రక్తదానం చేస్తున్నారు. సేకరించిన రక్తాన్ని ఇండియన్ ఆర్మీకి డొనేట్ చేయనున్నారు.

ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ.. ఈ అద్భుతమైన కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక నమస్కారాలు. నాకు అత్యంత ఆప్తుడైన సురేష్ చుక్కపల్లి గారు వారు చేస్తున్న అనేక సామాజిక కార్యక్రమాలతో పాటు గత రెండేళ్లుగా ఈ బ్లడ్ డొనేషన్ కూడా మొదలుపెట్టి నా హృదయానికి మరింత దగ్గర అయ్యారు. ఇంత చక్కటి కార్యక్రమం చేస్తున్న నా మిత్రుడు సురేష్ కి నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ కార్యక్రమానికి విచ్చేయడమే కాకుండా బ్లడ్ డొనేట్ చేసిన బిడ్డ లాంటి తేజ కి హృదయపూర్వక ధన్యవాదాలు. ఇప్పుడే కాదు తన ఎన్నోసార్లు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన సంయుక్త గారికి, చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మాధవికి మిగతా అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. రక్తదానం చేస్తున్న దాతలు అందరికీ నేను శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. రక్తదానం చేయడం అనేది ఎనలేని సంతృప్తిని ఇస్తుంది. దాని వలన ఒక ప్రాణం నిలబడుతుంది. నేను ఇది ఎన్నో ఏళ్లుగా అనుభవిస్తున్న గొప్ప ఫీలింగ్. రక్తదానం గురించి నేను ఎన్నోసార్లు చెప్పాను. కానీ కొత్త జనరేషన్ కొత్త యువత వస్తుంది కాబట్టి ఈ విషయాన్ని మళ్లీ మళ్లీ చెప్పాల్సిన ఆవశ్యకత ఉంది. ఒక జర్నలిస్ట్ రాసిన ఆర్టికల్ చదివిన తర్వాతే నాకు బ్లడ్ బ్యాంక్ పెట్టాలనే ఆలోచన వచ్చింది. ఆయనను ఇప్పటివరకూ చూడలేదు కానీ, ఎప్పుడూ గుర్తుచేసుకుంటూనే ఉంటాను. దాదాపు 27 ఏళ్ల క్రితం రక్తం దొరకక అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిసిన తర్వాత ఎందుకు రక్తం దొరకడం లేదు అనే ఒక ఆలోచన నన్ను ఎప్పుడు తొలుస్తూ ఉండేది. మన అభిమానుల్ని బ్లడ్ డొనేషన్ వైపు మళ్లించగలిగితే గనుక ఒక అత్యంత శక్తివంతమైన సామాజిక సేవ వైపు నడిపినట్లుగా ఉంటుందని, దాని ద్వారా వారికి కూడా ఒక మంచి సంతృప్తి వస్తుంది కదా, ఒక మంచి పనికి నాంది పలికిన వాడిని అవుతానని ఆరోజు ఇచ్చిన పిలుపు.. ఈరోజు




లక్షల మంది రక్తదానం వైపు కదిలించింది. ఇది నాకు చాలా గర్వకారణంగా ఉంది. రక్తదానం అనగానే నా పేరు స్ఫురించడం అనేది దేవుడు నాకు ఇచ్చిన గొప్ప అవకాశం గా భావిస్తున్నాను. ఎన్నో జన్మలుగా చేసిన పుణ్యఫలంగా భావిస్తున్నాను. ఈ మధ్యకాలంలో ఒక పొలిటీషియన్ నాపై అకారణంగా అవాకులు చవాకులు పేలారు. ఆ తర్వాత ఆయన ఓ ప్రాంతానికి వెళ్తే అక్కడ ఓ మహిళ ఆయనకు ఎదురుతిరిగింది. 'చిరంజీవిని అన్నన్ని మాటలు అనాలని మీకు ఎందుకు అనిపించింది' అని నిలదీసింది. ఆ వీడియో చూసి ఆమె గురించి వివరాలు కనుక్కొన్నాను. ఒకప్పుడు చిరంజీవి బ్లడ్‌బ్యాంక్ ద్వారా ఆమె బిడ్డ ప్రాణాలు నిలిచాయని అందుకే నేనంటే ఆమెకు గౌరవమని తెలిపింది. ఆ మాటలు నా మనసుని టచ్ చేశాయి. విమర్శలపై ఎందుకు స్పందించరు అని నన్ను అందరూ అడుగుతారు. నేనెప్పుడూ స్పందించను. ఎందుకంటే నేను చేసిన మంచి కార్యక్రమాలు, నాపై అభిమానుల ప్రేమే నాకు రక్షణ కవచాలు. ఆ మహిళ మాట్లాడిన తర్వాత సదరు రాజకీయ నాయకుడు ఎక్కడా నా గురించి తప్పుగా మాట్లాడలేదు. వాళ్లకు కూడా మనసు ఉంటుంది కదా. ఆ క్షణంలో కోపంలో నన్ను తిట్టినా... ఇంటికి వెళ్లాక వాళ్ల భార్య అయినా మరోసారి ఇలా మాట్లాడొద్దు అని చెబుతుంది. మనం మాట్లాడాల్సిన అవసరం లేదు. మనల్ని ఎవరైనా మాటలు అంటే మన మంచే సమాధానం చెబుతుంది. అందుకే నేను ఎప్పుడూ దేనికీ స్పందించను. మంచి చేసుకుంటూ వెళ్తాను. నాలాగా మంచి చేసే నా తమ్ముళ్లకు సాయంగా ఉంటాను. ఇతర దేశాల్లో ఉన్న అభిమానులు కూడా నా మాటను స్ఫూర్తిగా తీసుకొని రక్తదానం చేస్తున్నారు. వాళ్లందరికీ అభినందనలు. ఇలాంటివి అద్భుతమైన కార్యక్రమాన్ని చేసిన నా మిత్రుడికి మరొకసారి అభినందనలు తెలియజేస్తున్నాను. ఇలాంటి కార్యక్రమాలు ఎవరు చేసినా, ఎప్పుడు చేసినా నన్ను పిలవండి. నేను మీకు అందుబాటులో ఉంటాను. అందరికీ ధన్యవాదాలు'అన్నారు

హీరో తేజ సజ్జా మాట్లాడుతూ.. మెగాస్టార్ చిరంజీవి గారికి, ఈ కార్యక్రమానికి విచ్చేసిన అందరికీ నమస్కారం. ఇంత అద్భుతమైన కార్యక్రమాన్ని చేపట్టిన సురేష్ చుక్కపల్లి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది. రక్తదానం ఒక ఒక ప్రాణాన్ని కాపాడుతుంది. తప్పకుండా అందరూ బ్లడ్ డొనేట్ చేయండి. ప్రాణాల్ని కాపాడండి. బ్లడ్ బ్యాంక్ అంటే గుర్తొచ్చే పేరు చిరంజీవి గారిదే. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశమంతటా ఎక్కడైనా రక్తం కావాల్సి వస్తే ఫస్ట్ గుర్తొచ్చే పేరు మెగాస్టార్ చిరంజీవి గారు. అలాంటి చిరంజీవి గారితో ఈ వేదికను పంచుకోవడం చాలా ఆనందంగా ఉంది. రక్తదాతలందరికీ ధన్యవాదాలు'అన్నారు

హీరోయిన్ సంయుక్త మాట్లాడుతూ... అందరికి నమస్కారం. ఇంత అద్భుతమైన కార్యక్రమాన్ని చేపట్టిన నిర్వాహకులకు ధన్యవాదాలు. నేను చిరంజీవి గారికి పెద్ద అభిమానిని. ఆయనతో ఈ వేదిక పంచుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఈరోజు ఇంతమంది రక్తదానం చేయడానికి మూల కారణమైన చిరంజీవి గారికి ధన్యవాదాలు. రక్తదానం ఒక ప్రాణం నిలబెడుతుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు'అన్నారు

ఫీనిక్స్ గ్రూప్ చైర్మన్ సురేష్ చుక్కపల్లి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. మా అన్న చిరంజీవి గారు, తేజ, సంయుక్త అందరికీ ధన్యవాదాలు. రక్తదాతలందరికీ పాదాభివందనాలు. ఈరోజు వారు చేసిన దానం ఎన్నో వందల ప్రాణాలని కాపాడబోతుంది. చిరంజీవి గారు చేసిన ఇంత గొప్ప కార్యక్రమంతో ఎన్నో లక్షల ప్రాణాలు నిలబడ్డాయి. ఈ సందర్భంగా చిరంజీవి గారికి హృదయపూర్వక పాదాభివందనాలు. గత రెండు సంవత్సరాలుగా మేము జాయింట్ గా ఈ కార్యక్రమం చేస్తున్నాము. భవిష్యత్తులో కూడా మేము కలిసి ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలు చేయాలని భావిస్తున్నాము. ఇక్కడికి విచ్చేసిన అందరికీ ధన్యవాదాలు కృతజ్ఞతలు'అన్నారు



## అనుష్క శెట్టి, విక్రమ్ ప్రభు, క్రిష్ జాగర్లమూడి, యువి క్రియేషన్స్ ప్రెజెంట్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ పాన్ ఇండియా ఫిల్మ్ ఘాటీ

మోస్ట్ అవైటెడ్ యాక్షన్ డ్రామా ఘాటీ సెప్టెంబర్ 5న థియేటర్లలో విడుదలకు కానున్నట్లు మేకర్స్ అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. గ్రిప్పింగ్ థియేట్రికల్ ట్రైలర్ ద్వారా రిలీజ్ డేట్ ని రివిల్ చేశారు. ఈ చిత్రంలో క్వీన్ అనుష్క శెట్టి లీడ్ రోల్ నటిస్తుండగా, విక్రమ్ ప్రభు మేల్ లీడ్ గా కనిపించనున్నారు. క్రియేటివ్ డైరెక్టర్ క్రిష్ జాగర్లముడి దర్శకత్వం వహిస్తున్నారు. ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రాజీవ్ రెడ్డి, సాయి బాబు జాగర్లముడి ఈ చిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నారు. యువి క్రియేషన్స్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. బ్రిటిష్ రాజ్ కాలంలో ప్రమాదకరమైన కనుమలలో చారిత్రాత్మకంగా రోడ్లు నిర్మించిన ఘాటి సమాజ ప్రపంచాన్ని పరిచయం చేసే పవర్ ఫుల్ వాయిస్‌ఓవర్‌తో ట్రైలర్ ప్రారంభమవుతుంది. ఇప్పుడు, వారు కొండల్లో డ్రగ్స్ మోసే పనుల్లో చిక్కుకుపోయారు. ఈ కఠినమైన పరిస్థితులు చిక్కుకున్న ప్రేమికుల జంటగా అనుష్క శెట్టి, విక్రమ్ ప్రభు కనిపించారు. అనుష్క పాత్ర అవినీతి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుతుంది. తప్పు చేస్తున్నామనే గ్రహించి, ఈ చెడు వ్యవస్థకి ఎదురు నిలవడానికి రెడీ అవుతుంది. తన వాళ్లని ఈ ప్రమాదకర వ్యాపారం నుంచి బయటకు లాగడానికి ప్రయత్నిస్తుంది.ట్రైలర్ లో అనుష్కను మునుపెప్పుడూ చూడని వైల్డ్ అవతార్ లో కనిపించారు. ఒక బలహీన మహిళ నుంచి క్రిమినల్, అక్కడి నుంచి లెజెండ్‌గా మారే ఆమె పాత్ర ప్రేక్షకుల్ని కట్టిపడేసింది. ఆమె అద్భుతమైన పర్ఫార్మెన్స్‌తో పాత్రకి ప్రాణం పోస్తుంది. విక్రమ్ ప్రభు పర్ఫార్మెన్స్ స్ట్రాంగ్ గా వుంది . చైతన్య రావు, రవీంద్రన్ విజయ్ విలన్ పాత్రల్లో ఆకట్టుకున్నారు. జగపతి బాబు ప్రెజెన్స్ మరింత క్యురియాసిటీ పెంచింది. దర్శకుడు క్రిష్ జాగర్లముడి ఒక ప్రత్యేకమైన, బోల్డ్ కథను తెరపైకి తెచ్చారు. ఎమోషన్, యాక్షన్ తో కథ అద్భుతంగా నడిపించారు. సినిమాటోగ్రాఫర్ మనోజ్ రెడ్డి కటసాని తీసిన విజువల్స్ చూస్తే... ఆ ఘాట్లు మన ముందుకొచ్చినట్టు ఫీలింగ్ కలుగుతోంది. మ్యూజిక్ డైరెక్టర్ నాగవెల్లి విద్యాసాగర్ ఇచ్చిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ యాక్షన్ సీన్స్ ని ఎలివేట్ చేసింది. UV క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రొడక్షన్ వాల్యూస్ అద్భుతంగా వున్నాయి. ఆర్ట్ డైరెక్టర్ తోట తరణి సెట్స్ వండర్ ఫుల్. సాయి మాధవ్ బుర్రా రాసిన డైలాగులు అందరికీ కనెక్ట్ అవుతున్నాయి. ఎడిటర్స్ చాణక్య రెడ్డి తూరుపు, వెంకట్ ఎన్. స్వామి ఇంటెన్స్ అండ్ షార్ప్ గా కట్ చేశారు. యాక్షన్ మాస్టర్ రామ్ కృష్ణ ప్లాన్ చేసిన ఫైట్ సీన్స్ నెక్స్ట్ లెవల్ లో వున్నాయి. గ్రిప్పింగ్ కథనం, అద్భుతమైన పర్ఫార్మెన్సులు, టాప్ టెక్నికల్ వాల్యూస్ తో ఘాటి సినిమా సెప్టెంబర్ 5న థియేటర్స్ లో పవర్ ఫుల్ ఇంపాక్ట్ క్రియేట్ చేయబోతుంది.

## రామసత్యనారాయణ సృష్టించే చరిత్రలో మేము సైతం పాలుపం చుకుంటాం!!

ఒకే రోజు 15 సినిమాలకు శ్రీకారం చుడుతూ ప్రపంచ రికార్డు సాధించేందుకు సన్నాహాలు చేసుకుంటున్న భీమవరం టాకీస్ అధినేత – శతాధిక చిత్ర నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ వెనుక తాము ఉంటామని తెలిపారు... ప్రముఖ దర్శకులు రేలంగి నరసింహారావు, సీనియర్ హీరో సుమన్, ప్రఖ్యాత రచయిత జె.కె.భారవి. ఈనెల (ఆగస్టు) 15న హైదరాబాద్ లోని సారథి స్టూడియోలో ఒకేసారి ప్రారంభమై ప్రపంచ రికార్డు" నెలకొల్పనున్న 15 సినిమాలకు సంబంధించిన వివరాలు తెలిపేందుకు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వీరంతా సంఘీభావం తెలిపారు. ఈ 15 చిత్రాల్లో నటించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని సుమన్ ప్రకటించగా... ఈ 15 చిత్రాల్లో యండమూరి సినిమా మినహా... మిగతా సినిమాలకు తాను స్క్రిప్ట్ కో–ఆర్డినేటర్ గా వ్యవహరించి తగిన సలహాలు, సూచనలు ఇస్తానని జె.కె.భారవి పేర్కొన్నారు. రామసత్యనారాయణను చూసి తాను గర్వపడుతుం



టానని రేలంగి తెలిపారు. ఈ 15 చిత్రాలకు స్టూడియో పార్టనర్ గా ఉండే అవకాశం లభించడం గర్వంగా ఉందన్నారు కె.ఎల్. ఫిల్మ్ స్టూడియో అధినేత కొంతం లక్ష్మణ్. కెరీర్ బిగినింగ్ లోనే 12 నెలల్లో 13 సినిమాలు తీసి, విడుదల చేసి రికార్డు క్రియేట్ చేసిన తనకు...ఒకేసారి 15 సినిమాలు స్టార్ట్ చేసి, ఏడాదిలోపు పూర్తి చేసి విడుదల చేయడం ఎంతమాత్రం కష్టసాధ్యం కాదని తుమ్మలపల్లి రామసత్యనారాయణ అన్నారు. ఈ 15 సినిమాల్లో... యండమూరి వీరేంద్రనాథ్ వంటి మహా రచయిత చిత్రంతోపాటు... జె.కె.భారవి వంటి మహాజ్ఞాని చిత్రం... ప్రఖ్యాత దర్శకుడు ఓం సాయి ప్రకాష్ చిత్రం ఉండడం చాలా గర్వంగా ఉందని తుమ్మలపల్లి చెప్పారు. ఈ 15 చిత్రాల్లో కేవలం రెండుమూడు చిత్రాలు ప్రజాదరణకు నోచుకున్నా... తాను పెట్టిన పెట్టుబడి వెనక్కి వచ్చేస్తుందని ఆయన వివరించారు. ఈ సమావేశంలో...15 చిత్రాల దర్శకుల్లో పన్నెండు మంది హాజరై... రామసత్యనారాయణ గారు ఇస్తున్న ఈ అద్భుతమైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ప్రాణం పెట్టి పనిచేస్తామని ప్రతిన పూనారు.ఈ 15 చిత్రాలకు "పి.ఆర్.ఓ" అయిన సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్ అండ్ అనలిస్ట్ అప్పాజీ కూడా పాల్గొన్నారు!!

## ఆద్యంతం ఆకట్టుకునేలా ఫన్, లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'బన్ బటర్ జామ్' ట్రైలర్..

### ఆగస్ట్ 22న మూవీ గ్రాండ్ రిలీజ్

రాజు జెయమోహన్, ఆధ్య ప్రసాద్, భవ్య త్రిఖ హీరో హీరోయిన్లుగా రాఘవ్ మిర్‌దత్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'బన్ బటర్ జామ్'. సురేష్ సుబ్రమణియన్ సమర్పకుడిగా రెయిన్ ఆఫ్ ఏరోస్, సురేష్ సుబ్రమణియన్ నిర్మించిన ఫన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'బన్ బటర్ జామ్' ఔట్ అండ్ ఔట్ కామెడీగా తమిళ్‌లో సూపర్ హిట్ అయ్యింది. ఈ మూవీని తెలుగులో ఆగస్టు 22న శ్రీ విఘ్నేశ్వర ఎంటైన్మెంట్స్ బ్యానర్ పైన సిహెచ్ సతీష్ కుమార్ గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలో ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. 'సంపాదించిన దాంట్లో సగం పెళ్లికి ఖర్చు పెడుతున్నారు.. మిగతా సగం డైవర్స్‌కి ఖర్చు పెడుతున్నారు', 'అసలు నేను చేస్తోంది లవ్వో కాదో తెలియట్లేదే', 'ఏ రిలేషన్ షిప్‌లో అయినా రెండు వైపుల ప్రేమ, మర్యాద సమానంగా ఉండాలి'.. 'మీరు రాను రాను పిచ్చి వాళ్లలా బిహేవ్ చేస్తున్నారు'.. 'అవునురా మేమంతా పిచ్చివాళ్లమే.. మీ లైఫ్ అంతా బాగుండాలని అనుకుంటున్నాం కదా' అని తల్లీకొడుకుల మధ్య సంభాషణ.. ట్రైలర్ చివర్లో వచ్చే 'ఇష్టమైతే పెళ్లి చేసుకుంటున్నారు. లేకపోతే డైవర్స్ తీసుకుంటున్నారు.. మీ జనరేషన్‌ను అర్థం చేసుకునే ప్రయత్నం ఓడిపోతున్నాం' అంటూ తల్లి చెప్పే డైలాగ్‌ను బట్టి ఈ సినిమా కథ, కథనాలు ఎలా ఉండబోతోన్నాయో అర్థం అవుతోంది. కాలేజ్ లైఫ్, ప్రేమ, పెళ్లి, తల్లిదండ్రుల ప్రేమ ఇలా అన్ని రకాల అంశాల్ని జోడించి ఈ మూవీని తెరకెక్కించినట్టుగా అర్థం అవుతోంది. ఈ ట్రైలర్‌ను బట్టి చూస్తే ఇది యూత్ ఫుల్, లవ్, ఫ్యామిలీ, రొమాంటిక్, కామెడీ సినిమా అని తెలుస్తోంది. రాఘవ్ మిర్‌దత్ ఫన్నీగా సినిమాను తెరకెక్కించిన తీరు, నివాస్ కె.ప్రసన్న సంగీతం, బాబు కుమార్ సినిమాటోగ్రఫీతో పాటు ప్రొడక్షన్ వేల్యూస్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఆగస్ట్ 22న రిలీజ్ కాబోతున్న ఈ సినిమాను తెలుగులో విఘ్నేశ్వర ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సి.హెచ్.సతీష్ కుమార్ విడుదల చేస్తున్నారు.



## 'వార్ 2' కోసం 'కజ్రా రే', 'ధూమ్ 3' మ్యూజిక్ స్ట్రాటజీ వాడుతున్న ఆదిత్య చోప్రా

### ప్రీ రిలీజ్ గ్లింప్స్‌తో వెండి తెరపై హృతిక్, ఎన్టీఆర్ డాన్సింగ్ మ్యాజిక్ హైప్‌ను మరింతగా పెంచే ఆలోచనలో మేకర్స్

ఆదిత్య చోప్రా గత ముప్పై ఏళ్లుగా ఇండియన్ ఇండస్ట్రీలో వైవిధ్యమైన, విప్లవాత్మకమైన ఆలోచనలతో కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తూ ఎన్నో భారీ చిత్రాలను అందించారు. తాజాగా 'వార్ 2' కోసం ఆయన తన కజ్రా రే, ధూమ్ 3 రేంజ్‌లో మ్యూజికల్ స్ట్రాటజీని ఫాలో అవ్వాలని ఫిక్స్ అయ్యారు. యశ్ రాజ్ ఫిల్ నిర్మించిన 'వార్ 2'లో హృతిక్ రోషన్, ఎన్టీఆర్ యాక్షన్, డ్యాన్ చూసేందుకు ఆడియెన్స్ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఆగస్టు 14 ఎప్పుడెప్పుడు వస్తుందా? అని అభిమానులు, సినీ లవర్స్ అంతా ఆసక్తితో వెయిట్ చేస్తున్నారు. ఈ క్రమంలో యశ్ రాజ్ ఫిల్మ్స్ వార్ 2 నుంచి హృతిక్, ఎన్టీఆర్ డాన్సింగ్





సాంగ్‌కు సంబంధించిన గ్లింప్స్‌ను ఈ వారంలో విడుదల చేస్తున్నారు. ఇలా గ్లింప్స్‌ను విడుదల చేయటానికి గల కారణం.. ఇద్దరు మేటి డాన్సర్ చేసే డాన్సింగ్ మ్యాజిక్‌ను సిల్వర్ స్క్రీన్‌పై చూసి ఓ అనిర్వచనీయమైన అనుభూతిని పొందాలనేదే ఆలోచన. 'ఈ ఏడాదిలోనే అత్యంత భారీ హైప్ వచ్చిన, క్రేజ్ దక్కిన చిత్రంగా 'వార్ 2' నిలిచింది. 'వార్ 2' నుంచి వచ్చిన ప్రతీ అప్డేట్ అందరినీ అలరిస్తూనే ఉంది. ప్రస్తుతం అందరి దృష్టి ఎన్టీఆర్, హృతిక్ డ్యాన్స్ నంబర్ పైనే ఉంది. ఈ విషయం నిర్మాత ఆదిత్య చోప్రాకు తెలుసు. విడుదల వరకు ఈ పాట కోసం హైప్‌ను పెంచేలా మేకర్లు ప్లానింగ్ చేస్తున్నారు. ఈ పాటను ఉచితంగా చూపించాలని ఆదిత్య చోప్రా అనుకోవడం లేదు. 'వార్ 2'ని బిగ్ స్క్రీన్‌లో చూసినప్పుడు, ఒకేసారి ఎన్టీఆర్, హృతిక్ కలిసి డ్యాన్స్ చేసే ఘట్టాన్ని చూసి ఎక్స్‌పీరియెన్స్ చేయాలని దర్శక, నిర్మాతలు భావిస్తున్నారు' అని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. "ఇది క్లాసిక్ ఆదిత్య చోప్రా గొప్ప స్ట్రాటజీ. ఇప్పటి వరకు 'బంటీ ఔర్ బబ్', కజ్రా రే వంటి పాటలను నేరుగా తెరపైనే చూపించారు. పైగా 'ధూమ్ 3' పాటలన్నీ నేరుగా సిల్వర్ స్క్రీన్‌పైనే చూపించారు. ముఖ్యంగా కంబ్లీ పాటను థియేటర్‌లో చూసిన వావ్ అనుకున్నారు. ఇప్పుడు ఆడియెన్స్‌ను ఎన్టీఆర్–హృతిక్ డ్యాన్స్ సాంగ్‌ను కూడా యూట్యూబ్‌లో రిలీజ్ చేయకుండా నేరుగా థియేటర్లో చూసి ఆడియెన్స్ ఎక్స్‌పీరియెన్స్ చేయాలనేది ఆదిత్య చోప్రా ప్లాన్. ఆయన ప్రాధాన్యతంతా థియేటర్స్‌కు వచ్చే ఆడియెన్స్, టికెట్ సేల్స్ పైనే ఉంది. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించిన బ్లాక్‌బస్టర్ YRF స్పై యూనివర్స్ నుంచి రానున్న 'వార్ 2'లో కియారా అద్వానీ కథానాయికగా నటించారు. ఈ చిత్రం ఆగస్టు 14న హిందీ, తెలుగు, తమిళ భాషలలో విడుదల కానుంది.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756